28-8Pg1exHMNWJQE:28-8Pg1exHMNWJQE.qxd 8/27/2026 11:58 PM Page 1

వనిత
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తిరుపతి
: fb.com/vaartha Digital
Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-8-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 209 పేజీలు: 10+4 వెల: 6.50

## మళ్లీ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకే పట్టం
5లో

## మూడు వారాల్లోనే 60 మంది నవజాత శిశువుల మృతి



# పెను విపత్తే!

హిమనదం కూలడంతోనే నేపాల్‌లో జలప్రళయం
ఉపగ్రహ చిత్రాలు బయటపెట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు
భూకంపం కాదు... మంచుకొండే విరిగిపడింది
యుఎస్ జియోలాజికల్ సర్వే అధికారులు
332కు చేరిన మృతుల సంఖ్య... 1400మందికి పైగా గల్లంతు
28 దేశాలకు చెందిన 500మంది పర్యాటకుల ఆచూకీ లేదు
21మంది భారతీయులను రక్షించిన సహాయక బృందాలు
నేపాల్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారుల వెల్లడి
ఇషా ఫౌండేషన్ క్యాంప్‌లో 80మంది యాత్రికులు అదృశ్యం
ఆధ్యాత్మిక వేత్త సద్గురు జగ్గీ వాసుదేవ్ కన్నీటి పర్యంతం
ఇదొక ఊహించని ప్రకృతి విపత్తు: భారత్‌కు బాలేన్ షా కృతజ్ఞతలు
చైనా చర్యలతోనే ఈ ప్రమాదం: నేపాల్, నిందలేయొద్దన్న డ్రాగన్



288 మంది

### భారతీయుల జాడ లేదు
విదేశాంగ శాఖ ప్రకటన
సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తం
రంగంలోకి ఎన్‌డిఆర్ఎఫ్
విపత్తు పరిస్థితిపై పర్యవేక్షణ

### టిబెట్‌లో విరిగిపడ్డ కొండచరియలు
- ముగ్గురు మృతి.. 800మంది మిస్సింగ్
- ముంచుకొస్తున్న మరో ముప్పు
- బారియర్ సరస్సు పొంగిపొర్లుతోంది
- జాగ్రత్త అంటూ చైనా హెచ్చరిక

### సరిహద్దులో వాటర్ బాంబ్
- బ్రహ్మపుత్ర నదిపై భారీ రిజర్వాయర్
- 60వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యం
- ఈ డ్యాంతో భారత్-నేపాల్‌కు ముప్పు
- వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరిక

5లో

## అమరావతిలో నైలిట్!
### రాజధానికి మరో జాతీయ విద్యా సంస్థ
రూ.730 కోట్లతో దేశంలోనే తొలి క్వాంటమ్-ఎఐ యూనివర్శిటీ ఏర్పాటు
సెప్టెంబర్ 13 నుంచి ఆంధ్రా యూనివర్శిటీలో ఎన్ఐఇఎల్ఐటి తరగతులు
8.5 ఎకరాల్లో ఎన్ఐఇఎల్ఐటి క్యాంపస్ ఏర్పాటుకు సిఆర్‌డిఎ ఆమోదం

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిని అత్యున్నత సాంకేతికత, ఆధునిక పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రీకృతమైన జాతీయ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ-ఎన్ఐఇఎల్ఐటి డీమ్డ్ టూ బీ యూనివర్శిటీ ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా క్వాంటమ్ అండ్ ఎఐ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు సిఆర్‌డిఎ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. అమరావతిలోని రాజధాని ప్రాంతంలో కేటాయించిన 8.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.730.70 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వం 100 శాతం గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ ఫండ్‌లో సమకూర్చనుంది. సచివాలయంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. >>2

## రాజధాని గ్రామాల్లో రూ.1437 కోట్లతో
# మౌలిక సదుపాయాల కల్పన

లైబ్రరీ, ఆడిటోరియం, హెచ్ఆర్ భవనాల నిర్మాణానికి రూ.596 కోట్లు
మంగళగిరి పట్టణానికి రోజుకు 30 ఎంఎల్డీ త్రాగునీరు సరఫరా
ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్ల నుండి రాజధాని వరకు ల్యాండ్ పూలింగ్
సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో నిర్ణయం
రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడి



గురువారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ సమావేశ దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని గ్రామాల్లో రూ.1437 కోట్లతో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు సిఆర్‌డిఎ అథారిటీ ఆమోదం తెలిపిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం ఎపి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 65వ సిఆర్‌డిఎ అథారిటీ సమావేశ వివరాలను ఆయన సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో రూ.596 కోట్లతో సెంట్రలైజ్డ్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, హ్యూమన్ రిసోర్స్ భవనాలు నిర్మాణానికి సిఆర్‌డిఎ అథారిటీ అనుమతి ఇచ్చిందని తెలిపారు. ముఖ్యంగా రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రేనేజీలు, మంచినీటి పైపులు, వీధి దీపాల ఏర్పాటుకు 1437 కోట్ల రూ.లకు అనుమతి ఇచ్చిందని వివరించారు. ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో రోజుకు ఒక్కొక్కరికి 40 లీటర్ల నీరు అందిస్తుండగా లెక్కల ప్రకారం ఒక్కో వ్యక్తికి 135 లీటర్లు అందించాల్సి ఉందన్నారు. కావున ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరా పైపులైన్లు కూడా పూర్తిగా మార్చే ప్రతిపాదనకు సిఆర్‌డిఎ అథారిటీ ఆమోదించిందని తెలిపారు. ఆయా గ్రామాల గుండా వెళ్తున్న ట్రంక్ రోడ్లకు ల్యాండ్ టూ ల్యాండ్ ఇవ్వడానికి సైతం ఈ నిధులు వినియోగిస్తామని ఇందుకై మరో రూ.533 కోట్లు మంజూరు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. గతంలో ఈ 29 గ్రామాల్లో మౌలిక సౌకర్యాల నిమిత్తం >>2



అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రంనుంచి పర్యవేక్షిస్తున్న అధికారులు

### నేపాల్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికులు
## రంగంలోకి ప్రభుత్వం
ఆర్‌టిజిఎస్ నుంచి 24/7 అధికారులు పర్యవేక్షణ
ఢిల్లీ ఎపి భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు
సిఎం ఆదేశాలతో మంత్రి లోకేష్ ఉన్నత సమీక్ష

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరద పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి నేపాల్ వెళ్లి వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు ఐటి, ఆర్‌టిజిఎస్ శాఖల మంత్రి లోకేష్ ఆర్‌టిజిఎస్ అధికారులు, సిబ్బందిని రంగంలోకి దించారు. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కైలాస మానససరోవర్ యాత్రకు వెళ్లారు. ఆకస్మిక వరదల నేపథ్యంలో కొంతమంది అక్కడ చిక్కుకున్నారు. వీరందరి ఆచూకీ తెలుసుకుని వారి యోగ క్షేమాలుకనుక్కునేలా మంత్రి లోకేష్ ఆర్‌టిజిఎస్ యంత్రాంగాన్ని >>2

## ఎపిసిపిడిసిఎల్ మరో కీలక ముందడుగు
'పిఎం కుసుం గ్రిడ్'కు ఎన్.ఎన్ తండా 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ అనుసంధానం
ఎన్.ఎన్. తండాలో 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించిన సిఎండి పి.పుల్లారెడ్డి 2లో



గురువారం మంగళగిరిలో మోడరన్ రైతు బజార్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

## మంగళగిరిలో మోడరన్ రైతు బజార్
5.90 ఎకరాల్లో రూ.18.55 కోట్ల వ్యయంతో నిర్మాణం
భూమిపూజ చేసిన మంత్రి లోకేష్ 2లో



## గ్రీన్ ఆంధ్రా!
### డి.సిఎం పర్యవేక్షణలో కార్యాచరణ
ప్రజా భాగస్వామ్యం ఉండేలా ప్రణాళిక
మొక్కలు పెంపుతో ఉపాధి అవకాశాలు
జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాలు

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం నుంచి రాష్ట్రాన్ని రక్షించాలి. ఉన్న అడవులను కాపాడుకుంటూ, కొత్త అడవులను సృష్టించాలి. ప్రతి గ్రామాన్ని పచ్చదనపు ఛత్రం కిందకు చేర్చాలి. చెట్లను కాపాడుకుంటూ, ఆ చెట్ల నుంచి వచ్చే ఫలసాయం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకుంటూ, గ్రామాల్లో ప్రకృతి ఆధారిత జీవనోపాధి లక్ష్యాలు సాధించాలన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనల నుంచి ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ రూపుదిద్దుకొంది. భవిష్యత్ తరాల కోసం పచ్చని, స్వచ్ఛమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు చేపడుతున్న 50శాతం గ్రీన్ కవర్ కార్యక్రమాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం కోసం ఏర్పాటుకు అడుగులుపడ్డాయి. స్వయం ప్రతిపత్తి కలి >>2

## లోపాల్లేకుండా ఓటర్ల జాబితా
- సర్ ప్రక్రియలో ప్రతి దశలోనూ నాణ్యతకే అగ్రస్థానం
- ఆంధ్రప్రదేశ్‌లో చొరవ అభినందనీయం
- అక్టోబర్ 3న తుది జాబితా ప్రచురణ
- పైస్థాయి నుంచి బిఎల్‌ఒ వరకు సరైన సమన్వయం, సహకార స్ఫూర్తి కీలకం
- జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఇసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ.




**విజయవాడ.ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రతి దశలోనూ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ లోపాలకు తావులేకుండా దోషరహితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సమష్టి కృషి అవసరమని.. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు చూపిన చొరవ అభినందనీయమని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ అన్నారు. గురువారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో రాష్ట్రంలో సర్ పురోగతిపై ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ సమీక్షా, పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఈవో వివేక్ యాదవ్, అదనపు సీఈవో ఎస్.ఢిల్లీ రావుతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ ౖశ, గుంటూరు కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పల్నాడు కలెక్టర్ డా. కృతికా శుక్లా, తూర్పు గోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి, పశ్చిమగోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏలూరు కలెక్టర్ కె.వెట్రి సెల్వి, బాపట్ల కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, ఆయా జిల్లాల ఇఆర్‌వోలు ప్రత్య క్షంగా >>2

### పుట్టినరోజు వేడుకలకు వెళ్లి వస్తూ...
## చిలకలూరిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

ఆటోను ఢీ కొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
ఏడుగురు దుర్మరణం... 8మందికి గాయాలు
మృతులు, క్షతగాత్రులంతా వేలూరువాసులు
సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి, సంతాపం

**చిలకలూరిపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం తెల్లవారుజామున ఆటోనే ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్రగాయాలవడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. మృతులందరూ చిలకలూరిపేట మండలం వేలూరుకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రకాశం జిల్లా కొండమంజులూరులో పుట్టినరోజు వేడుకలలో పాల్గొని తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. >>2

## అనంతపురం జిల్లా రమణేపల్లిలో మరో ఇద్దరు మృతి 2లో

28-8pg2exHMNWJQE:28-8pg2exHMNWJQE.qxd 8/27/2026 11:56 PM Page 1





మంత్రి లోకేష్‌కు రాఖీ కడుతున్న మహిళ

## మంత్రి లోకేష్‌కు రాఖీలు కట్టిన మంగళగిరి మహిళలు

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు మహిళా నేతలు మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్‌కు రాఖీలుకట్టి ప్రేమను, సోదరభావాన్ని చాటుకున్నారు. గురువారం మంగళగిరి మోడ్రన్ రైతు బజార్ భూమిపూజ, శంకు స్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌ను మహిళా నేతలు మర్యాదపూర్వకంగా కలసి రాఖీలు కట్టారు. టిడిప రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టిటిడి ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి, టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు వింజమూరి ఆశాబాల తదితరులు మంత్రి లోకేష్‌కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. వారందరికి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## గ్రీన్ ఆంధ్రా!

>> గిన ఈ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విధులు నిర్వహిస్తూ, అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్య, పరిశ్రమలు, జలవనరులు, పట్టణ స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సిఎస్ఆర్ సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని పవన్ కల్యాణ్ సూచనల మేరకు ముందుకు తీసుకువెళ్తుంది.

**మూడంచెల వ్యవస్థతో ఏపీ గ్రీన్ కార్యకలాపాలు.**

ఏపీ గ్రీన్ మూడంచెల వ్యవస్థ ద్వారా కార్యకలాపాలు కొనసాగిస్తుంది. రాష్ట్ర స్థాయి పాలక మండలికి రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ చైర్మన్‌గా, ఏపీ గ్రీన్ ఛైర్‌పర్సన్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ, జలవనరులు, రోడ్లుభవనాల శాఖల ప్రధాన కార్యదర్శులు, పీసీసీఎఫ్ డైరెక్టర్లుగా ఉంటారు. వీరితోపాటు ఏపీ గ్రీన్ సీఈఓ, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్, స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ రంగానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యా సంస్థ ప్రతినిధి, ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక అటవీకరణ రంగంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజానికి చెందిన ప్రతినిధులతో కలిపి మొత్తం 24 మంది పాలక మండలిలో భాగస్వాములుగా ఉంటారు.

రాష్ట్ర స్థాయి పాలక మండలి ఏటా రెండుసార్లు సమావేశమై విధానాల రూపకల్పన, ఏపీ గ్రీన్ కార్యకలాపాల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రెండో అంచెలో ఎగ్జిక్యూటివ్ కమిటీ కేబినెట్ హోదా కలిగిన ఏపీ గ్రీన్ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన విధులు నిర్వహిస్తుంది. కమిషనర్ గా సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి సమన్వయ బాధ్యతలను పర్యవేక్షిస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశమవుతుంది. జిల్లా స్థాయి గ్రీన్ డెవలప్‌మెంట్ అథారిటీ జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పని చేస్తుంది. జిల్లా స్థాయి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమలు, ఆర్ అండ్ బీ, దేవాదాయ, జలవనరులు, విద్యాశాఖల అధికారులు సభ్యులుగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే బాధ్యతలు చేపడతారు.

## ఓటర్ల జాబితా

>> వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రస్తుతం నోటీసుల జారీ, విచారణ, క్లెయిములు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్.. జిల్లాల వారీగా పురోగతిని పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 43,71,397 నోటీసుల పంపిణీ కాగా 16,23,774 నోటీసులపై క్షేత్రస్థాయిలో విచారణ పూర్తయింది. ఈ నేపథ్యంలో నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియలో ముందంజలో ఉన్న జిల్లాలను అభినందిస్తూ.. మిగిలిన జిల్లాల్లోనూ నాణ్యంగా, వేగంగా, పారదర్శకంగా సర్ స్ఫూర్తికి అనుగుణంగా ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు దిశానిర్దేశం చేశారు. నోటీసులపై విచారణకు సంబంధించి ప్రస్తుతానికి అత్యల్పంగా 15.18 శాతం మాత్రమే పెండింగ్ ఉన్న కర్నూలు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం, సహకారం అనేవి ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కీలకమని.. ఎవరికి ఏ సందేహమున్నా నివృత్తి చేయడం, సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయసహకారాలు సంతృప్తికరంగా అందించడంలో ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ సూచించారు. ప్రస్తుత దశలో జిల్లాల్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, నిబంధనల ప్రకారం సరైన కార్యాచరణపైనా సమావేశంలో చర్చించారు. వృద్ధాప్యం, అనారోగ్యం వంటి వివిధ కారణాల వల్ల విచారణకు హాజరుకాలేని పక్షంలో ఈఆర్‌వో/ఏఈఆర్‌వో బీఎల్‌వోను సమన్వయం చేసుకుంటూ ఇంటి సందర్శన, వివిధ మార్గాలద్వారా ఓటర్లకు సహాయసహకారాలు అందించాలన్నారు. అదేవిధంగా నోటీసులపై విచారణ అనంతరం క్వాసీ జ్యుడీషియల్ అధికారి అయిన ఏఈఆర్‌వోలు సమస్యను అర్థం చేసుకొని న్యాయమైన తుది నిర్ణయం తీసుకోవాలన్నారు.

### అనంతపురం జిల్లా రమణేపల్లిలో మరో ఇద్దరు మృతి

**కళ్యాణదుర్గం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఇద్దరు ఆర్యవైశ్యులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం రమణేపల్లి క్రాస్ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బెలుగుప్ప నాగరాజు (60), కోమటి గుప్తా (45) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. ఒకే కారులో ప్రయాణిస్తున్న సమయంలో రమణేపల్లి క్రాస్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన బెలుగుప్ప నాగరాజు, కోమటి గుప్తా ప్రాణాలు కోల్పోయారు. నాగరాజు పట్టణంలో శ్రీ లలితా సిల్క్ సారీస్ పేరుతో బట్టల దుకాణాన్ని నిర్వహిస్తూ వ్యాపారవర్గాల్లో, పట్టణ ప్రజల్లో సుపరిచితుడిగా ఉన్నారు. మృదుస్వభావంతో అందరితో కలిసిమెలిసి ఉండే నాగరాజు మృతి స్థానికులను తీవ్రంగా కలచివేసింది. కోమటి గుప్తా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. అదే కారులో ప్రయాణిస్తున్న బలిజ నరహరి, కోమటి హర్షలకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న స్థానిక ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతులకు నివాళులర్పించారు.

# మౌలిక సదుపాయాల కల్పన

>> విడుదల చేసిన రూ.904 కోట్లుతో కలిపి మొత్తం రూ.1437 కోట్లతో నూటికి నూరు శాతం మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.

రాజధాని ప్రాంతంలోని గ్రామాల్లోని లే అవుట్లలో రహదారులను గతంలో సిసి రోడ్లు నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది అయితే సిఆర్ఆర్ఐ న్యూఢిల్లీ, ఐఐటి ఖరగ్ పూర్ ఆర్గనైజెషన్‌లతో పరిశీలన చేయించగా 54 అడుగుల కంటే తక్కువ వెడల్పు ఉన్న రహదారులను సైతం సిసి కాకుండా బిటి రోడ్లుగా మర్చాలన్న అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగిందని మంత్రి నారాయణ చెప్పారు. నిపుణుల సలహా మేరకు ఆయా రహదారులను సైతం బిటి రోడ్లుగా నిర్మించడానికి సిఆర్‌డిఎ అథారిటీ సమ్మతి తెలిపిందన్నారు.

మంగళగిరి పట్టణానికి ప్రస్తుతం రోజుకు 30 మిలియన్ లీటర్లు(ఎంఎల్డీ) ప్రతి కిలో లీటర్(కెఎల్డీ) రూ.10 చొప్పున ఇవ్వడానికి అనుమతి లభించిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో 80 ఎంఎల్డి నీరు ఆ పట్టణానికి అవసరం ఉంటుందని తెలిపారు. డిస్ట్రిక్ కూలింగ్ సిస్టమ్‌కు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. మిక్స్ డ్ యూజ్ క్రింద ప్రైవేట్ వారికి భూమి ఇవ్వడానికి పిచ్చికలపాలెంలో 7.9 ఎకరాలు, తుళ్లూరులో 5ఎకరాలు, మందడంలో 12.38, మరియు 6 ఎకరాలు, కూరగల్లులో 6 ఎకరాలు ఇలా మొత్తం 42 ఎకరాలు సిఆర్‌డిఎ గుర్తించడం జరిగిందని వాటికి ఆర్ఎఫ్పి పిలవడానికి అనుమతి లభించిందన్నారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే నిబంధనల మేరకు కేటాయించిన భూమి కంటే ఎక్కువ కావాలని కోరుతున్న స్కూల్స్, హోటల్స్ తదితర సంస్థలకు ఎకరా ప్రాథమిక విలువ రూ.4.1 కోట్లు కంటే 250శాతం ఎక్కువ అంటే సుమారు రూ.10.25 కోట్లు చెల్లిస్తే వారికి ఆ భూమి అందించడానికి అనుమతి లభించిందన్నారు. రాజధానిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డీమ్డ్ యూనిర్సిటీ నిర్మాణానికి 8.5ఎకరాలు కేటాయించేందుకు సిఆర్‌డిఎ అథారిటీ అనుమతిచ్చిందని చెప్పారు. అమరావతి రాజధాని ప్రాంతంలో గ్రీన్ ఎనర్జీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ఐఒసిఎల్‌తో ఎంఒయు కుదుర్చుకోవడానికి సిఆర్‌డిఎకి అనుమతిస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాజధాని ప్రాంతంలో నిర్మించే ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్లు కంతేరు, తాడికొండ ప్రాంతాల గుండా వెళుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. రాజధాని ప్రాంతం నుండి వాటి వరకు ఉండే భూములను ల్యాండ్ పూలింగ్ క్రింద తీసుకోవడానికి సిఆర్‌డిఎ అథారిటీ అనుమతి ఇచ్చిందన్నారు. రాజధాని ప్రాంతంలో కొత్తగా ల్యాండ్ పూలింగ్ చేసే భూముల రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందన్నారు. అదీ 2026 జనవరి 6 కంటే ముందు వ్యవసాయ రుణాలు తీసుకున్న వారికి రూ.1లక్ష వరకు రుణమాఫీ అందుతుందని స్పష్టం చేశారు.

## రంగంలోకి ప్రభుత్వం

>> ఆదేశించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు. తెలుగు ప్రజల భద్రతకు సంబంధించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత ఏజెన్సీలతో సమర్థవంతమైన సమన్వయం ఏర్పాటు చేసి, నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలకు అన్ని విధాలా సహాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఆర్‌టిజిఎస్ తన పర్యవేక్షణ, సమాచార సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. ఆర్‌టిజిఎస్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఇఒ ప్రఖర్ జైన్‌లు అటు ఎపి భవన్, ఇటు ఎపి ఎన్ఆర్‌టిలను సమన్వయపరచుకుని పరిస్థితులను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అటు ఎపి భవన్ అధికారులకు, ఇటు సిఎంఓ, ఐటీ మంత్రికి అందజేశారు. తిరుపతి నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లి నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికు బృందం ఆచూకీ తెలుసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వీరంతా ఖాట్మాండులోని ఒక హోటల్‌లో సురక్షితంగా ఉన్నారు. వీరితో పాటు నేపాల్‌లో ఇలాగే పలు ప్రాంతాల్లో చిక్కుకున్న యాత్రికుల వివరాలన్నీ వివిధ మార్గాల ద్వారా సేకరించారు. ఆర్‌టిజిఎస్ బృందం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని న్యూ ఢిల్లీలోని ఎపి భవన్ అధికారులకు అందజేస్తోంది. తద్వారా బాధితులకు తక్షణ సహాయం, భద్రత, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు తీసుకోవడానికి మార్గం సుగమమయ్యేలా చేసింది.

**రియల్ టైమ్ ట్రాకింగ్, సమన్వయం**

నేపాల్‌లో వరద ప్రభావిత ప్రాంతాల గుండా ప్రయాణిస్తున్న తెలుగు యాత్రికులకు సంబంధించిన సమాచారాన్ని ఆర్‌టిజిఎస్ నిశితంగా పర్యవేక్షి స్తోంది. ముఖ్యంగా కైలాస మానస సరోవర్ యాత్రికులు ఉపయోగించే నేపాల్-టిబెట్ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని సేకరించి, క్రాస్ వెరిఫికేషన్ చేస్తూ, ఎపి భవన్‌తో పాటు ఇతర సంబంధిత సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తోంది. ఆర్టీజిఎస్ అందించిన సమాచారం ఆధారంగా ఎపి భవన్ అధికారులు విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయం, నేపాల్ అధికారులు, చైనా అధికారులతో సమన్వయం ఏర్పరుచుకుని నేపాల్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికులను సురక్షి తంగా తీసుకొచ్చే చర్యలను ప్రారంభించింది. బాధితులకు సంబంధించిన యోగ క్షేమాల గురించి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో కోసం ఎపి భవన్‌లో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**ఆర్‌టిజిఎస్ నుంచి నిరంతర పర్యవేక్షణ**

నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యాత్రికులందరూ క్షేమంగా తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేంత వరకు ఆర్‌టిజిఎస్ 24 గంటలూ నిరంతరాయంగా పర్యవేక్షి ంచాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఎపి యాత్రీకులందరి సురక్షి తంగా తిరిగి వారి స్వస్థలాలకు చేరేంత వరకు ఆర్‌టిజిఎస్ అధికారులు సహాయక చర్యలను

## అమరావతిలో నైలిట్!

>> ఈ ప్రాజెక్టు ద్వారా క్వాంటమ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, ఇతర అధునాతన డీప్‌టెక్ రంగాలలో విద్యా బోధన, ఉపాధి శిక్షణ, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలను ఒకే వేదిక మీదకు తీసుకురానున్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న ఏకైక విశ్వవిద్యాలయమైన నైలిట్ పంజాబ్‌లోని రోపర్‌లో ప్రధాన క్యాంపస్, దేశవ్యాప్తంగా 56 కేంద్రాలు, 11 రాజ్యాంగ విభాగాలు, 700కు పైగా గుర్తింపు పొందిన సంస్థల నెట్‌వర్క్‌తో పనిచేస్తున్న నైలిట్, అమరావతి వేదికగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తన డీప్‌టెక్ క్యాంపస్‌ను విస్తరిస్తోంది. అమరావతిలో శాశ్వత ప్రాంగణ నిర్మాణం పూర్తయ్యేంతవరకు ఆగకుండా, వచ్చే నెల నుంచే విద్యార్థులు, వృత్తినిపుణులకు కోర్సులను అందుబాటులోకి తేనున్నారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యు) ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వసతిలో విద్యా బోధన, అధునాతన సాంకేతిక శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయి. ఈ క్యాంపస్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, చిప్ డిజైన్, విఎల్ఎస్ఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్, హైపెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ హెచ్‌పిసి వంటి కీలక రంగాల్లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పిహెచ్‌డి, డిప్లొమా, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను ఆఫర్ చేయనున్నారు.

## ఎపి సిపిడిసిఎల్ మరో కీలక ముందడుగు



**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పిఎం కుసుం) పథకంలోని కాంపోనెంట్ సి కింద ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ కార్యక్రమాన్ని ఎపిసిపిడిసిఎల్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. వ్యవసాయ అవసరాలకు వినియోగించే 33/11 కెవి ప్రత్యేక లేదా మిశ్రమ ఫీడర్లకు అనుసంధానమైన వ్యవసాయ పంపుసెట్లకు పగటిపూట సౌర విద్యుత్ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సిఎండి పి.పుల్లారెడ్డి తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ఆర్థిక సహాయం కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం సుమారు 65,000 వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్ పనులు కొనసాగుతున్నాయని, ఎపిసిపిడిసిఎల్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో మొత్తం 191.5 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఏర్పాటవుతోందని తెలిపారు. ఇందులో బాపట్ల జిల్లాలో 17 మెగావాట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 23 మెగావాట్లు, పల్నాడు జిల్లాలో 42.5 మెగావాట్లు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 109 మెగావాట్ల సామర్థ్యం ఉందన్నారు.ఈ సందర్భంగా పల్నాడు సర్కిల్, మాచర్ల డివిజన్‌లోని ఎన్.ఎన్. తండాలో ఏర్పాటు చేసిన 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణమని సిఎండి పేర్కొన్నారు. పిఎం కుసుం పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో గ్రిడ్‌కు అనుసంధానం చేయబడుతున్న తొలి సోలార్ పవర్ ప్లాంట్‌గా ఎన్.ఎన్. తండా 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రత్యేక గుర్తింపు పొందుతోందని తెలిపారు.ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్‌ను 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి అనుసంధానం చేసి, అనుసంధానిత వ్యవసాయ పంపుసెట్ల పగటిపూట విద్యుత్ అవసరాలను తీర్చేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మరింత విశ్వసనీయమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసి, సకాలంలో ప్రారంభించేందుకు కృషి చేసిన ఎపిసిపిడిసిఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ హెచ్ఆర్ టివిఎస్ఎన్ మూర్తి, పల్నాడు పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, అలాగే ప్రాజెక్టు విజయవంతానికి సహకరించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర భాగస్వామ్య సంస్థలకు సిఎండి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఎన్.ఎన్. తండా సోలార్ ప్లాంట్ విజయంతో వ్యవసాయ విద్యుత్ అవసరాలను పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా తీర్చే దిశగా ఎపిసిపిడిసిఎల్ మరో కీలక ముందడుగు వేసిందని సిఎండి అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి, స్థిరమైన, విశ్వసనీయమైన, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థ నిర్మాణానికి ఎపిసిపిడిసిఎల్ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

### వారం - వర్జ్యం

28-08-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
తి.పౌర్ణమి ఉ.9.46
న.శతభిష రా.3.12
వ.ఉ.9.43-ఉ.11.23
దు1. ఉ.8.23-ఉ.9.13
దు2. మ.12.33-మ.1.23
రాహు. ఉ.10.30-మ.12.00
శుభ ఉ.5.00-ఉ.6.00

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ధన లాభం.

**వృషభం :** సంతానం విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తారు. నూతన పరిశ్రమలను ప్రారంభిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**మిథునం :** విధుల నిర్వహణలో వ్యాపార రంగాలలో అభివృద్ధి విదేశీ యానాలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కన్య :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. భూముల కొనుగోలు చేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి ఆశ్చర్యకరమైన వార్తలు అందుకుంటారు. చాకచక్యంగా వ్యవహరించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం :** నూతన ఉద్యోగానికై చేసే దరఖాస్తులు, సంప్రదింపులు, పర్యటనలు లాభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు :** ఆస్తి తాలూకా వివాదాలను సాధ్యమైనంత తొందరగా పరిష్కారం చేసుకోవడమే మంచిదని భావిస్తారు.

**మకరం :** ఋణ యత్నం ఫలిస్తుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**కుంభం :** పెట్టుబడులకు తొందరపాటు వద్దు. భూముల విషయంలో నెలకొన్న వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మీనం :** సాంకేతిక విద్యావైద్య రంగాలలో రాణిస్తారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం బొప్పూడి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## బొప్పూడి కొండపై కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ

### గవర్నర్ చేతుల మీదుగా అలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన..

**చిలకలూరిపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బొప్పూడి కొండపై కొలువైన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా రూ.10.99 కోట్ల టీటీడీ నిధులతో చేపట్టిన పలు పనులకు గురువారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి బొప్పూడి కృష్ణ మోహన్, జిల్లా న్యాయమూర్తి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహా పలువురు ప్రముఖులతో కలిసి గొప్ప దైవకార్యంలో పాలుపంచుకోవడం మంచి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. గురువారం బొప్పూడిలో జరిగిన ఆలయాభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బొప్పూడి గ్రామ విశిష్టత, వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయ విశేషాలను ప్రత్తిపాటి స్వయంగా గవర్నర్ కు వివరించారు. తమ నియోజకవర్గంలో ఒక మంచి కార్యక్రమానికి విచ్చేసిన గవర్నర్‌కు ప్రత్తిపాటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. గురువారం చిలకలూరిపేట మండలం బొప్పూడి పర్యటనకు విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ స్థానిక కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు పనలుకు శంకుస్థాపన చేశారు. తొలుత గ్రామంలో నిర్మించనున్న పుష్కరిణి పనులకు భూమిపూజ చేసిన ఆయన, అక్కడే ఏర్పాటుచేయనున్న గరుడ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ పండితుల వేదాశ్వీరచనం పొందారు. తర్వాత కొండపైకి వెళ్లే మెట్లమార్గం వద్ద అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఆయన.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు గవర్నర్ నజీర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ పరేడ్‌లో పాల్గొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## మంగళగిరిలో మోడరన్ రైతు బజార్

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళగిరి పట్టణం నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఆధునిక హంగులతో మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ముందుగా నిడమర్రు రోడ్డులోని శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాజెక్టు నమూనా చిత్రాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఆధునిక హాంగులతో మంగళగిరిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు:** మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి లోకేష్ మోడరన్ రైతు బజార్ నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. 5.90ఎకరాల విస్తీర్ణంలో,అరబిందో ఫార్మా ట్రస్ట్ సిఎస్ఆర్ నిధులు రూ.18.55 కోట్ల వ్యయంతో ఈ రిటైల్ హోల్ సేల్ కూరగాయల మార్కెట్‌ను నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ఏర్పాటుచేయనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులు. రిటైల్ మార్కెట్‌లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60 షాపులు ఏర్పాటుచేస్తారు. హోల్ సేల్ మార్కెట్‌లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ జి.భీముడు, ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీమ్ బాషా, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ రావు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టిడిపి అధ్యక్షుడు పడవల మహేష్, రూరల్ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, దుగ్గిరాల మండల టిడిపి అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత పాల్గొన్నారు.

## చిలకలూరిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

>> చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఆటోలో 15మంది ఉన్నారు. గాయపడిన వారిలో నలుగురు చిన్నారులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ బాబుతోపాటు మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద ఘటనాస్థలిలోనే నలుగురు మృతి చెందగా, ఇద్దరు గుంటూరు జిజిహెచ్‌లో, ఒకరు చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాణాలు విడిచారు. మృతులు మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మీ, గంగమ్మ, మరియమ్మ, సువార్తలుగా గుర్తించారు. దుర్ఘటనలో ఒక చిన్నపాప సురక్షితంగా బయటపడింది. ఆటోడ్రైవర్ అకస్మాత్తుగా టర్న్ తీసుకోవడం వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించారు. వేలూరుకు చెందిన ఆరుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**ఏడుగురు మరణించడం అత్యంత బాధాకరం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి 12.45 గంటలకు ప్రమాదం జరిగిందని, దుర్ఘటనపై వెంటనే పోలీసులను, వైద్యాధికారుల్ని అప్రమత్తం చేశామని ఆయన చెప్పారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని ప్రత్తిపాటి గురువారం ఉదయం పరామర్శించారు. బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆయన, అధైర్యపడవద్దని, అన్నివిధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. దుర్ఘటన గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియచేశామని, మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరినట్టు ప్రత్తిపాటి తెలిపారు. దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే సిఎంఓ అధికారులు, హోం మంత్రి అనిత అధికారులతో మాట్లాడారని ప్రత్తిపాటి తెలిపారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..**

**విజయవాడ ఆగష్టు 27,ప్రశాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సిఎం విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన వారిగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం సూచించారు.ఇక పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి నారా లోకేష్ "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు.ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగొస్తూ..ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విచారం**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసాయం అందించాలని స్పష్టం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రైవేటు బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు.

# గల్లంతైన వారి ఆచూకీ కనుగొనండి

### కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపండి
### బాధితులను సురక్షితంగా స్వస్థలాలకు చేర్చాలి
### అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
### నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఎపివాసుల పరిస్థితిపై సమీక్ష



గురువారం అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** నేపాల్లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ వాసుల పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు చేపట్టిన సహాయక చర్యలను అధికారులు సిఎంకు వివరించారు. మానస సరోవర్ యాత్ర వెళ్లిన ఎపికి చెందిన పలువురు యాత్రీకులు నేపాల్ వరదల్లో చిక్కుకున్నారని అధికారులు సిఎంకు తెలిపారు. వీరికి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నా మని చెప్పారు. రాష్ట్రానికి చెందిన 41 మంది నేపాల్ వరదల్లో చిక్కుకున్నట్లు ఇప్పటివరకు గుర్తించామని, వీరిలో 34 మంది సురక్షి తంగా ఉన్నారని, మరో ఏడు గురి ఆచూకీ తెలియాల్సి ఉందన్నారు. రహదారి, విమా న మార్గాలు పునరుద్ధరించాల్సి ఉండటంతో ప్రస్తుతం కొందరు అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు. కర్నూలు జిల్లా ఆదోని ప్రాంతానికి చెందిన నలుగురు టిబెట్లో సురక్షి తంగా ఉన్నారని వారితో తాము మాట్లాడామని వివరించారు. అలాగే తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండ్లో సురక్షి తంగా ఉన్నారని, వారిని కూడా ఆర్టీజీఎస్ నుంచి సంప్రదించినట్లు అధికారులు చెప్పారు. ఇక చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరు వంటి ప్రాంతాలకు చెందిన ఏడుగురు గల్లంతు అయ్యారని తెలిపారు. ఆచూకీ లభ్యం కాని ఏడుగురిలో ముగ్గురు ఇషా ఫౌండేషన్ తరపున మానస సరోవర్ యాత్రకు వెళ్లి చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుతం వారి ఫోన్లు అందుబాటులో లేవని అధికారులు సిఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలోని ఎపి భవన్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి నిరంతరం సమాచారాన్ని సేకరిస్తున్నామని కేంద్ర ప్రభుత్వంతో పాటు కాన్సులేట్, చైనాల్లోని ఎంబసీలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నామని అధికారులు తెలిపారు. నేపాల్లో చిక్కుకున్న ప్రతి ఒక్కరి క్షేమం కోసం అన్ని మార్గాల్లో సమన్వయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆచూకీ తెలియని వారి వివరాలను నిరంతరం ట్రాక్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో, భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలన్నారు. రహదారి, విమాన మార్గాలు పునరుద్ధరణతో పాటు అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షిత తరలింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాఠ్మాండ్లో ఉన్న ఎపి వాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిఎం స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తాజా వివరాలను ఎప్పటికప్పుడు

## నేపాల్లో చిక్కుకున్న యాత్రికులను క్షేమంగా తీసుకొస్తాం: హోంమంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల గురించి హోంమంత్రి అనిత ఆరా తీశారు. ఏపీ యాత్రికుల క్షేమ సమాచారం తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగశాఖ, భారత రాయబార కార్యాలయంతో టచ్లో ఉండాలని సూచించారు. నేపాల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికులను క్షేమంగా తీసుకొస్తామన్న హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

## పునర్విభజనపై మోడీకి ఖర్గే ఘాటు లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మరోసారి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రతిపాదనలను ప్రవేశపెట్టే ముందు అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తాజాగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉందని ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పిన నేపథ్యంలో ఖర్గే ఈ లేఖ రాశారు. డీలిమిటేషన్ వంటి దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశంపై ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్లకూడదని ఖర్గే సూచించారు. ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని ముందు మూడు కీలక డిమాండ్లు పెట్టారు. ప్రస్తుత 543 లోక్సభ స్థానాల సంఖ్యను మరో 25 ఏళ్ల పాటు కొనసాగించాలని, లోక్సభలో ప్రస్తుతం ఉన్న రాష్ట్రాల వారీ సీట్ల సంఖ్యను మరో 25 ఏళ్ల పాటు కొనసాగించాలని, 2029 లోక్సభ ఎన్నికల నుంచే మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అన్ని పార్టీలతో విస్తృతంగా చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని ఖర్గే కోరారు. రాష్ట్రాల ప్రాతినిధ్యం, లోక్సభ సీట్ల సమతుల్యత వంటి అంశాలకు డీలిమిటేషన్పై చర్చల్లో కీలక ప్రాధాన్యత ఉందని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. ఇప్పటికే జూలై 16న ప్రధానికి రాసిన లేఖలో అఖిలపక్ష సమావేశాల వేళ ఎలాగైనా డీలిమిటేషన్ బిలు ను నెగ్గించుకునేందుకు మహిళా బిల్లుతో కలిపి పెట్టిన కేంద్రానికి విపక్షాలన్నీ ఏకమై 2/3 వంతు మెజార్టీ రాకుండా అడ్డుకున్నాయి. దీంతో ఈసారి వర్షకాల సమావేశాల్లో ఈ బిల్లును ఎలాగైనా ప్రవేశపెట్టి నెగ్గించుకోవాలని ప్లాన్చేసి, ఆ మేరకు మెజార్టీకి సైతం ఇబ్బందుల్లేకుండా విపక్షాల్ని అడ్డంగా చీల్చిన కేంద్రం స్పత్ఫలితాలు సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలోవేశం నిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలను పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఖర్గే కోరారు. తాజాగా ఆ డిమాండ్లను మరోసారి ప్రధాని దృష్టికి తీసుకొచ్చారు.దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు ఎప్పటికప్పుడు ఆటంకాలు తప్పడం లేదు.



తెలుగు, సంస్కృత అకాడమీ సంస్కృత సప్తాహంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర తెలుగు,సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్ శరత్ చంద్ర

## సంస్కృతాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

### ఐదువందల గ్రామాలను సంస్కృత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు:
### రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడెమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్ శరత్ చంద్ర

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ వాదానికి సంస్కృతమే ఊతమని రాష్ట్ర తెలుగు,సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్శరత్ చంద్ర అన్నారు. ఐదు వందల గ్రామాలను సంస్కృత గ్రామాలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపట్టామని చెప్పారు. శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాలలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ సౌజన్యంతో తెలుగు.సంస్కృత అకాడమీ సంస్కృత సప్తాహం వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతం అమృత భాష అన్నారు. సంస్కృతం పండితుల భాషగా ప్రజల్లో నానుడి ఉందని దాన్ని చెరిపివేసి సామాన్యులకు సంస్కృత భాష చేర్చే కార్యాచరణ అకాడమీ చేపడుతుందని చెప్పారు. "అందరికీ సంస్కృతం అందరిలోకి సంస్కృతం" శీర్షికన ముందుకు వెళుతున్నామని చెప్పారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సౌజన్యంతో అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాజధాని ప్రాంతంలో రూ.5 వందల కోట్లతో నిర్మించుటకు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంకు అనుబంధంగా 100 పడకల ఆయుర్వేద వైద్యశాల రానుందన్నారు. బహుళ ప్రయోజనాలు సమకూర్చే సంస్కృత విశ్వవిద్యాలయం వల్ల ఆంధ్రప్రదేశ్లో సంస్కృత అకాడమీ అభివృద్ధి చెందుతుందని, పుస్తకాలు మొత్తం ప్రింటింగ్ చేసే అవకాశం కూడా వస్తుందన్నారు.

సంస్కృత సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న శ్రీకాకుళం, విజయనగరం లలో, 26న విశాఖపట్నం, కొవ్వూరులలో, 27న తణుకు, గుంటూరులలో నిర్వహించామన్నారు. 28న జిల్లెళ్ళమూడి, నెల్లూరులలో, 29న తిరుపతి, కడపలలో, 30న అనంతపురం, కర్నూలు లలో, 31న గుడివాడ, విజయవాడలలో జరుపుతున్నామని చెప్పారు. సంస్కృత సప్తాహం ముగింపు కార్యక్రమం విజయవాడలో ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత కళాశాలలో జరుగుతుందన్నారు. సప్తాహం కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు భారతం, భాగవతంతో పాటు ఇతర క్విజ్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సంస్కృతంలో విశేష కృషి చేసిన వారికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 29న తెలుగు భాషను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన గిడుగు రామూర్తి జయంతికి తెలుగు భాషా, తెలుగు సంస్కృతికి విశేషంగా కృషి చేసిన తెలుగు భాషా ప్రముఖులకి అవార్డు బహుకరణ ఉంటుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ శ్రావణ పౌర్ణిమ రోజున సంస్కృత దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శారద నికేతనానికి మహాత్మా గాంధీ విచ్చేశారని, ఇది గొప్ప ముదావహం అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతాన్ని పరిరక్షించుకోవాలన్నారు. సంస్కృత భాషలో ఉన్న జ్ఞానాన్ని అందించి, ఆకర్షితులను చేయాలని సూచించారు. ఉత్సవ ప్రముఖులు డా. దీవి నరసింహ దీక్షిత్ మాట్లాడుతూ సంస్కృత భాష సరళమైన భాష అని చెప్పుటకు ఏర్పాటు చేసిన మంచి కార్యక్రమం అన్నారు. సంస్కృత విద్యార్థి పి.శ్రీవాణి మాట్లాడుతూ సంస్కృత భాష వైశిష్ట్యాన్ని వివరించారు. సంస్కృత పండితులు డా. పి.టి.జి రంగాచార్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి,సంస్కారానికి సంస్కృత భాష గొప్ప వారధి అన్నారు. సంస్కృతపడితులు డా. శిష్టి లక్ష్మీకుమార శర్మ, డా. ఆకెళ్ళ మల్లు సోమయాజులు, సుఖవాసి మల్లిఖార్జునరాయ శాస్త్రి,కూనిశెట్టి స్వరాజ్య లక్ష్మి తదితరులను సత్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకా డమీ ఉప సంచాలకులు డా. పి.కోటిరత్నం, శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాల కార్యనిర్వహణ టి.శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ఆరిఫ్ బేగ్, కార్యనిర్వాహకులుడా.మరుధూరి నరసింహాచార్య,డా.పి.దేవేంద్ర గుప్తా,పాల్గొన్నారు.

## ఎపి,తెలంగాణ జల వివాదాలపై సెప్టెంబర్ 7న ఢిల్లీలో సిడబ్ల్యుసి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు27:** ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా, గోదావరి జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ రెండో సమావేశం సెప్టెంబర్ 7న న్యూఢిల్లీలో జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గతేడాది జూలై 16న ఢిల్లీలో తెలంగాణ, ఏపీ సిఎంలతో నిర్వహించిన సమావేశంలో సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవడానికి ఓ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకోగా, కమిటీ తొలి సమావేశం గత జనవరి 30న జరిగింది. తదుపరి సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో ఎజెండాను ప్రతిపాదించాలని రెండు రాష్ట్రాలకు ఆ సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ సూచించారు.పోలవరం -బనకచర్ల/నల్లమల్లసాగర్ ప్రాజెక్టుపై ఈ కమిటీ సమావేశాల్లో చర్చించడానికి అప్పట్లో తెలంగాణ అభ్యంతరం తెలిపింది.

# నేపాల్లో కుప్పం వాసి అదృశ్యం!

### యుఎస్ఎ నుంచి హైదరాబాద్, ఆపై నేపాల్కు పయనం

**కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త :** నేపాల్ దేశంలో సంభవించిన అకాల వరదల్లో ఓ కుప్పం వాసి అదృశ్యమైన సంఘటన గురువారం వెలుగు చూసింది. మానస సరోవర్ యాత్రకు వెళ్లి ఈనెల 28న హైదరాబాద్కు తిరిగి రావాల్సిన అతని ఆచూకీ కానరాకపోవడంతో కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుప్పం పట్టణంకు చెందిన ప్రముఖ న్యాయవాది విఎస్ శ్రీకాంత్ సోదరుడు విఎస్ బాల సుబ్రమణ్యం అమెరికా దేశంలో గ్రీన్హోల్డర్గా ఉంటున్నారు. ఆయన యుఎస్ఎ నుంచి హైదరాబాద్లో ఉన్న తన అత్తమామల ఇంటికి వెళ్లాడు. ఈనెల 13వతేది బాలసుబ్రమణ్యం ఈశా కైలాష్ (ఫౌండేషన్)గ్రూప్ అధ్వర్యంలో మానస సరోవర్ యాత్రకు హైదరాబాద్ నుంచే బయలుదేరి వెళ్లాడు. ఈనెల 25వతేది మం గళవారం సైతం బాలసుబ్రమణ్యం తమకు ఫోన్ చేశాడని ఈనెల 28న హైదరాబాద్కు వస్తానని బాలసుబ్రమణ్యం చెప్పినట్లు ఆయన సోదరుడు శ్రీకాంత్ తెలిపారు. అయితే మంగళవారం నుంచి అతని నుంచి ఎలాంటి ఫోన్ రాకపోవ డంతో పాటు నేపాల్లో అకాల వరదల బీభత్సం గురించి తెలియడంతో తాము ఆందోళనకు లోనవుతున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఇమ్మిగ్రేషన్ వద్ద సుమారు 73మంది యాత్రికుల బృందంలో తన సోదరుడు సైతం ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంగా తాను తన సోదరుడి ఆచూకీ కోసం సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్లకు వినతిచేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంగా వారు సైతం స్పందించారన్నారు. తన తమ్ముడి ఆచూకీ కనుగొని కుప్పంకు చేర్చాలని న్యాయవాది శ్రీకాంత్ కోరారు. కాగా అదృశ్యమైన బాలసుబ్రవణ్యంకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా మంత్రి లోకేష్ నేపాల్లో చిక్కుకున్న ఎపి యాత్రికుల యోగక్షేమాలపై సమీక్షిస్తున్నారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏడుగురు ఎపి యాత్రికుల క్షేమ సమాచారాలను ఢిల్లీలోని ఎపి భవన్ అధికారుల ద్వారా తెలుసుకుంటున్నారు. కాగా నలుగురు యాత్రికులు సురక్షితంగా ఉన్నారని కుప్పం ప్రాంతంకు చెందిన బాలసుబ్రమణ్యం, ఈశ ఫౌండేషన్ గ్రూప్కు చెందిన శశికుమార్,రాజ్యలక్ష్మిల ఆచూకీ లభించలేదని ఎపిభవన్ అధికారులు వెల్లడించారు. అదృశ్యమైన ముగ్గురిఆచూకీ కనుగొనేందుకు కేంద్రంతో నిరంతరం చర్చలుజరపాలనిమంత్రి పేర్కొన్నారు.



బాలసుబ్రమణ్యం(ఫైల్)

# హెచ్పివి వ్యాక్సిన్ 98.47శాతం పంపిణి

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
### మిగిలిన 5,269 మందికి 31లోగా ఇచ్చేందుకు చర్యలు
### కొత్త వారి కోసం కూడా రాష్ట్రానికి 1.90 లక్షల డోసుల వ్యాక్సిన్ త్వరలో రాక




**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** హెచ్పివి టీకా (వ్యాక్సిన్) పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా 98.47 శాతం పూర్తయినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడిం చారు. గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ బారి నుంచి సంరక్షించే చర్యల్లో భాగంగా ఈ వ్యాక్సిన్ ను 14- 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. స్వర్ణ గ్రామ/వార్డు లెక్కల ప్రకారం ఈ ఏడాది మార్చి నాటికి 14 ఏళ్లు వచ్చి 15 ఏళ్లు దాటని బాలికలు 3,45,377 మంది ఉండగా వీరిలో గురువారం మధ్యాహ్నం నాటికి 3,40,108 మంది (98.47శాతం )కి వ్యాక్సిన్ ఇచ్చినట్లు వెల్లడించారు. మిగిలిన 5,269 మంది బాలికలకు ఈ నెల 31లోగా వ్యాక్సిన్ అందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం ద్వారా మొదట్లో ఉన్న అపోహలు దూరం కావడంతో తమ కుమార్తెలకు వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు వచ్చారని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా 14 ఏళ్లు నిండిన బాలికల కోసం కూడా. తొలుత ఆగస్టు చివరి నాటికి నిర్దేశించిన వారికి వ్యాక్సిన్ పంపిణీ పూర్తి చేయాలని కేంద్రం సూచించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 98.47 శాతం మేర పురోగతి సాధించడం విశేషం. మరోవైపు కొన్ని రాష్ట్రాల్లో వ్యాక్సిన్ పంపిణీ తక్కువగా ఉందన్న ఉద్దేశంతో డిసెంబరు 31వ తేదీ వరకు గడువు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం గురువారం సమాచారాన్ని పంపించింది. అలాగే 14 ఏళ్లు నిండిన బాలికలకు కూడా వ్యాక్సిన్ ఇచ్చేందుకు కేంద్రం ప్రభుత్వం త్వరలో 1,90,890 డోసుల వ్యాక్సిన్ ను రాష్ట్రానికి పంపించబోతుంది. 14 ఏళ్ల బాలికలు తల్లిదండ్రులతో కలిసి వ్యాక్సిన్ కోసం నేరుగా పీహెచ్సీ, అర్బన్ హెల్త్ సెంటర్లకు వెళ్లాలని అధికారులు సూచించారు.

వ్యాక్సిన్ పంపిణీ పురోగతిని అనుసరించి కేంద్రం రాష్ట్రానికి తగిన ప్రాధ్యాన్యం ఇస్తోంది. ఈ వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభమైన అనంతరం రెండు దపాలుగా కలిపి రాష్ట్రానికి 3,81,780 డోసులు రాష్ట్రానికి అందాయి. దీనికి సమర్థంగా సద్వినియోగం చేసుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. డిసెంబరు 31 అనంతరం హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీని రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో జతచేస్తారు.

**రియాక్షన్ కేసులు లేవు:** వ్యాక్సిన్ పొందిన 3.40 లక్షల మంది బాలికలకు సంబంధించి ఎటువంటి రియాక్షన్ కేసులు నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు తెలిపారు. " గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారించడంలో హెచ్ పీవీ వ్యాక్సిన్ కీలకపాత్ర పోషిస్తోంది. ఈ వ్యాక్సిన్ అత్యంత ప్రభావంతమైంది. సురక్షితమైంది కూడా. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే వేచి ఉంటున్నారు. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. గార్డాసిల్4 క్వాడ్రివాలెంట్ హెచ్పీవీ వ్యాక్సిన్ను సింగిల్ డోస్ విధానంలో 0.5 మి.లీ. మోతాదుగా ఎడమ పైభుజంలో ఇంట్రామస్కులర్గా ఇస్తున్నారు అని చక్రధర్బాబు వివరించారు. జిల్లాల వారీగా టీకా సాధన100 శాతం, అంతకంటే ఎక్కువ సాధించిన వాటిలో అనకాపల్లి (103.93శాతం ), బాపట్ల (103.54 శాతం), చిత్తూరు (102.15శాతం ), కాకినాడ (103.51శాతం ), కోనసీమ (104.12 శాతం), కృష్ణా (103.52శాతం ), కర్నూలు (100.72శాతం ), మార్కాపురం (112.64శాతం ), నంద్యాల (101.83శాతం ), ఎన్టీఆర్ (100.58శాతం), పల్నాడు (103.49శాతం ), పార్వతీపురం మన్యం (101.51 శాతం), తిరుపతి (103.67 శాతం), వైఎస్సార్ (105.00శాతం ).90నుంచి 99.99 శాతం సాధించిన జిల్లాలను గమనిస్తే అనంతపురము (94.57 శాతం ), అన్నమయ్య (95.81శాతం ), తూర్పు గోదావరి (99.52 శాతం), ఏలూరు (94.30 ), ప్రకాశం (96.45), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (95.22శాతం), శ్రీసత్యసాయి (96.37 శాతం), శ్రీకాకుళం (98.12శాతం), విశాఖపట్నం (92.31శాతం),విజయనగరం (98.84శాతం), పశ్చిమ గోదావరి (99.19శాతం ) 90 శాతం కంటే తక్కువ సాధించిన జి ల్లాలు గమనిస్తే అల్లూరి సీతారామరాజు (54.51 ), గుంటూరు (87.20 ), పోలవరం (73.68 )లు ఉన్నాయి.

# అంతర్జాతీయ క్రీడల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

### ఖేలో ఇండియాలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశంలోని క్రీడాకారులు, యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్షంగా సంభాషించారు. అంతర్జాతీయ క్రీడల్లో క్రీడాకారులు మరింత రాణించాలని, భారత పతాకం రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా డైలాగ్ - ఖేల్ కీ బాత్, ప్రధాని మోడీతో అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్లో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లు, యువత, యువ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. సుమారు 1,500కి పైగా విద్యాసంస్థల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లక్షలాది మంది యువతీ యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని క్రీడా రంగానికి ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశంలో క్రీడా సంస్కృతిని పటిష్టం చేయాలంటే క్షేత్రస్థాయి నుంచి ప్రతిభను వెలికితీయడం అత్యంత ఆవశ్యకమని నొక్కిచెప్పిన మోడీ, ఆడేవాడే ఆనందంగా వికసిస్తాడు" అనే బలమైన సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు, క్రీడా రంగానికి చెందిన ప్రతీ ఒక్కరికీ ప్రధాని మోడీ జాతీయ క్రీడా దినోత్సవ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన, వర్ధమాన క్రీడాకారుల గుర్తింపు, సరైన శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ వినియోగం, క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసా వంటి కీలకమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఖేలో ఇండియా ఉద్యమం ద్వారా చిన్న చిన్న నగరాలు, గ్రామాలు, పట్టణాల్లో దాగి ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మౌలిక వసతులు, వనరుల కొరత ఉన్న ప్రాంతాలకు సైతం క్రీడా సౌకర్యాలను చేరువ చేసి, క్రీడా కారులకు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలు స్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, అంత ర్జాతీయ వేదికలపై భారత జెండాను రెపరె పలాడించే దిశగా, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా భారత్ను క్రీడా రరంగంలో అగ్రగామిగా నిలిపేం దుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాబోయే ఏళ్లలో అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఇప్పటి నుంచే అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రణాళిక అని వెల్లడించారు. ఈ దిశగా క్రీడల్లో భారత్ను మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై యువత కూడా తమ సలహాలు, సూచనలను ప్రధానితో పంచుకున్నారు. క్రీడలతోనే శారీరక, మానసిక వికాసం సాధ్యమని పునరు ద్ఘాటిస్తూ, మోడీ మరోసారి ఆడేవాడే ఆనందంగా వికసిస్తాడు అని గుర్తుచేస్తూ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

# రాట్కో మ్లాడిచ్ మృతి

### 84 యేళ్ల వయసులో కన్నుమూత



**సరజేవో, ఆగస్టు 27:** బోస్నియా యుద్ధంలో మారణ హోమం, యుద్ధ నేరాలకు పాల్పడినట్లు తేలి జీవిత ఖైదు అనుభవిస్తున్న మాజీ బోస్నియన్ సెర్బ్ సైనిక కమాండర్ రాట్కో మ్లాడిచ్ 84 ఏళ్ల వయసులో మృతి చెందాడు. నెదర్లాండ్స్లోని ది హేగ్లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని జైలు ఆసుపత్రిలో ఆయన కన్నుమూసినట్లు ఐరాస అధికారి, ఆయన న్యాయవాది వెల్లడించారు. యుగోస్లావియా విచ్ఛిన్నం అనంతరం 1992-95 మధ్య జరిగిన బోస్నియా యుద్ధంలో మ్లాడిచ్ అత్యంత కీలక వ్యక్తిగా ఉన్నాడు. సారాజేవో ముట్టడికి నాయకత్వం వహించిన ఆయన యుద్ధంలో జరిగిన అత్యంత దారుణమైన అకృత్యాలకు బాధ్యుడిగా నిలిచాడు. బోస్నియన్లు, క్రొయాట్లను లక్ష్యంగా చేసుకుని బోస్నియన్ సెర్బ్ దళాలు చేపట్టిన జాతి నిర్మూలన కార్యక్రమంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. 2017లో ఐరాస యుద్ధ నేరాల ట్రైబ్యునల్ మ్లాడిచ్ను మారణహోమం, మానవాళికి వ్యతిరేక నేరాలు, యుద్ధ నేరాల్లో దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది. 1995లో జరిగిన స్రెబ్రెనికా మారణహోమం కూడా ఆయనపై నమోదైన నేరాల్లో ప్రధానమైనది. ఈ ఘటనలో 8,000 మందికి పైగా బోస్నియాక్ ముస్లిం పురుషులు, బాలురను హతమార్చారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్లో జరిగిన అత్యంత ఘోరమైన దారుణంగా దీనిని పరిగణిస్తారు. మ్లాడిచ్ 2011లో సెర్బియాలో అరెస్టయ్యే వరకు దాదాపు 16 ఏళ్ల పాటు పరారీలో ఉన్నాడు. అరెస్టు అనంతరం ఐరాస కస్టడీలోనే ఉన్నాడు. ఇటీవలి సంవత్సరాల్లో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో పలుమార్లు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. బోస్నియా యుద్ధంలో 1 లక్ష మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 10 లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. మాజీ యుగోస్లావియా అంతర్జాతీయ క్రిమినల్ ట్రైబ్యునల్ విచారణలో మ్లాడిచ్ బోస్నియన్ సెర్బ్ రాజకీయ నేత రాడోవన్ కరాడ్జిచ్, మాజీ సెర్బియా అధ్యక్షుడు స్లోబొదాన్ మిలోసెవిచ్లతో కలిసి నేరపూరిత కుట్రలో భాగస్వామిగా ఉన్నట్లు తేలింది. గ్రేటర్ సెర్బియా కోసం తమకు కావాల్సిన ప్రాంతాల నుంచి సెర్బియాయేతరులను తొలగించడమే ఈ కుట్ర లక్ష్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మ్లాడిచ్ తనపై వచ్చిన ఆరోపణలను చివరి వరకు తిరస్కరించాడు. విచారణ సమయంలోనూ పెద్దగా పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. ఆయన మరణంతో బాల్కన్ యుద్ధాల్లో అత్యంత అపఖ్యాతి పాలైన సైనిక కమాండర్లలో ఒకరి జీవితం ముగిసినప్పటికీ ఆయన నాయకత్వంలో జరిగిన అకృత్యాల ప్రభావం బోస్నియాహెర్జెగోవినాలో ఇప్పటికీ కొనసాగుతోంది.స్రెబ్రెనికా మారణహోమంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు, బాధితులు మ్లాడిచ్కు విధించిన శిక్షను న్యాయం దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

# 50 కోట్లు దాటిన జనధన్ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దేశంలో ఆర్థిక సమ్మిళితతను పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి జనధన్ యోజన దాదాపు తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుంది. 2014 ఆగస్టు 28న ప్రారంభమైన ఈ పథకం కింద 2023 ఆగస్టు 9 నాటికి జనధన్ ఖాతాల సంఖ్య 50 కోట్లు దాటింది.బ్యాంకులు సమర్పించిన తాజా నివేదికల ప్రకారం మొత్తం జనధన్ ఖాతాల్లో 56 శాతం మహిళలకు చెందినవే కాగా, 67 శాతం ఖాతాలు గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ప్రారంభమయ్యాయి. ఈ ఖాతాల్లోని మొత్తం డిపాజిట్లు రూ.2.03 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి. అలాగే, సుమారు 34 కోట్ల రూపే కార్డులను ఖాతాదారులకు ఉచితంగా జారీ చేశారు. జనధన్ ఖాతాల్లో సగటు బ్యాలెన్స్ రూ.4,076గా ఉంది. 5.5 కోట్లకు పైగా జనధన్ ఖాతాలకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అంటే డిబిటీ ప్రయోజనాలు అందుతున్నాయి. ప్రధానమంత్రి జనధన్ యోజన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు దోహదపడిందని ప్రభుత్వం పేర్కొంది. పెద్ద సంఖ్యలో పెద్దలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం ద్వారా దేశంలో బ్యాంకు ఖాతాల విషయంలో దాదాపు సంపూర్ణ స్థాయికి చేరుకునేలా ఈ పథకం సహాయపడింది.సాంకేతికత, పరస్పర సహకారం, వినూత్న విధానాలను ఉపయోగించుకుని బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న చివరి మైలును కూడా అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించడమే పిఎంజెడివై విజయానికి ప్రధాన కారణమంది.

దేవాదాయ ధర్మదాయశాఖ ఆం.ప్ర.
**శ్రీ గుంటి గంగమ్మ దేవతా దేవస్థానము**
చింతపర్తి గ్రామం, వాయల్పాడు మం॥, అన్నమయ్య జిల్లా.
**e-Procurement Tender**
NIT.No.P/COE/1614/2026, Dt. 24.07.2026
ఆలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.eprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారిణి

దేవాదాయ ధర్మదాయశాఖ ఆం.ప్ర.ప్ర.
**శ్రీ నేల మల్లేశ్వర స్వామి దేవస్థానము**
తవళం గ్రామం, నిమ్మనపల్లి మం॥, అన్నమయ్య జిల్లా.
**e-Procurement Tender**
NIT.No.P/COE/1154/2026, Dt. 14.06.2026
మండపం, ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.eprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారిణి

28-8pg4f:28-8pg4f.qxd 8/27/2026 11:31 PM Page 1



వార్త


శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

న-కన్ఫూషియస్

# మానవాళి తప్పిదాలతోనే.. విపత్తులు!

హటాత్తుగా సంభవించిన విపత్తుకు హిమాలయ దేశం నేపాల్ చివురుటాకులగా వణికిపోయింది. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్య మార్పులు వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. హటాత్తుగా సంభవించిన మూడు జిల్లాల వరదలకు మృతులసంఖ్య ఐదు వందలకు చేరిందని అంచనా. ఇంచుమించుగా 1400మందికిపైగా ఆచూకీ కోసం అన్వే షిస్తున్నారంటే నేపాల్ చరిత్రలో ఇంతటి భారీ ఉపద్రవం ఇంతకుముందెన్నడూ చూడలేదనే చెప్పాలి. గ్రామాలకు గ్రామాలే కొట్టుకునిపోయాయి. లక్షలాదిమంది నిరాశ్రయులు కావడంతో ముందు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం ప్రధాన బాధ్యతగా మారింది. అసలే పర్యాటక దేశం కావడంతో 30 దేశాలకు పైగా యాత్రీకులు ఈ దేశ పర్యటనకు వచ్చారు. ఆకస్మిక వరదల్లో వీరంతా ఏమ య్యారన్నదే ఆయా దేశాల ఆందోళన. ఇంతటి భారీ విపత్తుకు మానవాళి తప్పిదాలేనా, లెక్కకుమించిన అంచనాలను అధిగమించిన పారిశ్రామికీకకరణ కూడా కారణమేనా అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. హరిత వనాలు అంతరించిపోతూ ఆ ప్రాంతాల్లో పట్టణీకరణ పెరగడం కూడా ఇందుకు కారణమన్న పర్యావరణ వేత్తల హెచ్చరికలు పట్టించుకోకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అన్న భావన వ్యక్తం అవుతోంది. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది నిందించాల్సింది మానవుని పర్యావరణ విధ్వంసక చర్యలే బీభత్సాలకు, విపత్తులకు కారణం అవుతున్నాయని ఇప్పటికే ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేసాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుని మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకున్న నాధుడే లేకుండా పోతున్నాడు. అభివృద్ధి పేరుతో ఆయా దేశాల ప్రభుత్వాలు చేస్తున్న కొన్ని కార్యక్రమాలు పర్యా వరణానికి చేటుచేస్తున్నాయి. తాజాగా ప్రకృతి ధాటికి బుధవారం నేపాల్ చివురుటాకులగా వణికిపోయింది. రాజధాని ఖాట్మండు సమీపంలోని రాసువా, దాడింగ్ జిల్లాల ఎగువప్రాంతాల్లో సంభవించిన ప్రకృతి ప్రకోపంతో మంచుకొండ విరిగి పడటంతో అనూహ్య రీతిలో నది ప్రవాహం నీటిమట్టాలు పెరిగాయి. ఒక్కసారిగా మెరుపు వరదలు సంభవించి లోతట్టుప్రాంతాలను ముంచెత్తి వేసాయి. టిబెట్‌లో మొదలయిన వరద, బురద ఉప్పెన ఉరుముల్లేని మెరుపుల్లా వచ్చి నేపాల్ మధ్యప్రాంతాన్ని దాదాపు తుడిచిపెట్టేసిందనే చెప్పొచ్చు. గ్రామాలు, పట్టణాలు జలసమాధి అయ్యాయి. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం దాదాపు 500 మందికిపైగా మృతిచెందినట్లు చెపుతుంటే వీరిలో భారతీయులే 300మందికిపైగా ఉన్నారు. వాస్తవంగా నేపాల్, టిబెట్ సరిహద్దుల్లోని బోటికోశి నది బుధవారం ఉదయం ఒక్కసారిగా ఉప్పొంగింది. మొత్తంగా ఏడు జిల్లాలకు పైగా విరుచుకుపడింది. అమెరికా, మలేసియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, నెదర్లాండ్స్, దక్షిణకొరియా తదితర దేశాల నుంచి వచ్చిన పర్యాటకుల జాడ తెలియడంలేదని చెపుతున్నారు. ఆ వరద ధాటికి నేపాల్ చైనా రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసం అయింది. బురదలో కూరు కుపోయిన ఆ ప్రాంతాన్ని భీతావహంగా మార్చింది. ఎటుచూసినా అడుగుల ఎత్తులో పేరుకుపోయిన బురద సాయం కోసం అర్థిస్తున్న జనం హాహాకారాలతో ఆప్రాంతం విషాద వాతావరణం రాజ్యమేలింది. సమాచారం అందుకున్న నేపాల్ సైన్యం సాయుధ పోలీస్ బలగాలు, నేపాల్ పోలీసులు జాతీయ విపత్తు విభాగ బలగాలు హుటాహుటిన రంగంలోకి దిగి బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకున్నారు. అయితే మంచు కొండ విరిగిపడి వరదలు ఉధృతంగా వస్తున్న విషయం దాదాపు 45 నిమిషాలముందే చైనాకు తెలిసినా ఏమాత్రం సంకేతాలివ్వలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను చైనా తోసిపుచ్చుతున్నది. భారత్‌లోకూడా ఈ ఉపద్రవాలకు ఏమాత్రం లోటులేదు. మొన్న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో వరదల బీభత్సాన్ని చవిచూసింది. గతంలో కేరళలాంటి దేవభూమి, అసోంలలో వరదలతో ప్రకృతి బీభత్సం సృష్టించింది. భారత్ ఉపద్రవాల మాట ఎలా ఉన్నా తరచూ భూకంపాలకు లోనయ్యే నేపాల్‌లో ఈసారి చైనా సరిహద్దువైపునుంచే ముప్పేట ముప్పు వచ్చిందన్న ఆరోపణలకు ఈ వరదలు కూడా కారణం అవుతున్నాయి. ఈ ఆరోపణలకు మూలం కూడా ఉంది. నేపాల్, భారత్ సరిహద్దుల్లో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని చైనా భారీ ఎత్తున జలవిద్యుత్‌ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుపరిధిలో నీటిని వదిలిన పక్షంలో ముందుగా దెబ్బతినేది నేపాల్ ప్రాంతం. ఆపై భారత్‌లోని ఈశాన్యప్రాంతం అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఈ ఆరోపణలన్నింటినీ డ్రాగన్ పాలకులు ఖండిస్తున్నా పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్లనే ఇలాంటి ముప్పు సంభవిస్తున్నదని విదేశీ శాస్త్రసాంకేతిక సంస్థలు చేస్తున్న హెచ్చరికలు ఈ దేశం పెడచెవిన పెట్టిందన్న భావన వ్యక్తం అవుతోంది. ముందు భూకంపం వల్లనే ఈ వరదలు సంభవించాయని ఒకింత ఆందోళన వ్యక్తంచేసినా భారత అంతరిక్ష సంస్థ ఇస్రో, ఎన్ఆర్ఎస్ఎ, అమెరికా భూగర్భసర్వే సంస్థలు చేసిన అధ్యయన నివేదికలతో కేవలం మంచుకొండ పగలడం వల్లనే దిగువ ప్రాంతం మొత్తం జలమయం అయినట్లు నిర్ధారించారు. ఇలాంటి ఉపద్రవాల సమయంలో జరిగే ప్రాణ, ఆస్తినష్టాలను తగ్గించుకోగలిగితే అదే మేలు. ప్రస్తుత పరిస్థితుల నుంచి కోలుకునేందుకు ఈ దేశానికి వందలకోట్ల సాయం అవసరమేనన్నది నిర్వివాదాంశం. ఇలాంటి విపత్కరంలోనే ప్రపంచదేశాలు ఆపన్న హస్తం అందించాల్సిన అవసరముందని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



చార్లెస్ డీగాల్

# సాంకేతిక సాక్ష్యాలను చట్టంలో చేర్చండి!

***నిజాలు బహిర్గతం కావడానికి ఒక అవకాశం ఉన్నట్లే అని ఎందుకు భావించకూడదు? పోలీసులు 'ఫేషియల్ రికగ్నిషన్‌న ఎక్విప్మెంట్ గొడవ జరుగుతున్న ఏరియాలో ఉందనీ, దాన్ని వినియోగించుకున్నామని ఎఫిడవిట్ ద్వారా కోర్టుకు తెలియపర్చారు. (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కెమెరాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు) అయితే ఈ ఎక్విప్మెంట్ ప్రైవేట్ కాంట్రాక్టర్స్ ద్వారా వినియోగించుకోవడం జరిగింది. ఆ విధంగా చేయడం చట్టపరమా కాదా అనేది తేల్చాల్సి ఉంది. ఇలాంటి ఫేషియల్ ఎక్విప్మెంట్ వాడేందుకు చట్టమేమీలేదు. చట్టపరంగా చెల్లే విషయాన్ని అటుంచితే ముందుముందు ఇలాంటి ఉద్యమాలు చేసే వారికి ముఖ్యంగా జొరబడే సంఘ విద్రోహులకు భయాన్ని మాత్రం కలిగిస్తుంది. రైట్ టు ప్రైవసీ లాంటి విషయాలు కూడా వాదనపరంగా బయటకు వస్తాయి. చట్టపరమైన నిబంధనలు ఇలాంటి సాక్ష్యాలను బయటపెట్టే విషయంలో పరికరాల వాడకాన్ని ప్రభుత్వాలు చేయగలుగుతే పోలీసులు చట్టపరంగా పనిచేసే అవకాశం మరింతగా పెరుగుతుంది.***



రావులపాటి సీతారాంరావు

పోలీసు దర్యాప్తు కొత్త పుంతలు త్రొక్కుతున్న మాట నిజం! అయితే ఈ దర్యాప్తు చట్ట ప్రకారంగానే వుందా అన్న అనుమానాలు మీడియాతో పాటు, మేధావులు కూడా లేవనెత్తుతున్నారు! చట్టపరంగా పోలీసు పనితనాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం సాంకేతికంగా అభివృద్ధి జరుగుతున్న ఈ తరుణంలో అవసరంగా మారింది! ప్రభుత్వాలు ఈ సందర్భంగా చట్టపరమైన నిబంధనలు త్వరగా చేయక తప్పదు!పోలీసులు చట్టానికి బాధ్యులు! చట్టప్రకారం ఏ చర్య అయినా వుండక తప్పదు! స్వాతంత్ర్యం తర్వాత కూడా పోలీసులను ప్రజలు తమలో కలుపుకోలేకపోతున్నారు. ఇప్పుడు ఆ కారణాలను వెతకాల్సిన అవసరం ప్రస్తుతానికి లేదు! బ్రిటిష్ వారి పాలనలో పోలీసులను మన దేశస్థులతో కఠినంగా వ్యవహరించే రీతిలో తీర్చిదిద్దారు! వారి అవసరాల నిమిత్తమే వాడుకున్నారు. అయితే బ్రిటిష్ దేశంలోని పోలీసులను మరోవిధంగాఅక్కడి ప్రభుత్వాలు చూసుకున్నాయి! ఇక్కడి పోలీసుల ముందు నిందితులు నేరాన్ని ఒప్పుకుంటే అది ఇక్కడి చట్టం ఒప్పుకోదు! అలాంటి నిబంధన ఏ ఇతర దేశాల్లో కూడా లేదని అంటారు. బ్రిటిష్ వారు వారి స్వార్థం కోసం అలాంటి పోలీసు యాక్టను అమలు చేసారు. వారు దేశం వదిలి వెళ్ళిన తర్వాత మన రాజ్యాంగ నిపుణులు కానీ, రాజకీయ నాయకులు కానీ, ప్రజాస్వామ్య వాదులు కానీ, ఈ చట్టాలను ముఖ్యంగా పోలీసులకు సంబంధించిన నిబంధనలను సవరించక పోవటంవల్ల, మన దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, చేర్పులూ తేకపోవటం వల్ల ఇంకా మన పోలీసును మనమే నమ్మలేని స్థితిలో వున్నాం, వుంచుతున్నాం! బ్రిటిష్ పాలకులు మన దేశం వదిలి వెళ్లినా మన రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య పరిధిలో పోలీసుల వృత్తి వ్యవహారాలకు సంబంధించి తగు మార్పులు, సంస్కరణలు పేరుకే తలపెట్టారు కానీ, వాటిని ఆచరణలో పెట్టిన దాఖలాలు లేనే లేవు! స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ ఎనభై ఏళ్ల చరిత్ర తవ్వుకోవాల్సిన అవసరం లేదు కానీ ఇప్పటి పాలకులు, అప్పటి పాలకులు వదిలివెళ్ళిన తర్వాత పోలీసులకు ఏం చేసారు అని విశ్లేషించుకోవటానికి పదవిలో వున్న రాజకీయ నాయకులు ఎవర్ని అడిగినా, చిరునవ్వుతో 'అడిగినవన్నీ ఇస్తున్నాం కదా! గ్రేహౌండ్స్, స్పెషల్ పోలీసు దళాలు పోలీసులకు ఇళ్ళు కట్టించటాలు' లాంటివి ఏకరవు పెడ్తారు! అదే మాటను అధికారంలో లేని వారిని అడిగితే 'అవ్వన్నీ మేము ఇచ్చినవే కదా! వాళ్ల ఖాతాలో వేసుకుంటున్నారు! అయినా పోలీసులు మాత్రం తక్కువా? ఎవరు పవర్లో వుంటే వారి భజనే చేస్తారు!' అని సన్నాయినొక్కులు బోనస్‌గా ఇస్తారు! పూర్వం రాజుల దగ్గర వుండే 'దెబ్బల అబ్బాయి' పరిస్థితిలా మారింది!ఎవరు అధికారంలో వున్నా, ప్రజాస్వామ్య పరిధిలో వున్నా, పోలీసుల పనితీరు ఎవరు అధికారంలో వుంటే వారికే వత్తాసు పలుకుతారు, చట్టాలకు కాదు అన్న అవగాహనతోనే ఈనాటి భారత పౌరులువుండటం దురదృష్టం! బ్రిటిష్ వారి పాలన తర్వాత పోలీసులకు సంబంధించినంతవరకూ సౌకర్యాలు కలిగించటం వేతనాలు పెంచటం, ఆరోగ్యభద్రత కల్పించటం లాంటి సంక్షేమ కార్యక్రమాలు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా చేస్తునే వుంది.కానీ వారి 'ఇమేజ్'ను వృత్తిపరంగా వున్న బాధ్యతలను గౌరవించే ఏ చట్టం, ఏ సంస్కరణా, ఏ నిబంధనా, అర్థవంతంగా చేయకపోవటం, విశ్లేషణలో ఒక భాగంగా ఎవరైనా ఎత్తిచూపినా రాజకీయ నాయకులు పట్టించుకోవటం లేదు. ప్రజలు ఎన్నికల సమయంలో ఓటు వినియోగించుకోవటం మాత్రమే ప్రస్తుత పరిస్థితుల వల్ల చేయగలుగుతున్నారు. పోలీసులు ఈ సందర్భంగా ఎవర్నీ నిందించలేని అగమ్యగోచర పరిస్థితులలో వున్నారు! అత్యున్నతాధికారులు (అందరూ కాదు ఎక్కువమంది) అధికారంలో వున్నవారి ఆదేశాలనే (చట్ట ప్రకారం కాకపోయినా) పాటిస్తున్నారు! ఇతర దేశాల్లోమాదిరి కనీసం పోలీసు ముందు నేరం ఒప్పుదలను చట్ట పరిధిలోకి తీసుకొని వచ్చే అవకాశం పరిశీలించండి అని ప్రభుత్వాలకు విన్నవించుకొనే పరిస్థితిని కూడా కోల్పోయారు. ఇక సంస్కరణల మాట సరేసరి! అటకెక్కిన రిపోర్టులతో సరిపుచ్చుకుంటున్నారు! అనేక వైవిధ్యభరితమైన నేరాలను కానీ, ఛాలెంజి ధోరణిలో విస్తరిస్తున్న శాంతి భద్రతల సమస్యలను కానీ అందుబాటులోకి వచ్చిన సాంకేతిక నైపుణ్యాన్ని క్రమపద్ధతిలో, శాస్త్రీయంగా వినియోగించుకొనే ఎన్నో అవకాశాలను, అవగాహన వున్నా నిష్ణాతులైన ఉన్నతాధికారులు ఇంకా కొందరు పోలీసు వ్యవస్థలో బలమైన స్థంభాలుగా మారి శాఖాపరంగా సామర్థ్యాన్ని పెంపొందించాలని తహతహలాడుతున్నా, వారికి అధికారంలో వున్న వారి తోడ్పాటు కాగితాలకే పరిమితమవుతున్నది! చట్టపరంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచే సామర్థ్యాన్ని చట్టాలు చేసే ప్రతినిధులు ప్రయార్టీ పరంగా ఎజెండాలోకి తీసుకోకపోవటం వల్ల పోలీసులు ప్రతి వైఫల్యానికీ జ్యుడిషియరీ ముందు తలదించుకోక తప్పటం లేదు. జ్యుడిషియరీ చాలా వరకు ఎత్తి చూపుతున్నా సవరించుకోవాల్సిన పాలకులుపట్టించుకోవటం లేదు! నిన్న గాక మొన్న ఢిల్లీ జంతర్ మంతర్ ఏరియాలో జరిగిన బొద్దింకల పార్టీ (కాక్రోచ్ జనతా పార్టీ) ఉద్యమంలో ఎందరో గాయపడ్డారు. పోలీసులకు కూడాగాయాలయ్యాయి! కేవలం విద్యార్థులే ఈ ఉద్యమంలో ఆవిధంగా బరితెగించటానికి కారణం పోలీసుల దురుసుతనం బలప్రయోగం పెల్లెట్లు తగిలేలా, లాఠీఛార్జీ భాష్పవాయు ప్రయోగాలతో సహా ఎన్నో చట్ట విరుద్ధమైన యాక్షన్ల వల్ల ఈ పరిస్థితి ఉద్భవించింది అని అంటున్నారు. శాంతియుతంగా జరుగుతున్న 'ప్రొటెస్టు'ను కాదనే హక్కు ఈ ప్రజాస్వామ్యంలో లేదు అని గట్టిగా వాదిస్తున్న తరుణంలో, పోలీసులు, సంఘ విద్రోహ శక్తులు ఈ ఉద్యమంలో జొరబడటం వల్లపోలీసుల చేయిదాటే పరిస్థితి ఏర్పడింది అని చెపుతున్నారు! సాక్ష్యాలు పోలీసుల వాదాన్ని బలపర్చేవి అఫిడవిట్ల ద్వారా ప్రవేశపెట్టమని సుప్రీంకోర్టు అడుగుతున్న నేపథ్యంలో నిజానిజాలు కొందరు (పోలీసులకు సానుభూతి పరులే కావచ్చు) పరిశీలించినప్పుడు కొన్ని విషయాలు బయటపడ్డాయి అని చెబుతున్నారు. 'ఫేస్ రికగ్నిషన్' ద్వారా (మొహం ద్వారా మనిషిని గుంపులో గుర్తుపట్టడం) ఈ మధ్య సాంకేతికంగా, నేరస్థులను పట్టుకుంటున్నారు. సిసి కెమెరాలతోసహా ఈ సాక్ష్యాలు చట్టపరంగా ప్రస్తుత చట్టాలు ఒప్పుకుంటాయా లేదా అనేది అనుమానాస్పదంగా మారింది. నిజాలు బహిర్గతం కావడానికి ఒక అవకాశం ఉన్నట్లే అని ఎందుకు భావించకూడదు? పోలీసులు 'ఫేషియల్ రికగ్నిషన్‌న ఎక్విప్మెంట్ గొడవ జరుగుతున్న ఏరియాలో ఉందనీ, దాన్ని వినియోగించుకున్నామని ఎఫిడవిట్ ద్వారా కోర్టుకు తెలియపర్చారు.(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కెమెరాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు) అయితే ఈ ఎక్విప్మెంట్ ప్రైవేట్ కాంట్రాక్టర్స్ ద్వారా వినియోగించుకోవడం జరిగింది. ఆ విధంగా చేయడం చట్టపరమా కాదా అనేది తేల్చాల్సి ఉంది. ఇలాంటి ఫేషియల్ ఎక్విప్మెంట్ వాడేందుకు చట్టమేమీలేదు. చట్టపరంగా చెల్లే విషయాన్ని అటుంచితే ముందు ముందు ఇలాంటి ఉద్యమాలు చేసే వారికి ముఖ్యంగా జొరబడే సంఘ విద్రోహులకు భయాన్ని మాత్రం కలిగిస్తుంది. రైట్ టు ప్రైవసీ లాంటి విషయాలు కూడా వాదనపరంగా బయటకు వస్తాయి. చట్టపరమైన నిబంధనలు ఇలాంటి సాక్ష్యాలను బయటపెట్టే విషయంలో పరికరాల వాడకాన్ని ప్రభుత్వాలు చేయగలుగుతే పోలీసులు చట్టపరంగా పనిచేసే అవకాశం మరింతగా పెరుగుతుంది. ●




# అన్ని భాషలకు ఆధారమైనది సంస్కృతం

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇండో యూరోపియన్ మాండలికాల నుండి ఆవిర్భవించిన అతి పురాతన సంస్కృత భాష హిందూ సమాజ ఆదరణ, ఆధ్యాత్మిక భావనలకు ప్రతిరూపంగా కొనసాగుతున్నది. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలకు నెలవుగా సంస్కృతం పేరు గాంచింది. భారతీయ నాగరితతో విడదీయరాని బంధాలను పెనవేసుకున్న సంస్కృత భాష ప్రాధాన్యాన్ని, ప్రయోజనాలను, పునరుజ్జీవన ప్రయత్నాలను, రేపటి తరానికి భాష రుచిని పరిచయం చేయడం, భాషా సౌందర్యాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏటా శ్రావణ మాస పూర్ణిమ పుణ్య గడియల్లో, అనగా 28 ఆగష్టు 2026న 'విశ్వ సంస్కృత దివస్' లేదా 'ప్రపంచ సంస్కృత దినోత్సవం' పాటించడం 1969 నుంచి ఆనవాయితీగా మారింది. భారత్‌లో రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి రోజున ప్రపంచ సంస్కృత దినం జరుపుకోవడం పరిపాటిఅయింది. ప్రముఖ సంస్కృత పండితుడు, వ్యాకరణ కర్త అయిన పాణిని జన్మదినం సందర్భంగా ప్రపంచ సంస్కృతి దినం పాటించడం ముదావహం. అత్యంత పురాతనమైన సంస్కృత భాషకు ప్రత్యేక లిపి ఇతర భాషల నుంచి ఉద్భవించింది. పాణిని, కాళిదాస్, పతంజలి, వేదవ్యాసుడు, ఆదిశంకరాచార్యుడు లాంటి ప్రముఖులు సంస్కృత భాషకు పట్టం కట్టిన వ్యక్తులుగా నిలిచిపోయారు. ఋషులను సంస్కృత సాహిత్య మూల వనరులుగా భావిస్తాం. అందువల్లనే శ్రావణిపూర్ణిమ లేదా రాఖీ పూర్ణిమను బుల్పిట్ పర్వంగానే కాకుండా ప్రపంచ సంస్కృత దినం పాటిస్తున్నాం. అన్ని భారతీయ భాషలకు తల్లి అయిన సంస్కృతాన్ని 'అన్ని భాషల తల్లి' అని పిలుస్తున్నాం. దాదాపు 3500 ఏండ్ల క్రితం భారతంలో పుట్టిన సంస్కృతాన్ని దేవతల భాషగా పిలుస్తాం. సంస్కృత భాషను కంప్యూటర్ సైన్స్, తత్వశాస్త్రం, ఆధ్యాత్మికత, గణితం, మత సంప్రదాయాలు, సాహిత్యం, కళల అభివృద్ధికి ఉపగించడం సంతోషదాయకం. సంస్కృత భాష నుంచి ప్రఖ్యాత నినాదాలు పుట్టడం, ప్రజాదరణ పొందడం జరిగింది. 'సర్వే భవంతు సుఖినః (అందరూ సంతోషంగా ఉండాలి)', 'విద్యా దదాతి వినయం (జ్ఞానం వినయాన్ని ఇస్తుంది', 'సత్యం వద ధర్మం చర (నిజం మాట్లాడండి, ధర్మాన్ని పాటించడం)', లోకః సమస్తాః సుఖినో భవంతు (అని లోకాల జీవులు సంతోషంగా ఉండాలి)' లాంటివి బహుళ ప్రచారం, ప్రభావాలను కలిగి ఉంటూ, సామాన్య జనాలు నాలుకల్లో నానుతూ ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్, కృత్రిమమేథ, డిజిటల్ భాషాశాస్త్రంలో సంస్కృతం పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచ సంస్కృతదినం రోజున విద్యాలయాల్లో సంస్కృత శ్లోకాల పఠనం, వ్యాస రచన, ఉపన్యాస, పేయింటింగ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించవచ్చు. అదే విధంగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, ప్రవచనాలు లాంటి కార్యక్రమాలను కూడా నిర్వహించవచ్చు. విద్యార్థులు, యువత, భాషావేత్తలు, ఉపాధ్యాయులు, భాషా సంఘాలు చేయిచేయి కలిపి సంస్కృత పునర్ వైభవానికి కృషి చేస్తూ, మన భాషా తల్లిని ప్రపంచమానవాళికి రుచి చూపే ముమ్మర ప్రయత్నాలు చేద్దాం. ●

# ప్రజావాక్కు



## ఎఐ నిర్ణయాధికారి కాదు..

కృత్రిమ మేధస్సు వేగంగా అభివృద్ధి చెందుతున్నఈ యుగంలో అసలు ప్రశ్న యంత్రాలు మనుషుల్లా ఆలోచించగలవా అనేదికాదు. భూమి, నీరు, పర్యావరణ వ్యవస్థల పరిరక్షణలో మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు అవి ఎంతవరకు తోడ్పడగలవన్నదే ప్రధాన అంశం. సాంకేతికత లక్ష్యం కేవలం పనులను సులభతరం చేయడం మాత్రమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, ప్రకృతి సంపదను కాపాడడం కూడా కావాలి. పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో హైదరాబాద్ వంటి మహానగరాలకు కృత్రిమ మేధస్సు ఎంతో ఉపయోగపడు తుంది. ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు, విద్య, ప్రజా సేవలు, విపత్తుల నిర్వహణ, నీటి వనరుల సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాల్లో ఏఐ సమర్థవంతమైన పరిష్కారాలను అందించగలదు. సమయాన్ని ఆదా చేయడంతో పాటు ప్రభుత్వసేవలను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా మార్చే సామర్థ్యం దీనికి ఉంది.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

## విశ్వాసం కోల్పోతున్న బ్యాంకులు

జాతీయ బ్యాంకులలో బంగారం తనఖా పెట్టి మోసపోయిన బాధితులు రోజు రోజుకూ పెరుగుతున్నారు. ఈ నెలలో ఖాతాదారులకు చెందిన బంగారు ఆభరణాలు భారీగా మాయమైన విషయం వెలుగులోకి వచ్చింది. బంగారం మాయమైన ఘటనతో ఖాతాదారుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పేద ప్రజలు ఎంతో కష్టనష్టాలను ఓర్చుకొని రూపాయి రూపాయి కూడ పెట్టుకుని బంగారం కొనుగోలుచేసి బ్యాంకులో అయితే భద్రంగా ఉంటాయి, వడ్డీతక్కువ ఉంటుందని బ్యాంకులను ఆశ్రయిస్తే బ్యాంకులే ఈ విధంగా మోసం చేస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?

- డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

## అలవాట్లు మార్చుకోవాలి

ఆధునిక సమాజం ఎంతో పురోగమిస్తున్నకొద్దీ రోగాలు కూడా ముసురుకుంటున్నాయి. సామాన్యుడి నుండి కోటీశ్వరుడి వరకు జీవనశైలి వ్యాధుల బారిన పడుతున్నారు. పాతకాలం రోజులే బాగుండే. శారీరక శ్రమ తగ్గడం, వాతావరణ కాలుష్యం, నీటికాలుష్యం, ప్లాస్టిక్ భూతం, మద్యపానం ధూమపానం లాంటి వ్యసనాలు ఆరోగ్యాన్ని కాటేస్తున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

## ధరలను నియంత్రించండి!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను తగ్గించుట చేతకాక అవి కొనొద్దు, ఇవి కొనొద్దు విమానాలు ఎక్కి దూర ప్రయాణాలు చేయొద్దు, కార్యాలయాలకి టూ వీలర్, ఫోర్ వీలర్ మీద కాకుండా సైకిళ్ల మీద వెళ్లండని ఖర్చులు తగ్గించుకోండని పొదుపు పాటించడంటూ ఉచిత సలహాలిచ్చాయి. ఏ సౌకర్యాలు లేని కాలంలో కట్టెలపొయ్యి మీద వండుకుతినే వారు ప్రజలు. చాన్నాళ్ల తరువాత వారికి మళ్లీ అలాంటి స్థితి దాపురించింది. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలో సామాన్యుడిపైభారం పెరిగిపోతున్నది. బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు జమచేయలేదు. ఇచ్చిన హామీలు నెర వేర్చకుండా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలుపెంచేస్తూ ప్రజలనుఆర్థికంగా కృంగదీస్తున్నారు.

- కె.రామారావు, హైదరాబాద్

## గ్రామీణ రోడ్లను బాగుచేయాలి

వాతావరణ మార్పులతో ఇటీవల కాలంలో తీవ్రమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడుతుండడంతో గ్రామీణ రోడ్ల వెంట ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. తరుచుగా చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడుతుండడం, విద్యుత్ స్తంభాలు విరిగి పడుతుండడంతో కరెంట్ తీగలు తెగి రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామస్థాయిలో అధికారులు వర్షాకాలంలో అప్రమత్తంగాఉండి ఇలాంటి పరిస్థితులలో వెంటనే రోడ్లపైఉన్న చెట్లను తొలగించేవిధంగా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖవారు విద్యుత్ వైర్లు తెగిన చోట ప్రమాదాలు జరగకుండా తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేయాలి. రోడ్లు బాగా దెబ్బతిన్న చోట సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. వానాకాలంలో రోడ్ల వెంట ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- టి. యోగేందర్, నల్లగొండ జిల్లా

## రిజర్వేషన్లు ప్రతిభకు గొడ్డలిపెట్టు!

ప్రతిభకు పట్టం కట్టడం అంటే భారతదేశాన్ని అభివృద్ధి పథంలో శరవేగంగా పయనింపచేయడం! రిజర్వేషన్లకు మంగళం పాడి, ప్రతిభే కొలమానంగా పెద్దఎత్తున ఉద్యమానికి అంకురార్పణ గావించేలా ప్రజా సంఘాల వారు మేధావి వర్గాల వారు తీవ్రకృషిసల్పాలి! ఎందుకంటే అగ్రవర్ణాలవారికి 100 ర్యాంకు వచ్చినదక్కని ఫలం, రిజర్వేషన్ వున్నవారికి ఎక్కువ ర్యాంకు వచ్చినా ఫలం దక్కడం తీరని అన్యాయం.

-బి.మధుపాళి, నంద్యాల జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# పిల్లల భవిష్యత్తు ఎవరి చేతుల్లో?

తరిగోపుల నారాయణస్వామి

ప్రస్తుత సమాజంలో పిల్లల పెంపకం, విద్య, క్రమశిక్షణ, మానసిక ఒత్తిడి వంటి అంశాలు అత్యంత ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు తల్లిదండ్రులు చెప్పిన మాటకు, ఉపాధ్యాయులు చెప్పిన మాటకు ఎంతో విలువ ఇచ్చే పిల్లలు ఇప్పుడు చిన్నచిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్న ఘటనలు మన ముందుకు వస్తున్నాయి. సెల్‌ఫోన్ కొనివ్వలేదని ఆత్మహత్య చేసుకోవడం, తల్లిదండ్రులు మందలించారని ప్రాణాలు తీసుకోవడం, ఉపాధ్యాయుడు మందలించాడని మనస్తాపానికి గురికావడం వంటి సంఘటనలు కేవలం పిల్లల సమస్యలుగా కాకుండా మొత్తం సమాజం ఆలోచించాల్సిన సమస్యలుగా మారాయి. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఇటీవల పదో తరగతి చదువుతున్న కొందరు విద్యార్థులు ఒక ఉపాధ్యాయురాలిపై దాడి చేసి చంపిన తర్వాత, ఆమె ఇంట్లో ఉన్న నగదును కూడా తీసుకెళ్లిన ఘటన వెలుగులోకి రావడం. విద్యను అందించాల్సిన వయస్సులో ఉన్న పిల్లలు ఇంతటి దారుణానికి పాల్పడటం వెనుక ఉన్న కారణాలను మనం లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితికి పిల్లలను మాత్రమే నిందించడం సరైనదికాదు. పిల్లల ప్రవర్తనపై కుటుంబవాతావరణం, తల్లిదండ్రుల పెంపకం, పాఠశాల వాతావరణం, స్నేహితుల ప్రభావం, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక పరిస్థితులు, విద్యా పోటీ, మానసిక ఒత్తిడి వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా సెల్‌ఫోన్ పిల్లల జీవితంలో అవసరమైన సాధనంగా ఉండాల్సింది పోయి, కొన్నిసార్లు వారి జీవితంలో ప్రధానమైన వస్తువుగా మారుతోంది. పిల్లలకు ఫోన్ ఇవ్వకూడదని తల్లిదండ్రులు నిర్ణయించడంతప్పు కాదు, కానీ ఎందుకు ఇవ్వడం లేదో వారికి అర్థమయ్యేలా చెప్పడం ముఖ్యం. అదే సమయంలో పిల్లలు కోరిన ప్రతి దాన్ని కొనివ్వడం ప్రేమకు నిదర్శనం కాదని తల్లిదండ్రులు గుర్తించాలి. పిల్లల ప్రతి కోరిక తీర్చడం కంటే అవసరమైనది ఏది, అవసరం లేనిది ఏది అనే విషయాన్ని వారికి చిన్నప్పటి నుంచే నేర్పాలి. జీవితంలో ప్రతిదీ మనకు అనుకూలంగా జరగదని, నిరాశను కూడా ఎదుర్కోవాలని, తిరస్కారాన్ని కూడా స్వీకరించాలని పిల్లలకు తెలియాలి. మరో వైపు తల్లిదండ్రుల ఆశలు పిల్లలపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్నాయి. ప్రతి తల్లిదండ్రి తన బిడ్డ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకోవడం సహజమే. అయితే తమ బిడ్డ తప్పనిసరిగా డాక్టర్ కావాలి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలి, ఐఏఎస్ కావాలి అనే కోరికలను పిల్లల ఆసక్తి, సామర్థ్యాలతో సంబంధం లేకుండా వారిపై రుద్దడం సరికాదు. పిల్లలప్రతిభను, అభిరుచిని, మానసిక స్థితిని గుర్తించి వారికి తగిన మార్గాన్ని చూపాలి. తల్లిదండ్రుల కలలకు విలువ ఉన్నట్లే పిల్లల కలలకు కూడా విలువ ఉంది. ప్రతి విద్యార్థి ఒకే విధంగా ఆలోచించడు, ప్రతి ఒక్కరిలో ఒకే రకమైన ప్రతిభ ఉండదు. కొందరికి చదువుపై ఆసక్తి ఉంటే మరికొందరికి క్రీడలు, కళలు, సంగీతం, సాంకేతిక రంగాలు లేదా ఇతర వృత్తులపై ఆసక్తి ఉండవచ్చు. పిల్లల భవిష్యత్తును నిర్ణయించే ముందు వారి మనసును అర్థంచేసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. మార్కులు జీవితానికి కొలమానం కావు. పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన విద్యార్థి జీవితంలో విఫలమైన వ్యక్తికాదు. అలాగే ఎక్కువ మార్కులు సాధించినంత మాత్రాన జీవితంలో విజయం సాధించినట్టు కాదు.



విద్య అసలు లక్ష్యం కేవలం ఉద్యోగం సంపాదించడానికి అవసరమైన మార్కులు ఇవ్వడం కాదు, మంచి ఆలోచన, మంచి ప్రవర్తన, బాధ్యత, క్రమశిక్షణ, మానవత్వం, సమస్య లను ఎదుర్కొనే ధైర్యం వంటి విలువలను పెంపొందించ డం కూడా విద్యలో భాగమే. పిల్లలపై చదువు పేరుతో అంతులేని ఒత్తిడి పెంచితే వారు ఆ ఒత్తిడిని తట్టుకోలేక తప్పు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు పిల్లల మార్కుల గురించి అడిగినంతగా వారి మనసు గురించి కూడా అడగాలి. పాఠశాలలో ఏం జరుగు తోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి, స్నేహితు లతో ఎలా ఉంటున్నారు, ఏ విషయాలు వారిని బాధిస్తు న్నాయి అనే విషయాలను తెలుసుకునేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలి. ఇక పాఠశాలల్లో క్రమశిక్షణ విషయంలో కూడా సమతుల్యత అవసరం. ఉపాధ్యాయుడు విద్యార్థిని కొట్టకూడదు, తిట్టకూడదు, అవమానించకూడదు. పిల్లల హక్కులను గౌరవించడం అత్యవసరం. అయితే శారీరక శిక్షను నిషేధించడం అంటే పాఠశాలలో క్రమశిక్షణ అవసరం లేదని కాదు. విద్యార్థులను భయపెట్టి క్రమశిక్షణలో పెట్టడం ఒక పద్ధతి అయితే, వారికి బాధ్యతను అర్థం చేయించి క్రమశిక్షణను అలవాటు చేయడం మరొక మంచి పద్ధతి. పాఠశాలలో స్పష్టమైన నియమాలు ఉండాలి, వాటిని విద్యార్థులకు ముందుగానే తెలియజేయాలి. తప్పు చేసినప్పుడు తగిన విధంగా కౌన్సెలింగ్ చేయాలి. అవసరమైతే తల్లిదండ్రులను పిలిపించి సమస్యను పరిష్కరించాలి. ఉపాధ్యాయులకు కూడా విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకునే విధంగా శిక్షణ అవసరం. అదే సమయంలో విద్యార్థులకు తమకు హక్కులు ఉన్నట్లే బాధ్యతలు కూడా ఉన్నాయని స్పష్టంగా చెప్పాలి. ఉపాధ్యాయుడిని ప్రశ్నించడం తప్పుకాదు, కానీ అవమానించడం తప్పు. తమ అభిప్రాయాన్ని చెప్పడం విద్యార్థి హక్కే అయినా, ఉపాధ్యాయుడిపై దాడి చేయడం, బెదిరించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం మాత్రం ఏ పరిస్థితిలోనూ సమర్థించలేం. ఉపాధ్యాయుడి గౌరవాన్ని కాపాడటం కూడా విద్యావ్యవస్థ బాధ్యతే. ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడు భయంతో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్ప డితే అది విద్యావ్యవస్థకు ప్రమాదకరం. అదే సమయంలో విద్యార్థి భయంతో కాకుండా బాధ్యతతో క్రమశిక్షణ పాటించే వాతావరణాన్ని పాఠశాలలు కల్పించాలి. తల్లిదండ్రుల పెంపకంలో కూడా సమతుల్యత అత్యవసరం. పిల్లల ప్రతి సమస్యను తల్లిదండ్రులే పరిష్కరించడంవల్ల వారు స్వయంగా సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. పిల్లలకు చిన్నప్పటి నుంచే బాధ్యతలుఅప్పగించాలి, శ్రమ విలువ తెలియజేయాలి, డబ్బు విలువ నేర్పాలి, సమ యం విలువ అర్థంచేయాలి. ముఖ్యంగా ఓటమిని అంగీకరించడం, తప్పును ఒప్పుకోవడం, క్షమాపణ చెప్పడం, తిరిగి ప్రయత్నించడం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పాలి. పిల్లలను ప్రేమించడం అంటే వారుఅడిగిన ప్రతిదీ ఇవ్వడంకాదు, వారు సరైన మార్గంలో నడిచేలా చేయడమే నిజమైనప్రేమ. మానసిక ఒత్తిడి విషయంలో కుటుంబం, పాఠశాల రెండూ అప్రమత్తంగా ఉండాలి. పిల్లలప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. ఎప్పుడూ ఒంటరిగా ఉండటం, చదువుపై ఆసక్తి తగ్గడం, చిరాకుపెరగడం, నిరాశగా కనిపించడం వంటి మార్పులను పెద్దలు గమనిం చాలి. సమస్యను చిన్నదిగా భావించి పిల్లలను మందలిం చడం కంటే, ముందుగా వారి మాట వినాలి. తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉన్నప్పుడు నిపుణుల సహాయం తీసుకో వడంలో ఎలాంటి సంకోచం ఉండకూడదు. ప్రేమకు వివే కం, స్వేచ్ఛకు బాధ్యత, విద్యకు విలువలు, క్రమశిక్షణకు మానవత్వం








# హిమానీనద విస్ఫోటన ముప్పు

**47 సరస్సులు ప్రమాదకరం, నేపాల్‌లో 21, టిబెట్‌లో 25 శాస్త్రీయంగా ఐసిఐఎంఒడి గుర్తింపు, జనావాసాలు, జలవిద్యుత్ ఆస్తులు, మౌలిక సదుపాయాలకు ఎప్పటికైనా నష్టమే**

**కాఠ్మండు, ఆగస్టు 27:** అంతర్జాతీయ సమీకృత పర్వత అభివృద్ధి కేంద్రం (ఐసిఐఎంఒడి), నేపాల్ ప్రభుత్వం జరిపిన శాస్త్రీయ అంచనాల ప్రకారం, ప్రధాన హిమాలయ నదీ మార్గాలలో 47 ప్రమాదకరమైన హిమానీనద సరస్సు (జిఎల్ఒఎఫ్)లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సరస్సులు హిమానీనద విస్ఫోటన వరదలను ప్రేరేపించగలవు, దీనివల్ల దిగువ ప్రాంతాలలోని ప్రజలకు, కీలకమైన మౌలిక సదుపాయాలకు ముప్పువాటిల్లుతుంది. గుర్తించిన సరస్సులలో 21నేపాల్‌లో ఉండగా, 25 టిబెట్‌లోని సరిహద్దు సరస్సులు. ఇవి దక్షిణంగా నేపాల్‌లోకి ప్రవహించే నదుల ఎగువ ప్రాంతాలకు సమీపంలో ఉన్నాయి. విపత్తు నిర్వహణ అధి కారులు, యుఎన్‌డిపి, వేగంగా విస్తరిస్తున్న అనేక మోరైన్-ఆనకట్టసరస్సులను గుర్తించాయి. వీటిలో లోయర్ బరున్, తులగి, లుమ్డింగ్ త్సో, హోంగు 2, త్సోరోల్పా, ఇంజాత్సో వంటివి ఉన్నాయి. వీటికి తక్షణ ప్రమాద నివారణ చర్యలు అవసరమని పేర్కొన్నాయి. కోసి, బాగమతి బేసిన్‌లలోని ప్రమాదకర జిల్లాలలో అత్యధిక ప్రమాదం కేంద్రీకృతమై ఉంది. ఇక్కడే 85శాతం కంటే ఎక్కువ ప్రాంతీయ ప్రమాదం కేంద్రీకృతమై ఉంది. సోలుఖుంబు, సంఖువాసభ, దోలఖా, సింధుపాల్‌చోక్ జిల్లాలతో పాటు, రామెఛాప్, క్రవేపలాంచోక్, రసువా దిగువ ప్రాంతాలు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న జిల్లాలలో ఉన్నాయి. పశ్చిమ, సుదూర పశ్చిమ నేపాల్ కూడా గండకి, కర్నాలి నదీ పరివాహక ప్రాంతాలలో ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. మనంగ్, లామ్‌జుంగ్, గోర్ఖా, ముస్తాంగ్, మ్యాగ్డి, హుమ్లా ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్న నదీ మార్గాల వెంబడి ఉన్నాయి. దీనివల్ల, హిమానీనద సరస్సులు ఉప్పొంగే ప్రమాదం నుండి స్థానిక ప్రజలు, జలవిద్యుత్ మౌలిక సదుపాయాలు ప్రమాదంలో పడవచ్చు. ప్రమాదకరమైనవిగా మారగల 47 హిమానీనద సరస్సులను గుర్తించడం అనేది, నేపాల్‌లోని బలహీనమైన హిమాలయ సమాజాలను, మౌలిక సదుపాయాలను రక్షించడానికి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, సరస్సుల నీటిమట్టాన్ని తగ్గించే చర్యలు, సరిహద్దుల వెంబడి

# భూకంపం కాదు..మంచుకొండే విరిగిపడింది

## యుఎస్ జియోలాజికల్ సర్వే

**కాట్మాండు, ఆగస్టు 27:** నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలకు కారణం ఏమిటన్న దానిపై అమెరికా జియోలాజికల్ సర్వే ఓ ప్రకటన చేసింది. టిబెట్ వైపు ఉన్న హిమాలయ పర్వతంలోని మంచుకొండ విరిగిపడడం వల్ల.. శిథిలాలు, బురదతో కూడిన వరద విలయం వచ్చినట్లు పేర్కొన్నది. ముందుగా అంచనా వేసినట్లు భూకంపం కాదు అని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మంచుపర్వతం బద్దలు కావడం, దాంతో బురద నీరు మహోగ్రంగా పోటెత్తిందని ఆ ప్రవాహం దిగువ ప్రాంతాలను ముంచెత్తినట్లు ఆ సంస్థ తెలిపింది. బుధవారం టిబెట్‌లో 4.4 తీవ్రతతో భూకంపం రావడం వల్ల.. జల విలయం సంభవించినట్లు తొలుత యుఎస్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. కానీ మరింత విశ్లేషణ తర్వాత తమ ప్రకటనలో మార్పు చేశారు. సమీపంలో ఉన్న సెసిమిక్ స్టేషన్లు, సెసిమిక్ వేవ్స్, శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తాజా అంచనా వేసినట్లు పేర్కొన్నారు. మంచు శిఖరం కుప్పకూలడంతో భీకర స్థాయిలో బురద పోటెత్తినట్లు గుర్తించారు. భూకంపం ఏమీ సంభవించలేదని యుఎస్జీఎస్ తాజాగా పేర్కొన్నది. నేపాలీ అధికారులు కూడా ఇదే తరహా వివరణ ఇచ్చారు. హిమాలయ శిఖరంపై ఉన్న మంచు ఫలకం కుప్పకూలిందని, ఆ భారీ శిథిలాలతో రాళ్లు కూడా కొట్టుకువచ్చాయని నేపాలీ అధికారులు చెప్పారు. ప్లానెట్ ల్యాబ్స్‌కు చెందిన శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా కూడా ఓ అంచనా వేశారు. రసువా-రసువాగాదీ బోర్డర్ క్రాసింగ్‌కు ఈశాన్య ప్రాంతంలో సుమారు 20 కి.మీ. దూరంలో మంచుపర్వతంపై కొండచరియలు విరిగిపడ్డాయని నేపాలీ అధికారులు పేర్కొన్నారు. అయితే బోటెకోశికి ఉప నది అయిన లిండే నదిలో ఆ కొండచరియల వల్ల డ్యామేజ్ అయ్యిందని, అక్కడనుంచి బురద వరద తిమూరు నుంచి త్రిశూలి నదిలోకి ప్రవేశించినట్లు చెబుతున్నారు. నదీవ్యవస్థలోకి బురద ప్రవేశించడం వల్ల ఆకస్మిక వరదలు సంభవించినట్లు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటేన్ డెవలప్‌మెంట్ పేర్కొన్నది. అయితే త్రిశూలీ నది మార్గంలో ఎక్కడైనా తాత్కాలికంగా బ్లాకేజీలు ఏర్పడ్డాయా లేదా అన్న అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా బ్లాకేజీ ఉంటే, దాని వల్ల సెకండ్ ఫ్లడింగ్ ఏర్పడే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. మంచుపర్వతంపై ఉన్న సరస్సు ఆకస్మికంగా ఖాళీ అయ్యిందా లేక నది మార్గంలో బ్లాకేజీల వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయా అన్న కోణంలో అధ్యయనం చేస్తున్నారు.

# నేపాల్‌లో వరద బీభత్సం.. 332కి చేరిన మృతుల సంఖ్య

**ఖాట్మండు, ఆగస్టు 27:** నేపాల్‌లో ఆకస్మిక వరదల కారణంగా సంభవించిన మృతుల సంఖ్య 332కి చేరింది. మరో 1,400 మంది వరకు గల్లంతైనట్లు సమాచారం. కొండచరియలు విరిగిపడటంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోవడంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకోవడం కష్టంగా మారింది. గల్లంతైన వారిలో 300 మంది భారతీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం భోటే కోశి, త్రిశూలీ నదులకు వచ్చిన ఆకస్మిక వరదలు రసువా, నువాకోట్, ధాదింగ్, గోర్ఖా జిల్లాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ప్రభావిత ప్రాంతాల్లో ట్రెక్కింగ్, టూరిజం సంస్థల నుంచి అందిన ప్రాథమిక వివరాల ప్రకారం 644 మంది ప్రయాణికులు గల్లంతైనట్లు గుర్తించామని నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది. వీరిలో 127 మంది నేపాలీలు ఉన్నారు. ఈ వివరాలను ట్రావెల్ ఏజెన్సీలు, గైడ్లు, స్థానిక అధికారులు, భద్రతా సంస్థల సహకారంతో ధ్రువీకరిస్తున్నట్లు తెలిపింది. బాధితులకు వైద్య సేవలు, తాత్కాలిక ఆశ్రయాలు, ఆహారం, తాగు నీరు, మందులను అందిస్తున్నారు. నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయ వర్గాల ప్రకారం 28 దేశాలకు చెందిన 500మంది గల్లంతైనట్లు సమాచారం అందింది. అయితే సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లు కొన సాగుతున్నందున ఈ సంఖ్యలు ఇంకా ధ్రువీకరణకు లోబడి ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, భారత ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలెన్‌షాతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసు కుంటున్నారు. 40కిపైగా ప్రైవేట్ హెలికాప్టర్ విమానాలువరద బాధిత ప్రాంతాలకు సహాయక సామగ్రిని తరలించేందుకు గురువారం కాఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాయి.

**నేపాల్‌కు భారత్ భారీగా సహాయం**

వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ మానవతా సాయాన్ని మరింత విస్తరించింది. 37.5 టన్నుల మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలు సామగ్రి, మందులు, ఆహార ప్యాకెట్లతో రెండో విమానాన్ని పంపినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది.

సహాయం కోరే భారతీయుల కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులోకి తెచ్చింది: +977 985 131 6807, +977 970 910 7500, +977 981 032 6117. ఈ నంబర్లను వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది.

# మానస సరోవర్ యాత్ర నిలిపివేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** నేపాల్, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో సంభవించిన భారీ ఫ్లాష్ ఫ్లడ్స్ ప్రభావం కైలాస మానస సరోవర్ యాత్రపై పడింది. నేపాల్ మీదుగా కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లేందుకు భక్తుల బ్యాచ్‌లను ఇప్పటికే షెడ్యూల్ చేశారు. ముఖ్యంగా ఖాట్మాండు-రసువగఢీ-కీరుంగ్ మార్గం మీదుగా మానస సరోవరం చేరుకునేందుకు పలువురు యాత్రికులు బుకింగ్ చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా పదుల సంఖ్యలో భక్తులు ఈ యాత్రకు బుక్ చేసుకున్నట్లు సమాచారం. అయితే రసువగఢీ ప్రాంతంలో భారీగా వరదలు రావడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. దీంతో రేపటి నుంచి ఖాట్మాండు నుంచి ప్రారంభం కావాల్సిన యాత్రను నిలిపివేసినట్లు సమాచారం. ఇప్పటికే సెప్టెంబర్ 23వ తేదీకి యాత్ర బుక్ చేసుకున్న భక్తులకు పరిస్థితిని సమీక్షించిన తర్వాత త్వరలో పూర్తి సమాచారం అందిస్తామని అధికారులు, సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు సమాచారం.

# 21 మంది భారతీయులను రక్షించిన సహాయక బృందాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 27:** నేపాల్‌లో భోటెకోషి నది విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు, 21 మందిని రక్షినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. కైలాస మానస సరోవరన్ యాత్రకు వెళ్లిన యాత్రికులు, త్రిశూలి1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు, వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు గల్లంతైన వారి జాబితాలో ఉన్నారు. వీరిని గుర్తించేందుకు భారత ప్రభుత్వం నేపాల్ అధికారులతో కలిసి ప్రయత్నిస్తోందని చెప్పారు. విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ త్రిశూలి1 పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయులతో సంబంధాలు తెగిపోయినట్లు వెల్లడించారు. కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన తమిళనాడుకు చెందిన రెండు బృందాల్లోని 37 మంది, 49 మంది భారతీయుల ఆచూకీ కూడా అందుబాటులో లేదు. వీరు సమ్రాట్ ట్రావెల్స్, ఫ్లై ఎవరెస్ట్ ట్రావెల్స్ ద్వారా వేర్వేరుగా కైలాస యాత్రకు వెళ్లిరు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మరో 32 మంది భారతీయులు విపత్తు సంభవించిన రుసువా జిల్లాలోని టిమురే ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం. రిచా టూర్స్ ద్వారా వెళ్లిన వివిధ రాష్ట్రాలకు చెందిన 61 మంది, కేరళకు చెందిన 33 మంది భారతీయులు ఆచూకీ కూడా ప్రస్తుతం దొరకలేదు. వీరందరని కనుక్కోలేకపోతున్నామని, వారంతా గల్లంతయ్యారని అర్థం కాదని విదేశాంగశాఖ చెప్పింది. మరోవైపు, తమిళనాడుకు చెందిన 21మంది భారతీయులను సురక్షితంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది.



## ఊహించని ప్రకృతి విపత్తు
## భారత్‌కు నేపాల్ ప్రధాని బాలేన్‌షా కృతజ్ఞతలు

**ఖాట్మండు, ఆగస్టు 27:** టిబెట్ సరిహద్దు ప్రాంతంలో ఊహించని విధంగా వచ్చిన ఆకస్మిక వరదల వల్ల నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. ఈ దారుణ విపత్తుపై నేపాల్ ప్రధాని బాలేంద్ర బాలేన్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది దేశం ఎన్నడూ చూడని రీతిలో సంభవించిన ఘోర విపత్తు అని ఆయన అభివర్ణించారు. బాధితుల రక్షణ, సహాయక చర్యల కోసం నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీసు బలగాలు, విపత్తు నిర్వహణ బృందాలు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాయని వెల్లడించారు. ఇప్పటికే రసువా జిల్లాలోని తిమురే ప్రాంతం నుంచి 21 మంది భారతీయులతో సహా 116 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. భారత ప్రధాని మోడీ నేరుగా ఫోన్ చేసి పరామర్శించి, 10 టన్నుల అత్యవసర సహాయక సామాగ్రిని పంపించారని, వారికి ప్రధాని షా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులెవరూ అధైర్యపడవద్దని, అందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 80మంది ఇషా ఫౌండేషన్ యాత్రికులు గల్లంతు



**ఖాట్మండు, ఆగస్టు 27:** నేపాల్ చైనా (టిబెట్) సరిహద్దు ప్రాంతంలో భారీ వరదలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ వరదల ప్రభావంతో కైలాష్ మానసరోవర్ యాత్రకు వెళ్లిన ఇషా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు గిరాంగ్ ప్రాంతంలో చిక్కుకుపోయినట్లు సమాచారం. యాత్రికులు తిరిగి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇషా ఫౌండేషన్ నిర్వహించిన కైలాష్ మానసరోవర్ యాత్రలో భాగంగా యాత్రికులు టిబెట్‌లోని గిరాంగ్ ప్రాంతానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో చైనా ఇమ్మిగ్రేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్న సమయంలో అకస్మాత్తుగా భారీ వరద సంభవించింది. వరద ఉధృతికి ఇమ్మిగ్రేషన్ కేంద్రంతో పాటు గిరాంగ్ పట్టణంలోని చాలా ప్రాంతాలు నీట మునిగినట్లు సమాచారం. దీంతో అక్కడ ఉన్న యాత్రికులతో సంబంధాలు తెగిపోయాయి. 80 మంది భక్తుల పరిస్థితిపై కొంతకాలం స్పష్టమైన సమాచారం అందకపోవడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ పరిస్థితిపై ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు స్పందించారు. యాత్రికుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు తాను స్వయంగా గిరాంగ్ ప్రాంతానికి చేరుకున్నట్లు తెలిపారు. సహాయక, రెస్క్యూ చర్యల్లో అధికారులతో కలిసి పనిచేస్తున్నామని సద్గురు పేర్కొన్నారు. ఇషా ఫౌండేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది మొత్తం 21 బృందాలు కైలాష్ యాత్రకు వెళ్లాయి. వారిలో 495 మంది సురక్షితంగా తిరిగి వచ్చారు. ప్రస్తుతం 743 మంది టిబెట్‌లో, 148 మంది నేపాల్‌లో ఉన్నట్లు సమాచారం. మరో 77 మంది యాత్రికులు ఇమ్మిగ్రేషన్ కేంద్రాల వద్ద చిక్కుకుపోయినట్లు లేదా వారితో సంబంధాలు లేకుండా పోయినట్లు ఫౌండేషన్ తెలిపింది. అదనంగా ముగ్గురు వాలంటీర్లు నేపాల్‌లోని తిమురే ప్రాంతంలో ఉన్నట్లు వెల్లడించింది. వరద ప్రభావిత ప్రాంతంలో ఉన్న సద్గురుయాత్రికుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో బాధితులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆందోళనను తాను అర్థం చేసుకుంటున్నానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమైన ప్రతి సహాయక చర్యను చేపట్టేలా తాను స్వయంగా అక్కడ ఉన్నానని చెప్పారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ యాత్రికులకు సహాయం అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భారీ వరదల కారణంగా సరిహద్దు ప్రాంతాల్లో రాకపోకలు, సమాచార వ్యవస్థలకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో రెస్క్యూ చర్యలు సవాలుగా మారాయి.

# ముంచుకొస్తున్న మరో ముప్పు

## బారియర్ సరస్సు 72 గంటల్లో పొంగిపొర్లుతుందని చైనా హెచ్చరిక

**బీజింగ్, ఆగస్టు 27:** నేపాల్ టిబెట్ సరిహద్దుల్లో మరో ముప్పు పొంచి ఉందని చైనా హెచ్చరించింది. బ్యారియర్ సరస్సు 72 గంటల్లో పొంగిపొర్లే ప్రమాదం ఉందని అప్రమత్తం చేసింది. మంచుచరియలు విరిగిపడటంతో నేపాల్‌లో ఆకస్మిక వరదలు సంభవించి, ఇప్పటి వరకూ 350 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 1,600 ఈ ఘటనలో గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో ఎగువన మరిన్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని బీజింగ్ మరో హెచ్చరికను జారీ చేశారు. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ నేపాల్‌వైపున దాదాపు 100మంది చైనా పౌరులు గల్లంతైనట్లు తెలిపారు. నేపాల్‌లోని ఛోచెన్ ఖోలా, పురేపు త్సాంగ్పో నదుల సంగమం వద్ద ఏర్పడిన కృత్రిమ సరస్సు వచ్చే మూడు రోజుల్లో బద్దలయ్యే ప్రమాదం ఉందని చైనా జలవనరుల మంత్రిత్వ శాఖ తెలిపింది. గురువారం ఉదయానికి ఈ సరస్సులో ఇప్పటికే దాదాపు 20 లక్షల క్యూబిక్ మీటర్ల వరద నీరు చేరిందని, రాబోయే మూడు రోజుల్లో మరో 30 లక్షల క్యూబిక్ మీటర్లకుపైగా ప్రవేశించవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో ఈ సరస్సుకు దిగువ ప్రాంతాలకు వరద ముప్పు ఉన్నట్టు చైనా మీడియా తెలిపింది. ఈ నేపథ్యంలో నదులు, తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచనలు చేసింది. మరోవైపు, టిబెట్‌లోని హిమానీనదం (గ్లేసియర్) బద్దలై ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ ప్రాణనష్టం సంభవించింది. నేపాల్ పోలీస్ వర్గాల ప్రకారం కనీసం 3వేల మంది మరణించగా, 1,600 మంది గల్లంతయ్యారు. గల్లంతైన విదేశీయులలో అత్యధికంగా భారతదేశానికి చెందిన వారే ఉన్నారు. కైలాస మానససరోవర యాత్రకు వెళ్లిన వారు సహా 288 మంది భారతీయ పౌరులు గల్లంతైనట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అలాగే, 65 మంది అమెరికన్లు, 51 మంది మలేషియా పౌరులు, 53 మంది ఉక్రెయిన్ పౌరులు, 35 మంది ఆస్ట్రేలియా, 33 మంది బ్రిటన్ పౌరులు కూడా గల్లంతయ్యారు. టిబెట్‌లోని గైరోంగ్ కౌంటీలో ముగ్గురు.. 260 మంది విదేశీయులు సహా 558 మంది గల్లంతయ్యారు. దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నప్పటికీ, చైనా, నేపాల్ సైన్యం రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

# సంక్షిప్త వార్తలు

## మళ్లీ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకే పట్టం

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో ఎన్డీయేకే మళ్లీ ప్రజలు పట్టడం ఖాయం అన్న కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జనవరిలో నిర్వహించిన గత సర్వేలో ఎన్డీయేకు 352 సీట్లు వస్తాయని అంచనా వేయగా, తాజా సర్వేలో 26 సీట్లు తగ్గాయి. తాజా సర్వేలో ఇండియా కూటమికి 185 సీట్లు వస్తాయని అంచనా వేయగా జనవరి 2026 ఎంఒఎన్ఎస్ సర్వేలో ఈ సంఖ్య 182గా ఉంది. ఓట్ షేర్ ప్రకారం చూస్తే బీజేపీకి 39శాతం, కాంగ్రెస్‌కు 21 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. జూలై 1 నుంచి ఆగస్టు 25 మధ్య 25,184 మంది నుంచి ప్రత్యక్షంగా అభిప్రాయాలను సేకరించారు.

## కుప్పకూలిన శిక్షణ విమానం: ఇద్దరు మృతి

**కాన్పూర్, ఆగస్టు 27:** నగరానికి సమీపంలో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. గంగా నది బ్యారేజీ పరిసరాల్లోని ఓ పొలంలో గార్గ్ ఏవియేషన్ అనే కాన్పూర్ ఆధారిత శిక్షణ సంస్థకు చెందిన ప్రైవేట్ శిక్షణ విమానం కుప్పకూలిపోయింది. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్న పైలట్, కోపైలట్ ఇద్దరూ మృతి చెందినట్లు పోలీసులు ధృవీకరించారు.

## మణిపూర్‌లో ఉగ్రదాడి: నలుగురు మృతి

**ఇంపాల్, ఆగస్టు 27:** నిరంతరం హింసతో ఆందోళనకరంగా ఉండే మణిపూర్‌లో మరోసారి హింసాత్మక ఘటన జరిగింది. ఒక వాహనంపై ఉగ్రవాదులు దాడిచేసి, నలుగురిని హతమార్చారు. మరొకరు గల్లంతయ్యారు. ఈ ఘటన మణిపూర్‌లోని కాంగ్‌గోక్పి జిల్లాలో, మకుయి అషాంగ్‌త బాంబా నాగా ప్రాంతాల మధ్య గురువారం జరిగింది. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాయి. నలుగురి మృతదేహాల్ని సేనాపతి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కనిపించకుండా పోయిన ఒక్కరి కోసం, ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## లాటరీలు షురూ చేస్తున్న హిమాచల్ ప్రభుత్వం

**సిమ్లా,ఆగస్టు 27:** రాష్ట్రంలో లాటరీలు ప్రవేశపెట్టేందుకు హిమాచల్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా ఏడాదికి కనీసం రూ.50కోట్ల ఆదాయమైనా వస్తుందని భావిస్తోంది. లాటరీల ప్రక్రియ నిర్వహించేందుకు అర్హత కలిగిన సంస్థల నుంచి హిమాచల్ ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఇతర రాష్ట్రాలు ఇప్పటికే లాటరీల ద్వారా భారీ ఆదాయం పొందుతున్నాయి. దేశంలో లాటరీలకు అనేక రాష్ట్రాలువ్యతిరేకం. 28 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలు మాత్రమే లాటరీలకుఅనుమతిస్తున్నాయి. పంజాబ్ ఏటా రూ.235కోట్ల ఆదాయాన్ని పొందుతుంటే, కేరళ ఏకంగా రూ.13,582 కోట్లు ఆర్జిస్తోంది.

## పార్ట్‌టైమ్ మోడల్ ముస్కాన్ దారుణ హత్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దేశ రాజధాని ఢిల్లీలో 21 ఏళ్ల యువతి, పార్ట్ టైమ్ మోడల్ అయిన ముస్కాన్‌ను గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంట్లోనే దారుణంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. పశ్చిమ ఢిల్లీలోని తిలక్ నగర్ పరిధిలో ఉన్న న్యూమహావీర్ నగర్‌లో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఈ హత్య వెనుక ముస్కాన్ వెళ్లే జిమ్‌లో ట్రైనర్‌గా పని చేస్తున్న ఇమ్రాన్ అనే వ్యక్తి ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

## వివేకానంద కేంద్ర చైర్మన్ బాలకృష్ణన్ కన్నుమూత

**ఇటానగర్, ఆగస్టు 27:** వివేకానంద కేంద్రఅధ్యక్షుడు, కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ చైర్మన్ ఏ.బాలకృష్ణన్(88) గురువారం కన్నుమూశారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో మారుమూల ప్రాంతాలకు విద్యను విస్తరించడంలో ఆయనచేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోనున్నాయి. 1938 మే3న జన్మించిన బాలకృష్ణన్ తొలుత భారత వైమానిక దళంలో పని చేశారు. ఏకనాథ్ రాణడేతో పరిచయం ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది.

# మంచుకరిగితే రెండుదేశాలకు ప్రమాదమే

## నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్


**ఖాట్మండు, ఆగస్టు 27:** హిమాలయాల్లో మంచు కరిగితే అది నేరుగా సముద్ర మట్టాల పెరుగుదలకే దారితీస్తుందని నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ వ్యాఖ్యానించారు. హిమాలయ పర్వత శ్రేణులు ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం భారత్, నేపాల్‌తో పాటు చైనా, భూటాన్‌లకు కూడా ఉమ్మడి ముప్పు అని ఆయన హెచ్చరించారు. ఖాట్మండులో గురువారం నిర్వహించిన వరల్డ్ అన్విక్షా సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. బుధవారం నేపాల్‌చైనా సరిహద్దులో ఆకస్మిక వరదలు సంభవించి దిగువ ప్రాంతాలు జలమయమైన ఉదంతాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. హిమాలయాల్లో మంచు కరుగుతున్న తీరుకు ఈ వరదలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత వరదల ప్రభావం భారత సరిహద్దు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్‌లపై తక్కువగా ఉన్నప్పటికీ, గతంలో ఇటువంటి ఘటనలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని, భవిష్యత్తులోనూ ఇటువంటి ముప్పు పొంచి ఉందని ఆయన గుర్తుచేశారు. భారత్, నేపాల్ దేశాల మధ్య రోటీబేటీ, సీతారామ్ వంటి చారిత్రక, సాంస్కృతిక బంధాలే కాకుండా, పర్యావరణ కోణంలోనూ ద్వైపాక్షిక సంబంధాలను పునర్నిర్వచించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. హిమాలయాల్లోని మంచినీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 200 కోట్ల మంది ప్రజలు భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని, ఇది యావత్ మానవ నాగరికతకే పెను ముప్పుగా పరిణమించవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# మూడువారాల్లోనే 60 మంది నవజాత శిశువుల మృతి

**మాల్డా, ఆగస్టు 27:** పశ్చిమబెంగాల్‌లోని మాల్డా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (ఎంఎంసీహెచ్)లో ఆగస్టు తొలి మూడు వారాల్లో 60 మంది చిన్నారులు మృతి చెందడంతో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. వీరిలో ఒక్క రోజే 10 మంది చిన్నారులు మృతి చెందడం ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనపై ఆరోగ్య శాఖ ఎంఎంసీహెచ్ పనితీరును సమీక్షించడంతో పాటు, మృతిచెందిన చిన్నారులకు తొలుత చికిత్స అందించిన ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, బ్లాక్ స్థాయి ఆరోగ్య కేంద్రాలనూ పరిశీలిస్తోంది. తీవ్ర అనారోగ్యంతో ఉన్న చిన్నారులను ఆయా కేంద్రాల నుంచి ఎంఎంసీహెచ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఒక్క రోజే మృతి చెందిన 10 మంది చిన్నారుల్లో ఎనిమిది మంది ఇతర ఆసుపత్రుల్లో జన్మించినవారు కాగా, పరిస్థితి విషమించడంతో వారిని ఎంఎంసీహెచ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరు చిన్నారులు ఎంఎంసీహెచ్‌లోనే జన్మించారు. ప్రాథమిక దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, ప్రాథమిక నివేదికను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. మృతి చెందిన నవజాత శిశువుల్లో శ్వాస సంబంధిత సమస్యలు, కామెర్లు, పుట్టుకతో వచ్చిన గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎంఎంసీహెచ్ సూపరింటెండెంట్ ప్రసేన్‌జిత్ బార్ మరణాలను ధృవీకరించారు. ఆసుపత్రి తరఫున రాష్ట్ర ఆరోగ్య శాఖకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రోజే 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం వాస్తవమేనని, వారిలో ఎనిమిది మందిని అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకురాగా, ఇద్దరు అక్కడే జన్మించారని చెప్పారు. ఆగస్టులో నమోదైన 60 మంది శిశు మరణాల్లో 44 మంది ఇతర ఆసుపత్రుల్లో జన్మించినవారేనని అధికారులు వెల్లడించారు.

# హిమనదం కూలిపోవడం వల్లే నేపాల్‌లో జలప్రళయం

## ఇస్రో, ఎన్ఆర్ఎస్‌ఏ చిత్రాల విశ్లేషణ




**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** నేపాల్‌ను కనీవినీ ఎరుగని జలప్రళయం అతలాకుతలం చేసింది. ఊహించని రీతిలో క్షణాల్లో జలప్రళయం బీభత్సం సృష్టించింది. ఇప్పటి వరకు దాదాపు 332 మంది వరకు ప్రాణాలు కోల్పోగా ఇంకా భారతదేశంతో పాటు చైనా సహా ప్రపంచ దేశాలకు చెందిన వందలాది మంది గల్లంతయ్యారు. ఇక ఈ బీభత్సానికి కారణాలను ఇస్రో విశ్లేషించింది. ఎత్తైన హిమాలయ ప్రాంతంలో హిమనదం (గ్లేసియర్) కూలిపోవడం కారణమై ఉండొచ్చని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రాథమిక విశ్లేషణలో వెల్లడైంది. ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చింది. నేపాల్‌టిబెట్ సరిహద్దుకు సమీపంలోని ప్రాంతంలో హిమనదం కూలిన ఆనవాళ్లతో పాటు ఉప్పొంగిన భోటేకోసి నది, దిగువ ప్రాంతాల్లో భారీ వరదలను ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. ఈ నెల 26న తీసిన ఉపగ్రహ చిత్రాల్లో త్రిశూలి నదికి సమీపంలోని ఎత్తైన పర్వతప్రాంతంలో భారీగా భూభాగ మార్పులు చోటుచేసుకున్నట్లు కనిపించింది. ఈ చిత్రాల్లో హిమనదం ప్రాంతంలో కూలిన ఆనవాళ్లు, నదీ ప్రవాహం విస్తరించడం, దిగువ ప్రాంతాల్లో వరద నీరు భారీగా చేరిన దృశ్యాలు నమోదయ్యాయి. ఈనెల 26న ఉదయం 10.30 గంటల సమయంలో ఇస్రోకు చెందిన రిసోర్సాట్ 2ఏ ఉపగ్రహంలోని సెన్సార్ ఈ చిత్రాలను సేకరించింది. ఈ చిత్రాలను ప్రమాదానికి ముందు తీసిన ఉపగ్రహ చిత్రాలతో పోల్చి పరిశీలించడం ద్వారా భూభాగం, నదీ వ్యవస్థలో వచ్చిన మార్పులను నేషనల్‌రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్‌ఏ గుర్తించింది. ఆగస్టు 26న తీసిన ల్యాండ్‌శాట్9 ఉపగ్రహ చిత్రంలో ఈ ప్రాంతాన్ని జోన్ ఆఫ్ 'గ్లేసియర్ బ్రేకేజ్ అండ్ కొలాప్స్'గా గుర్తించారు. అంతకుముందు 24న తీసిన సెంటినెల్2 ఉపగ్రహ చిత్రంలో ఇదే ప్రాంతం హిమనదంగా కనిపించింది. అయితే ఘటన తర్వాత తీసిన చిత్రాల్లో అదే ప్రాంతం భారీ మంచురాళ్ల కొండచరియలు విరిగిపడిన ప్రాంతంగా కనిపించింది. ప్రభావిత ప్రాంతంలోని కొన్ని భాగాలు మేఘాలతో కప్పబడి ఉండటంతో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా పూర్తి స్థాయి అంచనా వేయడంలో పరిమితులు ఉన్నాయని ఎన్ఆర్ఎస్‌ఏ తెలిపింది. ఈ విశ్లేషణ ప్రాథమికమైనదేనని మరింత సమగ్ర అధ్యయనం అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో, అంతరిక్ష శాఖ స్పష్టం చేశాయి.

28-8Pg6exHMNWJQE:28-8Pg6exHMNWJQE.qxd 8/27/2026 11:44 PM Page 1



# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మున్సిపల్ రేసులో జనసేన, బిజెపి!

● తిరుపతి మేయర్‌పై టిడిపి జనసేన మధ్య పట్టు




**తిరుపతి, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పాగా వేయడానికి అధికార కూటమిలోని జనసేన, బిజెపి పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ స్థానిక రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఒక రాజకీయ యూనిట్‌గా పరిగణిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో పార్టీ ఒక్కో కీలక స్థానంలో పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు కార్పొరేషన్‌తోపాటు కుప్పం, పలమనేరు, నగరి మున్సిపాలిటీలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలో తిరుపతి కార్పొరేషన్, శ్రీకాళహస్తి, పుత్తూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. పుంగనూరు, మదనపల్లె అన్నమయ్య జిల్లాలో కలసిపోయాయి. అయితే ఉమ్మడి జిల్లా రాజకీయ ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని మిత్రపక్షాలు తమ బలాన్ని పెంచుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను అవకాశంగా మలచుకోవాలని భావిస్తున్నారు.

**తిరుపతిపై జనసేన దృష్టి:**

2024 సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్యంగా తిరుపతి అసెంబ్లీ స్థానం నుండి జనసేన అభ్యర్థి శ్రీనివాసులు పోటీ చేసి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. తిరుపతి లోక్‌సభ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన వెలగపల్లి వరప్రసాదరావు ఓటమి చెందారు. ఈ నేపథ్యంలో తిరుపతి కార్పొరేషన్ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీనివాసులు పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా దీనికి మద్దతు ఇస్తున్న నేపథ్యంలో సిఎం, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే జనసేనను ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఆ పార్టీ నాయకులు తిరుపతితో బాటు ఇతర కీలక పట్టణాలపైనా దృష్టి సారిస్తున్నారు. చిత్తూరు కార్పొరేషన్ గానీ మదనపల్లె మున్సిపాలిటీ చైర్మన్ పదవుల్లో ఏదో ఒకటి జనసేనకు కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం. చిత్తూరు జనసేన ఆశావహులు చిత్తూరు మేయర్ పదవికి జనసేన నుంచి పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. గతంలో పట్టణ టిడిపి అధ్యక్షుడిగా పనిచేసి అనంతరం జనసేనలో చేరిన చందు కుమార్ మేయర్ టికెట్‌ను ఆశిస్తున్నారు. జనసేన పిఎసి సభ్యురాలు, న్యాయవాది ఆరణి కవిత, గంగనపల్లి గోపి, తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు కుమారుడు ఆరణి మదన్, ఆయన అన్న కుమారుడు ఆరణి శివ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరే కాకుండా టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా, చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న కాజూర్ బాలాజీకి అవకాశం ఇస్తే సిద్ధంగా ఉన్నారనే సమాచారం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**మదనపల్లెపైనా జనసేన చూపు:**

మదనపల్లెలోనూ జనసేనకు మంచి పట్టు ఉందని భావిస్తున్న ఆ పార్టీ నాయకులు అక్కడి చైర్మన్ పదవిని కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, రాందాస్ చౌదరి తదితరులు టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

**తిరుపతిపై పట్టు వదులుకోని టిడిపి:**

రాజకీయ నేపథ్యంలో తిరుపతి మేయర్ పదవిని వదులుకోవడానికి అధికార టిడిపి నేతలు సిద్ధంగా లేరని సమాచారం. ఈ స్థానాన్ని టిడిపికే కేటాయించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన, బిజెపిలకు ఉమ్మడి జిల్లాలోని మరో కీలక మున్సిపాలిటీని కేటాయిస్తే తమకు అభ్యంతరం లేదని టిడిపి వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. మేయర్ పదవి టిడిపికి ఇచ్చి, డిప్యూటీ మేయర్ పదవిలో జనసేన, బిజెపికి అవకాశం కల్పిస్తే మిత్రపక్షాల మధ్య సమన్వయం సాధ్యమవుతుందని టిడిపి నేతలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

**బిజెపి వ్యూహం ఏమిటో?:**

ఇదిలా ఉంటే తిరుపతి కార్పొరేషన్ మేయర్ పదవి కోసం బిజెపి కూడా పట్టుపట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ విషయంగా చర్చించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ శుక్రవారం తిరుపతి వస్తున్నట్లు సమాచారం. తిరుపతిలో తొలి నుండి ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకలాపాలు బలంగా ఉండటం, బిజెపికి సంప్రదాయ ఓటు బ్యాంకు ఉండటంతో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని బరిలోకి దింపాలని అధిష్ఠానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పేరు కూడా తెరపైకి వస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. న్యాయవాదిగా పేరున్న ఆయన బలిజ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం అదనపు అనుకూల అంశంగా ఆ పార్టీ వర్గాలు పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇక టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి కుమారుడు జి.పృథ్వీరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. మొత్తంగా తిరుపతి మేయర్ పదవి టిడిపి-జనసేన మధ్య ప్రధాన చర్చనీయాంశంగా మారగా బిజెపి కూడా మేయర్, శ్రీకాళహస్తి చైర్మన్ పదవిపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు కార్పొరేషన్, మదనపల్లె మున్సిపాలిటీ వంటి కీలక స్థానాల్లో జనసేనకు అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటికి టిడిపి, జనసేన, బిజెపి మధ్య జరిగే సీట్ల సర్దుబాటుపైనే ఈ ఆశావహుల భవితవ్యం ఆధారపడి ఉండనుంది. తిరుపతి మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందన్న అంశం కూటమి రాజకీయాల్లో ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## గిరిజన విద్యార్థులకు నీట్, ఐఐటి.జెఇఇ శిక్షణ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో వారి ప్రాతినిధ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం జిల్లా మారికవలసలోని రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలైన వినినిగి, ॥గిరినిని లకు సన్నద్ధమయ్యే గిరిజన విద్యార్థులకు ఇక్కడ నాణ్యమైన రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నామని వివరించారు. ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులను దేశంలోని ఐఐటీలు, నిట్లు , ఎయిమ్స్ , ప్రధాన వైద్య కళాశాలలు మరియు ఇతర జాతీయ ప్రాధాన్యత కలిగిన ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం ప్రతిభ ఆధారంగా మొత్తం 600 మంది విద్యార్థులను ఎంపిక చేసిందని, ఇందులో లింగ సమానత్వానికి ప్రాధాన్యతనిస్తూ 300 మంది బాలురు, 300 మంది బాలికలకు సమాన ప్రాతినిధ్యంతో ప్రవేశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఉచిత కోచింగ్‌తో పాటు వసతి, ఆహారం, పౌష్టికాహార డైట్ మరియు ఇతర పరిపాలనా అవసరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం చేపట్టిందని, వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కేంద్రానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్, ఐసీటీ పరికరాలు మరియు మానవ వనరుల కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను ప్రాతిపదికన మంజూరు చేసిందని వివరించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత శాఖల సమన్వయంతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థుల విద్యా పురోగతికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఒక కీలక ముందడుగుగా నిలవడంతో పాటు, భవిష్యత్తులో గిరిజన బిడ్డలను ఉన్నత విద్య మరియు ఉపాధి అవకాశాల్లో ముందుకు నడిపిస్తూ, దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సన్నద్ధం చేసే ఒక ఉత్తమ మోడల్ సంస్థగా అభివృద్ధి చెందనుందని స్పష్టం చేశారు.

# రికార్డుస్థాయిలో అమరావతి ఛాంపియన్‌షిప్

● 2.07 లక్షల మంది క్రీడాకారుల భాగస్వామ్యం

● 29న విజేతలకు బహుమతి ప్రధానం

**తిరుపతి,తిరుపతి (క్రీడ), ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ళపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా తిరుపతి నగరంలో నాలుగురోజులు నిర్వహించిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు రికార్డుస్థాయిలో జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 2.07లక్షల మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ ఛాంపియన్‌షిఫ్ పోటీల్లో విజేతలైన క్రీడా జట్లకు శనివారం(29న) తిరుపతిలో బహుమతులు, మెమొంటోలు ప్రదానం చేయనున్నారు. నాలుగు రోజులపాటు తిరుపతి కేంద్రంగా జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి. 29 క్రీడ ప్రాంగణాల్లో 1200 క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్స్ చైర్మన్ అమినేని రవినాయుడు మీడియాతో మాట్లాడుతూ, అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0కు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించామన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0లో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 7 వేల మంది క్రీడాకారులు భాగస్వామ్యం కాగా, జిల్లాస్థాయి పోటీల్లో 84 వేల మంది ,రాష్ట్రస్థాయి 10 పదివేల మంది క్రీడాకారులు ప్రత్యక్షంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని తెలిపారు. భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రీడా పోటీలు ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదవడం గర్వకాం ˘ణమన్నారు. ఇది శాప్ చరిత్రలోనే ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. -29 క్రీడా ప్రాంగణాల్లో 1,200 మ్యాచ్‌లు: ఆగస్టు 24 నుండి ప్రారంభమైన రాష్ట్రస్థాయి పోటీలను 29 క్రీడా ప్రాంగణాల్లో, రెండు కేటగిరీల్లో అండర్ 17, అండర్ 23 కేటగిరీలలో 12 క్రీడల్లో (కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, హాకీ, బాడ్మింటన్, యోగ, ఆర్చరీ, బాస్కెట్‌బాల్, చెస్, వెయిట్ లిఫ్టింగ్ బాక్సింగ్) నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. మొత్తం 1,200 మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు. అమరావతి ఛాంపియన్‌షిప్ ద్వారా రాష్ట్రంలో క్రీడా వాతావరణం మరింత బలోపేతమైందని, ఆంధ్రప్రదేశ్‌ను 'క్రీడాంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక ముందడుగు అని రవి నాయుడు అన్నారు. శాప్ బోర్డు సభ్యురాలు డబుల్ ఒలింపియన్ ఇ.రజని పాల్గొన్నారు.




# సర్వీస్ ఈనామ్ భూములపై నిషేధం ఎత్తివేయాలి

● అమరావతికి ఇచ్చిన మినహాయింపులు మాకూ ఇవ్వాలి

● లక్ష ఎకరాల భూమి... కోటి మంది భూబాధితుల గోడు పట్టించుకోరా

**జగ్గయ్యపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రైత్వారి పట్టాలిచ్చి సర్వీస్ ఈనామ్ దారులకు సర్వహక్కులు కల్పించిన ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరించటం అన్యాయమని, నేడు ఈ ఈనామ్ భూములను అమ్ముకుంటే చెల్లదని ప్రభుత్వం నిర్దేశించటం దారుణమని సర్వీస్ ఈనామ్ భూబాధితుల సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి కళాశాల సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, గింజుపల్లి రమేష్, గద్దె సుధీర్, సిహెచ్ ప్రసాద్, కళ్యాణం మురళి, అచ్యుతరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల భూమి... కోటి మంది భూ బాధితుల గోడును కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయతగదన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు నేటి సిఎం చంద్రబాబునాయుడు ఈనామ్ భూములపై గల నిషేధాన్ని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 1956లో రైత్వారి పట్టాలిచ్చి సర్వీస్ ఈనామ్ దారులకు సర్వహక్కులను ప్రభుత్వం ఇచ్చిందని చెప్పారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో సిఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన అనాలోచిత నిర్ణయం వలన కోట్లాదిమంది బాధితులుగా మారిపోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనామ్ భూములపై నిషేధం ఎత్తివేసేందుకు ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని మర్చిపోవటం శోచనీయమన్నారు. ఈనామ్ భూముల దేవాదాయశాఖ పరిధిలోకి రావని దేవాలయాల్లో పనిచేసే సేవకులు, పరిచారకులకు సంస్థానాధీశులు, జమిందారీలు, రాజులు బహుమతిగా ఇచ్చినవేనన్నారు. అధికారులు ఈ భూములను దేవాలయ భూములుగా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని తేటతెల్లంచేశారు. ఈసమస్యను ఎందుకు పరిష్కరించటంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే దశలవారీగా ఆందోళనలు చేపడతామని విజయవాడ దర్నాచౌక్‌లో ఆందోళనకు సిద్ధమవుతున్నామని సంఘ నేతలు




మీడియాతో మాట్లాడుతున్న సర్వీస్ ఈనామ్ భూబాధితుల సంఘ ప్రతినిధి రంగాపురం నరసింహారావు.

# తిరుమల సమాచారం

## భక్తులతో కిటకిటలాడుతున్న తిరుమల




**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులరద్దీ అనూహ్యంగా పెరగడంతో కిటకిటలాడుతోంది. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. గురువారం ఉదయానికి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు దూరం శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ రద్దీ కారణంగా ఎలాంటి దర్శన టిక్కెట్లు, టైమ్ స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం దాదాపు 24 గంటల సమయం పడుతోంది. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి సిబ్బంది నిరంతరం తాగునీరు, పాలు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. బుధవారం రాత్రి వరకు 77,568 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం 4.19 కోట్లు లభించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శనం సులభంగా జరిగేలా టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. దర్శనానంతరం లడ్డూలకోసం భక్తులు ఇబ్బందులు తప్పడంలేదు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్, కేరళ హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి సౌమన్ సేన్, పద్మశ్రీ డ్రమ్స్ శివమణి, సినీ నటుడు సప్తగిరి, నంద కిషోర్ రెడ్డి ( ఆస్ట్రాలజీ) ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## నేడు పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణపౌర్ణమి పురస్కరించుకుని తిరుమలలో నేటి రాత్రి శ్రీమలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని మలయప్ప స్వామి గరుడునిపై మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

# పేదరోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు

## స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ జగదీష్

**తిరుపతితిరుపతిహెల్త్,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** పేదరోగులకు మరింత మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష ్యంగా పనితీరు సాగిస్తానని వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సంచాలకులు, ఉపకులపతి(ఎఫ్‌ఏసి) డాక్టర్ జి.జగదీష్ తెలిపారు. గురువారం ఉదయం పాత డైరెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ అలోక్ సచన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకెళ్తామని తెలిపారు. స్విమ్స్ డాక్టర్ల బృందంతో సమన్వయం చేసుకుని పేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష ్యంగా కృషి చేస్తానని తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో బర్డ్ హాస్పిటల్‌తో బాటు స్విమ్స్ ఆస్పత్రిని రాష్ట్రంలోనే ప్రముఖ ఆసుపత్రిగా తీర్చిదిద్ది ఎలాంటి వ్యాధులనైనా నయం చేసేలా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతామన్నారు. తిరుపతికి 50 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా అంబులెన్సుల ద్వారా స్విమ్స్‌కు తీసుకొచ్చి తక్షణం అత్యవసర చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మరో ఆరు నెలల్లో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి రానుందని, ఈ భవనం పై అంతస్థులో ఎయిర్ అంబులెన్సు సౌకర్యం వుంటుందని చెప్పారు. స్విమ్స్‌లో అత్యవసరసేవల విభాగాన్ని మరింత విస్తరింపజేస్తామని, రక్తనిది సేవలను మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, టి.టి.డి. చైర్మన్ బి.ఆర్.నాయుడుకి, ఇఒ ముద్దాడ రవిచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు ఆయన స్విమ్స్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. వేంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



## మంత్రాలయం రాఘవేంద్రస్వామికి టిటిడిశేషవస్త్రం



**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు జిల్లా మంత్రాలయం గురురాఘవేంద్ర స్వామికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పించింది. రాఘవేంద్రస్వామి 355వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా టిటిడి తరపున ఇఒ ముద్దాడ రవిచంద్ర గురువారం శేషవస్త్రం సమర్పించారు. హైందవ సనాతన ధర్మవ్యాప్తికి కృషి చేసిన సద్గురువుల భగవత్ భాగవత సేవల దృష్ట్యా 2006వ సంవత్సరం నుండి రాఘవేంద్రస్వామికి శ్రీవారి శేషవస్త్రాన్ని టిటిడి అందిస్తోంది. ముందుగా మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామికి ఇఒ ముద్దాడ రవిచంద్ర శేషవస్త్రాలను అందజేశారు. అనంతనం సుముదేంద్రతీర్థస్వామి తీర్థప్రసాదాలు అందించారు.

# సంస్కృత భాషా వైభవాన్ని చాటిన శోభాయాత్ర

● సంస్కృత వర్శిటీలో ఘనంగా సంస్కృత వారోత్సవాల ప్రారంభం



**తిరుపతి విద్య, ఆగస్టు 27 ప్రభాతవార్త:** సంస్కృత భాష గొప్పతనాన్ని, భారతీయ సంస్కృతి వైభవాన్ని చాటుతూ తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు నిర్వహించనున్న సంస్కృత సప్తాహ మహోత్సవంలో భాగంగా గురువారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సంస్కృత శోభాయాత్ర నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్న శోభాయాత్రలో సంస్కృత భాష ప్రాశస్త్యాన్ని వివరించే ప్లకార్డులు, నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రొఫెసర్ ఎస్. దక్షి ణామూర్తి శర్మ నేతృత్వంలో నిర్వహించిన శోభాయాత్రకు డాక్టర్ ఎస్.ఎల్. సీతారామ శర్మ, డాక్టర్ నందన రావు, డాక్టర్ వి. శ్రీనివాసరావు సమన్వయం చేశారు. అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్లా, విద్యార్థుల సంక్షేమ విభాగం డీన్ ప్రొ. ఎస్. దక్షి ణామూర్తి, ప్రొ. వి. విష్ణుభట్టాచార్యులు, ప్రొ. కృష్ణేశ్వర్ ఝా, ప్రొ. రాధాగోవింద త్రిపాఠి, ప్రొ.కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాగ్వర్ధిని పరిషత్ ఆధ్వర్యంలో చెలికాని అన్నారావు అకడమిక్ బ్లాక్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వేద విద్యార్థుల మంగళాచరణ పఠనం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ గీతం, వందేమాతరం ఆలపించారు. కన్వీనర్ ప్రొ. సోమనాథ్ దాష్ స్వాగతోప న్యాసంచేశారు. అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంస్కృత భాషకు ఉన్న శాశ్వత ప్రాధాన్యాన్ని వివరించారు. సంస్కృతంలో నిక్షి ప్తమైన శాస్త్రీయ దృక్పథం, విశాలమైన విజ్ఞానం ఆధునిక విద్యా రంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణ రావు మాట్లాడుతూ భారతీయ భాషా వారసత్వాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువతలో సంస్కృత భాషపై ఆసక్తిని పెంపొంది ంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అతిథులుగా ప్రొఫెసర్ ఎస్. దక్షి ణామూర్తి శర్మ, ప్రొఫెసర్ పి. వెంకట రావు, ప్రొఫెసర్ కె. గణపతి భట్ పాల్గొని సంస్కృత భాష, సాహిత్యం, విద్య తదితర అంశాలపై ప్రసంగించారు. అతిథుల సన్మానం, సహ కన్వీనర్ డాక్టర్ కృష్ణ కుమార్ భార్గవ్ వందన సమర్పణ, శాంతి మంత్ర పఠనంతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. డాక్టర్ నాగరాజ భట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల పాటు జరిగే సంస్కృత వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, సంస్కృత గానం, ఉపన్యాసం తదితర సాహిత్య

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా పవిత్రోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు పవిత్రాలను సమర్పించారు. గురువారం మొదటి రోజు తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, పవిత్ర మాలాధారణ నిర్వహించారు. ఉదయం 8 గంటల తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. వివిధ వైదిక హోమాలు, జపాలు, మూల మంత్ర హవనములు తదితర కార్యక్రమాలు దేవస్థానంలో నిర్వహించారు. దేవస్థానం మహా మండపంలో సమావేశమందిరం దుర్గమ్మవారి ఆలయంలోని శ్రీ మల్లిఖార్జున మహామండపంలో 4వ అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన సమావేశ మందిరాన్ని గురువారం మంగళ వాయిధ్యాలు, వేద మంత్రాల నడుమ ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ప్రార ంభించారు. పూజా కార్యక్రమం అనంతరం సిబ్బందితో చైర్మన్, ఈవో మా ట్లాడుతూ దేవస్థానంలో సమావేశ మందిరం ప్రాముఖ్యత అవసరం గుర్తించి ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు పి.రాఘవరాజు, ఏ.శ్రీని వాసరావు, ఎస్.సరిత, ఎం.కళావతి, దేవస్థానం ఇంజినీరింగ్, పరిపాలన అధికారులు పాల్గొన్నారు.



## అన్నవరం పుణ్యక్షేత్రంలో మందుబాబుల వీరంగం

**అన్నవరం, ఆగస్టు 27, (ప్రభాతవార్త):** అన్నవరం సత్యనారాయణస్వామి కొండపై మందుబాబులు గురువారం తెల్లవారుజామున వీరంగం సృష్టించారు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు ఉచిత కళ్యాణ మండపాల వద్ద ఎదురుగా వస్తున్న కారు డ్రైవర్ తో గొడవకు దిగారు. దూషణలతో రెచ్చిపోవడంతో కొండపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కొండపై జరుగుతున్న వివాహాలకి వచ్చిన సందర్భంగా కొంతమంది ఎలాంటి ఘటనాలకి పాల్పడి ఉండవచ్చని ఆలయ అధికారులు తెలిపారు. అర్థరాత్రి జరిగిన సంఘటనతో భక్తులు భయాందోళన చెందారు. పుణ్యక్షేత్రంలో భద్రతాచర్యలు పూర్తిగా కొరవడ్డాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం తాగిన వారిని టోల్ గేట్ వద్ద ఎలా అనుమతించారని, తనిఖీలు సక్రమంగా చేయకపోవడం వల్లే తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు. రత్నగిరిపై మద్య నిషేధం ఉన్నప్పటికీ కొంత మంది యథేచ్ఛగా మద్యం సేవించి వాహనాలతో హంగామా చేయడం పరిపాటిగా మారిందని దేవస్థానం అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తొండంగి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరిగిన వెంటనే మళ్లీ ఘర్షణ జరుపుకుంటా దేవస్థాన సెక్యూరిటీ గట్టి చర్యలు చేపట్టింది..

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి మంత్రి ఫరూఖ్

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 27, ప్రభాతవార్త :** మైనార్టీల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని రాష్ట్రమైనార్టీసంక్షేమశాఖామంత్రి ఎన్.యం.డి.ఫరూఖ్ తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో గురువారం సాయంత్రం ఉరుసు ఉత్సవంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ముస్లింమత పెద్దలు వీరిద్దరినీ సాంప్రదాయ పద్దతిలో సత్కరించారు. అనంతరం ముస్లింలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సంవృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రంలో పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. గ్రామంలో రూ.17.50లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్‌రోడ్లను ప్రారంభించారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం, విజయవాడరూరల్ మండలం నిడమానూరు గ్రామాల్లో షాదీఖానాల నిర్మాణానికి, దర్గాకు ప్రత్యేక రహదారి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని యార్లగడ్డ మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూఖ్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉర్దుఅకాడమీ చైర్మన్ ఫారూఖ్‌షుబ్లీ, దర్గా పెద్దలు అల్తాఫ్‌రాజా, తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ టీచర్‌పై కత్తితో దాడి..!

### మెడకు ఇరువైపులా కత్తి గాయాలు

**గుంతకల్లు, ఆగస్టు 27 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని రాజేంద్రనగర్‌లో వున్న ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిపై దుండగుడు కత్తితో దాడి చేసి పరారయ్యాడు. మెడకు ఇరువైపులా తీవ్ర గాయలు కావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో వైద్యులు కర్నూలు ఆసుపత్రికి రెఫర్ చేశారు. వివరాల్లోకి వెళితే రాజేంద్రనగర్‌లోని చైతన్య ప్రాథమిక పాఠశాలలో అరుణ సైన్స్ టీచర్‌గా పని చేస్తోంది. భర్త కృష్ణారెడ్డి రైల్వే ఉద్యోగి కావడంతో తిమ్మనచర్ల రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. గత కొన్ని నెలల క్రితం అరుణ అనారోగ్యం కారణంగా పట్టణంలోని హోమియోపతి వైద్యున్ని సంప్రదించారు. ఆ సమయంలో తీసిన కొన్ని అసభ్యకర ఫోటోలతో అతడు అరుణను బ్లాక్‌మెయిల్ చేస్తూ వచ్చాడు. దీంతో ఆమె భర్తతో కలిసి రెండు నెలల క్రితం కసాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే వైద్యుడి రిక్వెస్ట్ మేరకు అరుణ కేసు నుండి రాజీ అయింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న వైద్యుడు గురువారం మధ్యాహ్నం బ్యాంకుకు వెళ్లి స్కూలుకు వెళుతున్న అరుణపై ఒక్కసారిగా కత్తితో దాడి చేశాడు. ఊహించని ఘటనతో అరుణ అక్కడికక్కడే కుప్పకూలింది. గమనించిన స్థానికులు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీఐటీఏపీ ప్రముఖ సాంకేతిక సంస్థ ఆక్టేవ్ మధ్య రెండేళ కీలక అవగాహన ఒప్పందం

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలోని వీఐటీఏపీ విశ్వవిద్యాలయం, ప్రముఖ సాంకేతిక సంస్థ ఆక్టేవ్ మధ్య రెండేళ్ల కాలపరిమితితో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ వంటి వేగంగా ఎదుగుతున్న ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఆచరణాత్మక శిక్షణను అందించడమే ఈ భాగస్వామ్య ఒప్పందం ముఖ్య ఉద్దేశం. ఈ ఒప్పందంలో భాగంగా ఆక్టేవ్ సంస్థకు చెందిన నిపుణులైన మెంటార్లతో కలిసి విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రాజెక్టులను రూపొందించనున్నారు. ప్రతి ప్రాజెక్టులోనూ ఒక ప్రొఫెసర్‌తో పాటు నలుగురు విద్యార్థులు, ఇద్దరు మెంటార్లు భాగస్వాములుగా ఉంటూ, మూడు నెలల నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేశారు. దీనివల్ల విద్యార్థులకు రియల్‌టైమ్ అనుభవం నేరుగా లభించనుంది. అంతేకాకుండా, మార్కెట్ అవసరాలకు తగినట్లుగా వీఐటీ ఏపీలో ఏఐ., ఎంఎల్ పాఠ్యాంశాల రూపకల్పనకు ఆక్టేవ్ సంస్థ తగిన సూచనలు, సలహాలు అందించనుంది. సాంకేతిక రంగానికి అవసరమైన ప్రతిభావంతులైన యువతను తీర్చిదిద్దడమే ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యమని విశ్వవిద్యాలయ నిర్వాహకులు వెల్లడించారు.

## విద్యార్థుల పట్ల అసభ్య ప్రవర్తన

### టీచర్‌పై పోక్సో కేసు

**పీలేరు ఆగస్టు 27 ప్రభాతవార్త:** పీలేరు మండలంలోని ఒ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల ఓ ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలు కలకలం రేపాయి. ఒకటో తరగతికి చెందిన ఇద్దరు, నాలుగో తరగతికి చెందిన మరో విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడు ఎర్రప్ప అసభ్యంగా ప్రవర్తించారంటూ గురువారం విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులు గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ రజియాబీ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె ద్వారా మండల అధికారులకు సమాచారం అందింది. దీంతో అధికారులు పాఠశాలకు చేరుకుని ఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం ఉపాధ్యాయుడు ఎర్రప్పను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు పోలీసుల సమగ్ర దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పీలేరు ఆర్డీవో విజయలక్ష్మి ్మ గ్రామస్తులు, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆరోపణలకు సంబంధించిన విషయాలను నమోదు చేసుకున్నారు.

## పంట నష్టం పరిహారం కోసం డిమాండ్ చల్లించాలి

### సంకిలి షుగర్ ఫ్యాక్టరీ వద్ద రైతులు ఆందోళనకు



**రాజాం (విజయనగరం జిల్లా), ఆగస్టు 27 ప్రభాతవార్త :** రేగిడి మండలం సంకిలి ఇ ఐ డి చక్కెర పరిశ్రమ నుండి ఇథనాల్ హానికరమైన రసాయన విడుదల చేయడం వలన చుట్టుపక్కల ప్రాంతాలలో సుమారుగా 100 ఎకరాల భూములు పంటలు పండించడానికి పనికి రాకుండా పోయాయని రైతులు పరిశ్రమ వద్ద ఆందోళన దిగారు. పరిశ్రమ కు దగ్గరగా ఉన్న నాయిని చెరువులో విష పదార్థాలతో కూడిన వ్యర్థాలను పంపించడంతో చెరువు అంతా కలుషితం అయ్యిందని వాపోతున్నారు. ఈ చెరువు నుండి వచ్చిన రసాయనాలతో కలుషితం ఆయన నీరు మా పంట పొలాలను దెబ్బ తీస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికి మూడు పంటలు పండే భూములు ఇప్పుడు ఒక పంటకు కూడా పనికి రాకుండా ఉండే విధంగా తయారవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిశ్రమ విడుదల చేసిన వ్యర్థాలు వలన సుమారుగా 80 నుంచి 100 ఎకరాలు వరి పంట నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా పరిశ్రమ యాజమాన్యం చర్యలు చేపట్టాలని తెలిపారు లేకపోతే ఆత్మహత్యలే శరణ్యం అని తేగేసి చెప్తున్నారు. నష్టపోయిన రైతులంతా పరిశ్రమ ప్రధాన గేటు వద్ద ఆందోళన చేస్తూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే పరిశ్రమ మూసే విధంగా ఆందోళనలో చేపడతామని తేల్చారు. తక్షణమే పరిశ్రమ యాజమాన్యం స్పందించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రైతు సంఘాలు, అలాగే నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

## అనంతలో దారుణం..!

- ఐశ్వర్యం వస్తుందని బాలికపై దొంగ బాబాల అరాచకం..
- మైనర్ బాలికను నగ్నంగా పూజలు..
- నిందితుల కోసం పోలీసుల గాలింపు..



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 27 ప్రభాతవార్త:** గుప్త నిధులు, ధన లాభం వస్తుందంటూ మూఢనమ్మకాల పేరుతో ఒక మైనర్ బాలికపై దొంగ బాబాలు దారుణానికి ఒడిగట్టారు. పూజల పేరుతో బాలికను పలుమార్లు వివస్త్రను చేసి, అసభ్యకరంగా తాకుతూ నరకయాతనకు గురిచేసిన దిగ్భ్రాంతికర సంఘటన అనంతపురంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఘటనపై పోలీసులు ఐదుగురు నిందితులపై పోక్సో సహా వివిధ తీవ్రమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డుకు సమీపంలోని ఓ కాలనిలో ఓ వ్యక్తికి మహాలక్ష్మి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. అతనికి ఉన్న హోటల్ వ్యాపారంలో భారీగా లాభాలు వస్తాయని, లక్ష్మీదేవి కటాక్షిస్తుందని నమ్మబలికిన మహాలక్ష్మి.. అందుకోసం ప్రత్యేక పూజలు చేయాలని సూచించింది. పూజలో భాగంగా అతని మైనర్ కుమార్తెను వివస్త్రగా కూర్చోబెడితే కోరుకున్న ఐశ్వర్యం సొంతమవుతుందని మాయమాటలు చెప్పింది. మొదట ఆ తండ్రి ఒప్పుకోకపోయినా, మహాలక్ష్మి పదే పదే నమ్మబలకడంతో చివరకు అంగీకరించాడు.
6 నెలలుగా మూఢనమ్మకాల పేరుతో నరకం. బాధితురాలిని ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లిన హేమంత్ అనే దొంగ బాబా. ఆమెను వివస్త్రగా చేసి పూజల పేరుతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అంతటితో ఆగకుండా పూజలు ఫలించలేదనే సాకుతో ఈ నెల 8న తన కుమారుడు బాలసుబ్రహ్మణ్యం, విజయ్ కుమార్ అనే వ్యక్తులతో కలిసి మళ్లీ బాలికను వివస్త్రను చేసి పూజలు నిర్వహించారు. అయినా ఫలితం రాలేదని చెప్పి.. ఈ నెల 9న బాలికను, ఆమె తల్లిని కడపలోని వెంకటేష్ యాదవ్ అనే మరో దొంగ గురువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజల పేరుతో బాలికను తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. ఈనెల 11న మరోసారి పూజలు చేయాలంటూ బాలికను నిందితులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్తుండగా, స్థానికులు గమనించి అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలిసి భయాందోళనకు గురైన దొంగ బాబాలు, బాలికను ఆమె తల్లిని కారులో నుంచి దింపేసి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కడప జిల్లా వల్లూరు పోలీసులు మొదట జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తదనంతరం బుధవారం రోజున ఈ కేసును ఘటన పరిధిలోకి వచ్చే అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషనకు బదిలీ చేశారు. ఈ దారుణానికి పాల్పడిన దొంగ బాబాలు హేమంత్. బాలసుబ్రహ్మణ్యం, వెంకటేష్ యాదవ్‌తో పాటు వీరికి సహకరించిన మహాలక్ష్మి.. సాయి ప్రణవ్‌లపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

## పులివెందుల అర్బన్ సిఐగా పురుషోత్తమరాజు



**పులివెందుల ఆగస్టు 27 ప్రభాత వార్త :** పులివెందుల పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా పురుషోత్తమరాజు నియమితులయ్యారు. ఆయన శుక్రవారం అర్బన్ సీఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్టు సమాచారం. ఇప్పటివరకు అర్బన్ సీఐగా విధులు నిర్వహించిన శ్రీరామ్‌ను వీఆర్‌కు పంపిన నేపథ్యంలో ఆయన స్థానంలో పురుషోత్తమ రాజును నియమించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతారెడ్డికి సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆర్డీవో ఆదేశించినప్పటికీ, అరెస్టు విషయంలో సీఐ శ్రీరామ్ అలసత్వం వహించారని ఆరోపిస్తూ సునీతారెడ్డి డీఐజీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదు ఉన్నతాధికారులు శ్రీరామ్‌ను వీఆర్‌కుపంపినట్లుతెలుస్తోంది. అనంతరం పులివెందుల అర్బన్ సీఐగా పురుషోత్తమ రాజును నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నూతన సీఐ బాధ్యతలు స్వీకరించడంతో పట్టణంలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణపై ఆయన దృష్టి సారించనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## జువినైల్ జస్టిస్ యాక్ట్‌పై సమీక్ష




**విజయవాడ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జువినైల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ అమలు చేస్తున్న జస్టిస్ చట్టం అమలుపై రాష్ట్రమహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఏ.సూర్యకుమారి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడ కానూరులోని కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పోలీస్, జిల్లా బాలల సంరక్షణ విభాగాలు, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ, జువినైల్ జస్టిస్‌బోర్డు, తదితర శాఖల అధికారులతో సమీక్షా జరిపారు. ఈచట్టం ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 5వతేదీ రాష్ట్రస్థాయి జువినైల్ జస్టిస్ కమిటీ మీటింగ్‌కు ముందస్తుగా ఈకార్యక్రమం నిర్వహించారు. గడచిన 10 సంవత్సరాల కాలంలో వివిధ శాఖల వారీగా చట్టం అమలుతీరును సమీక్షించారు. సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రమహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ డైరెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి, జువినైల్ వెల్‌ఫేర్ డైరెక్టర్ వసంతబాల, మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ శిరీష, ఏసిపి దైవప్రసాద్, యునిసెఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాయికృష్ణ అదృశ్యం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రౌడీ షీటరు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. నాగరాజు సహా మిగతా నిందితుల బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. నిందితుల బెయిల్ పిటిషన్లపై తీర్పును సెప్టెంబర్ రెండో తేదీకి వాయిదా వేశారు. సాయికృష్ణ లాకప్‌డెత్ అయినట్లు సిట్ నిందితుల రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసింది. ఈ కేసులో అప్పటికి సీఐతో సహా పలువురు నిందితులున్నారు

## కృష్ణా జిల్లా కంకిపాడులో డయేరియా కలకలం

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో డయేరియా కలకలం రేపింది. పలువురు అస్వస్థతకు గురై కంకిపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. వారికి వైద్యులు సత్వర చికిత్స అందించారు. మెరుగైన వైద్యంతో ఇప్పటికే 15 మంది బాధితులు కోలుకుని ఆసుపత్రి నుంచి ఇళ్లకు డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం మరో ముగ్గురు పేషెంట్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, వారు వేగంగా కోలుకుంటున్నారని వైద్యులు వెల్లడించారు.

## ఎస్సీ కమిషన్‌కు 196 దరఖాస్తులు



**నెల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త-కలెక్టరేట్ :** జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్‌కు ఎస్సీ సంఘాల నేతలు, ప్రజలు మొత్తం 196 దరఖాస్తులు అందించారు. గురువారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ బాధితుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు శ్రీపతి బాబు, మెక్కల బిక్షం, రామాజనమ్మ, సెక్రటరీ చిన్నరాముడు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎస్సీ ప్రజలు తమ సమస్యలు, కేసులకు సంబంధించి 196 అర్జీలను కమిషన్‌కు అందించారు. అందిన ప్రతి అర్జీని పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు. తమకు అందిన అర్జీల్లో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, పలు పోలీసు కేసులపై కూడా ఫిర్యాదులు అందినట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

- రూ.3 లక్షల లంచం తీసుకుంటూ చిక్కిన తెలుగు గంగ అధికారులు



**నెల్లూరు క్రైం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడుతున్న అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి దృష్టి సారించారు. తెలుగు గంగ ఇరిగేషన్ విభాగంలో సాగునీటి కాలువ పక్కన ఉన్న కల్వర్టుకు నిరభ్యంతర పత్రం ఇవ్వడానికి ఏకంగా రూ.3 లక్షలు లంచం డిమాండ్ చేసిన డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కలువాయి మండలం, కనుపూరుపల్లికి చెందిన అమృత చిరంజీవి అనే రైతు తన పొలానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ కాలువ కల్వర్టుకు సంబంధించి ఎన్‌ఓసీ కోసం అధికారులను ఆశ్రయించారు. ఈ సర్టిఫికేట్ జారీ చేయడానికి తెలుగు గంగ ఇరిగేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న డీఈ గౌతమ్, ఏఈ నారాయణరాజు కలిసి రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు రైతు అమృత చిరంజీవి ధైర్యంగా ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చు పన్నారు. గురువారం నెల్లూరు ఏసీబీ డీఎస్పీ రామకృష్ణుడు నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో సదరు ఇద్దరు ఇంజనీర్లు లంచం తీసుకుంటుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన డీఈ, ఏఈల కార్యాలయాలు మరియు నివాసాలలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో మరిన్ని ఆస్తులు, అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## యుద్ధ ట్యాంకులు.. సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివి మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** యుద్ధ ట్యాంకులు దేశ సరిహద్దుల్లో ఉక్కు గోడల్లాంటివని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. డ్రోన్లు, క్షిపణుల పాత్ర పెరుగుతున్నప్పటికీ.. భూతల దాడుల్లో యుద్ధ ట్యాంకులు కీలకమని తెలిపారు. అవి శత్రువుల పాలిట సింహస్వప్నంలా నిలుస్తాయని, యుద్ధక్షేత్రంలో సైనికుల మనోధైర్యాన్ని పెంచుతాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని 'వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్'లో టి-సిరీస్ యుద్ధ ట్యాంకుల మరమ్మతుల కోసం రూ. 472 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత రాజ్‌నాథ్ ఈ మేరకు ప్రసంగించారు. 'అత్యంత శక్తిమంతమైన సైన్యం కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. డ్రోన్లు, క్షిపణులు, ఇతర అధునాతన సాంకేతికతలతో యుద్ధం తీరు వేగంగా మారుతోంది. అంతమాత్రాన ట్యాంకులు ప్రాధాన్యం కోల్పోయాయని కాదు.. రణరంగంలో ఒకే వ్యవస్థపై ఆధారపడకుండా.. సమష్టి సామర్థ్యం కలిగి ఉండటం అవసరం. డ్రోన్లు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలతోపాటు ఆధునిక ట్యాంకులూ ముఖ్యమే. భూతల దాడుల్లో టి-72, టి-90 ట్యాంకులు ఎంతో కీలకం. దేశ సరిహద్దుల్లో అవి ఉక్కు గోడలా నిలుస్తాఅన్నారు.

## ఎస్సీ వర్గాలకు ప్రభుత్వ ఫలాలు నూటికి నూరుశాతం అందించాలి

- అధికారులు, పోలీసులు ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి
- రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్



**నెల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త - కలెక్టరేట్:** జిల్లాలో షెడ్యూల్డు కులాల అభివృద్ధికి, ఆయా వర్గాలకు కేటాయించిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను నూటికి నూరు శాతం అందేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు శ్రీపతిబాబు, మెక్కల బిక్షం, రామాజనమ్మ, సెక్రటరీ చిన్నరాముడుతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వివిధ సంక్షేమ పథకాల కేటాయింపులో ఎస్సీ వర్గాలకు దామాషా ప్రకారం ప్రయోజనాలు అందుతున్నాయా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, పలు కేసుల్లో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఎస్సీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఆయా వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాల్లో ప్రత్యేక వాటా కేటాయించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించి, ఆయా వర్గాలు సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో అభివృద్ధి సాధించేలా అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. ప్రధానంగా పోలీసులు దళితులను గౌరవించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వివిధ కేసుల్లో న్యాయం జరగక బాధితులు ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారని, ప్రతి కేసులోనూ పోలీసులు మానవతా దృక్పథంతో వ్యవహరించి, నిరుపేద దళితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయం, విద్య, ఉద్యోగ రంగాల్లో ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న అన్ని పథకాలు నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీలకు దక్కేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కమిషన్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను ప్రత్యేకంగా విచారించి, త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్పీకి, కమిషన్ సభ్యుల సమక్షంలో వివరించగా, వారికి అండగా ఉంటామని, బాధితులు స్వయంగా తనను కలవాలని ఆమె భరోసా కల్పించారు. అన్ని పోలీసు స్టేషన్లలోనూ ఎస్సీ బాధితుల కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. తొలుత వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ జనాభా వాటా కేటాయింపు, ఆయా వర్గాల అభివృద్ధికి చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం జిల్లాలో నమోదైన కేసులను బాధితుల సమక్షంలో చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పోలీసులను ఆదేశించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ సెక్రటరీ చిన్నరాముడు, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్పీ సౌజన్య, డిఆర్‌వో విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఆయన బతికే ఉన్నారు: ట్రంప్



**వాషింగ్టన్, ఆగస్టు 27:** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఒక కన్జర్వేటివ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు. 'ఆయన బతికే ఉన్నప్పటికీ చాలా తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శరీరం ఎడమవైపు భాగం, చేయి, కాలు మొత్తం దెబ్బతిన్నాయి' అని ట్రంప్ తెలిపారు. అయితే తన వ్యాఖ్యలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూపలేదు. ఇరాన్ అధికారులు ఇప్పటికీ నిర్ణయాల కోసం ఖమేనిని సంప్రదిస్తున్నారని, ఇది ఆయన బతికే ఉన్నారనడానికి నిదర్శనమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైనిక చర్యల్లో భాగంగా రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని ట్రంప్ ప్రకటించారు. 'మా నేవీ, సైన్యం అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఈ యుద్ధంలో త్వరలోనే మేం పెద్ద విజయం సాధించబోతున్నాం' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నిరసనలు చేయడం లేదని అడుగగా.. అక్కడ నిరసనకారులపై కాల్పులు జరపడానికి సైన్యం, స్నిఫర్లు సిద్ధంగా ఉన్నారని, అందుకే వారు బయటకు రావడం లేదని బదులిచ్చారు. ఇరాన్ నావికాదళం, వాయుసేన పూర్తిగా నాశనమయ్యాయని, ఆ దేశం చాలా బలహీనపడిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌ను అణ్వాయుధం దక్కించుకోకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. 2015 నాటి అణు ఒప్పందం నుంచి వైదొలగాలన్న తన నిర్ణయాన్ని కూడా ట్రంప్ సమర్థించుకున్నారు.

## ఐదు దినాల పని దినాలు కోసం బ్యాంకు ఉద్యోగుల అధికారులు పెద్ద ఎత్తున నిరసన

### స్టేట్ బ్యాంకు ఎదుట ఆందోళన




**అనంతపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త:** వారానికి ఐదు దినాలే పని దినాలుగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, తదితర డిమాండ్లతో అనంతపురంలోని సాయి నగర్ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఎదుట గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున వివిధ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులు అధికారులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్ నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎన్.సి.బి.ఈ తరఫున ఖాదర్ బాషా, రఘురాం యాదవ్, ఏ. ఐ.బి.ఇ.ఏ తరుపున శంకర్, ఏ.ఐ.బి.ఓ.సి తరుపున నరేందర్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం, వినియోగదారులు తమ వ్యాపార మరియు వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల కోసం ప్రత్యామ్నాయ చెల్లింపు మార్గాలను విస్తృతంగా ఉపయోగిస్తుండటంతో బ్యాంకింగ్ శాఖలకు వినియోగదారుల రాక గణనీయంగా తగ్గింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, కొన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు వారానికి 5 రోజులు మాత్రమే పనిచేస్తున్నాయి. కానీ బ్యాంక్ ఉద్యోగులకు మాత్రం 5 రోజుల పనిదినాల ప్రయోజనం దక్కకుండా వారు వంచింపబడుతున్నారు. ప్రభుత్వం బ్యాంక్ ఉద్యోగుల మధ్య వ్యత్యాసం చూపిస్తూ పక్షపాత పూరితంగా పనితీరు ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తోంది. దీనివల్ల ఉద్యోగుల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణం మరియు సమన్వయం దెబ్బతింటోంది. ఉద్యోగులందరూ ఒకే బృందంగా పనిచేస్తూ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ, సబ్‌స్టాఫ్ నుండి స్కేల్ అధికారుల వరకు ఒక రకమైన తక్కువ చెల్లింపులు, స్కేల్-IIIు మరియు ఆపై స్థాయి అధికారులకు అత్యధిక ప్రోత్సాహకాలు ఇస్తూ ప్రభుత్వం వ్యత్యాసాన్ని సృష్టిస్తోంది. ఇది శాఖలలో వ్యతిరేక వాతావరణాన్ని పెంచి, బ్యాంక్ ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీసేలా ఉంది. ప్రతి రూపాయి ప్రజలది కాబట్టి, భవిష్యత్తులో ఇది బ్యాంకింగ్ రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. 11వ, 12వ ద్వైపాక్షిక ఒప్పందాలలో అంగీకరించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. ఉద్యోగుల పెన్షన్ సమస్యలు కూడా ఇంకా పరిష్కారం కాలేదు. యుఎఫ్‌బియుతో ఆరోగ్యకరమైన, అర్థవంతమైన చర్చలు జరిపి, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌సిబిఈ తరఫున కామ్రేడ్ కె.ఖాదర్ బాషా, వి.బి.రఘురామ్ యాదవ్, ఎఐబిఈఎ తరఫున కామ్రేడ్ కె.శంకర్, ఎఐబిఓసి తరఫున కామ్రేడ్ నరేంద్ర రెడ్డి, నాయకులు సమ్మెకు గల కారణాలను వివరంగా స్పష్టం చేస్తూ, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్.చంద్రశేఖర్, మహేంద్రనాథ్, రమేష్, రేణుక, సునీత, నీలిమ, శ్రీకాంత్, ఇతరుల పాల్గొన్నారు.

28-8Pg 10:28-8Pg 10.qxd 8/27/2026 11:35 PM Page 1



# యుఎస్ ఓపెన్‌లో ముచోవా-మెన్సిక్‌కు మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్



**న్యూయార్క్:** ముచోవా-మెన్సిక్ ద్వయం యూఎస్ ఓపెన్ 2026 మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. ఈ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో కరోలినా ముచోవా-జాకుబ్ మెన్సిక్ ద్వయం 6-3 1 -6 10-6 తేడాతో స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిండా బెన్సిక్-ఇటలీకి చెందిన ఫ్లావియో కోబోలి జోడీని ఓడించి టైటిల్ గెలుచుకుంది. జట్టుగా వారికి ఇదే తొలి గ్రాండ్‌స్లామ్. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో చెక్ జంట అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. బలంగా సర్వ్ చేసే మెన్సిక్, సెట్ పాయింట్ వద్ద బెన్సిచ్‌ను దాటుకుంటూ ఏస్ కొట్టి 30 నిమిషాల లోపే తొలి సెట్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ సెట్‌లో, బెన్సిచ్ ఒక రిటర్న్ విన్నర్‌తో సర్వ్‌ను బ్రేక్ చేసి 3-1 ఆధిక్యాన్ని సాధించింది. ఆ తర్వాత, ఆమె కొట్టిన ఫోర్‌హ్యాండ్ షాట్ నెట్ కార్డ్‌కు తగిలి ముచోవాను దాటి వెళ్లడంతో ఆ స్విస్ క్రీడాకారిణి మ్యాచ్‌ను సమం చేసింది. నిర్ణయాత్మకమైన 10పాయింట్ల మ్యాచ్ టైబ్రేక్‌లో, మెన్సిక్ యొక్క శక్తివంతమైన సర్వ్, నెట్ వద్ద అతని చురుకైన ఆట చెక్ జట్టు ఆధిక్యం సాధించడానికి సహాయపడ్డాయి. 20 ఏళ్ల యువతి ఒక గట్టి వాలీతో 8-4 ఆధిక్యాన్ని సాధించగా, ముచోవా మ్యాచ్‌లోనే తన అత్యుత్తమ సర్వ్‌తో ఛాంపియన్‌షిప్ పాయింట్లను సంపాదించింది.



# శ్రీలంక 2వ టెస్టు డ్రా:
# 51.52కు పడిపోయిన పాయింట్ల శాతం
## భారత్ ఫైనల్ ఆశలకు గట్టి దెబ్బ

**న్యూఢిల్లీ:** కొలంబోలో శ్రీలంకతో జరిగిన రెండో టెస్టును డ్రా చేసుకోవడంతో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్‌కు అర్హత సాధించే భారత్ అవకాశాలకు గండి పడింది. ఈ ఫలితంతో, టీమిండియా ఐదు విజయాలు, 68 పాయింట్లతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో నిలవగా, పాయింట్ల శాతం (పీసీటీ) 53.33 నుంచి 51.52కు పడిపోయింది. ఇక టీమిండియాకు మిగిలిన ఏడు టెస్టుల్లో, ఫైనల్ చేరే ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే భారత్‌కు వరుసగా మంచి ఫలితాలు రావాలి. అయితే, ప్రత్యర్థుల నాణ్యత దృష్ట్యా ఇది అంత సులభం కాదు. ప్రస్తుతం ఆస్ట్రేలియా 80 శాతం పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్ 72.22 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత్, న్యూజిలాండ్ చివరిసారిగా తలపడినప్పుడు, బ్లాక్ క్యాప్స్ 3-0తో గెలిచి, 12 ఏళ్లలో స్వదేశంలో భారత్‌కు తొలి టెస్ట్ సిరీస్ ఓటమిని అందించింది. భారత్ తదుపరి సిరీస్ నవంబర్‌లో న్యూజిలాండ్‌తో వారి సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్ కాగా, ఆ తర్వాత 2027 ఆరంభంలో ఆస్ట్రేలియాతో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. మిగిలిన టెస్టుల్లో కనీసం 7 మ్యాచ్‌లు గెలిస్తే పాయింట్ల శాతాన్ని 60 శాతానికి పైగా చేరి భారత్ ఫైనల్ రేసులో నిలబడగలదు. టీమిండియా ముందున్న 7 టెస్టుల ప్రయాణం అంత తేలికైనదేమీ కాదు. శ్రీలంక పర్యటన ముగిసిన నేపథ్యంలో తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత అత్యంత కీలకమైన ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టెస్టుల బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ ఎదురుచూస్తోంది. ఈ కఠినమైన షెడ్యూల్‌లో మెజారిటీ మ్యాచ్‌లు గెలవడం భారత జట్టుకు పెద్ద సవాలుగా మారనుంది.



# డ్రాగా ముగిసిన కొలంబో టెస్ట్
## 1-0తో సిరీస్ భారత్ కైవసం

**కొలంబో:** శ్రీలంకతో కొలంబోలో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ఉత్కంఠ భరితంతో డ్రాగా ముగిసింది. శ్రీలంక బ్యాటర్లు గురువారం అద్భుత ఆటతో మ్యాచ్‌ను కాపాడుకున్నారు. కొలంబో టెస్ట్ డ్రా అయినప్పటికీ, మొదటి మ్యాచ్‌ను గెలుచుకున్న భారత్ 1-0 తేడాతో టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. ట్రాక్ రికార్డ్ ఆధారంగా కొలంబోలో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 503 పరుగుల భారీ స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దేవదత్ పడిక్కల్ సెంచరీ (117), ధ్రువ్ జురెల్ అజేయ సెంచరీతో (115 నాటౌట్) రాణించారు. రిషభ్ పంత్ (63), కెప్టెన్ గిల్ (50), యశస్వి జైస్వాల్ (45), రవీంద్ర జడేజా (43) జట్టు స్కోరును 500 దాటించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే భారత్ ఫాలో ఆన్ అస్త్రం ఉపయోగించింది. తొలి ఇన్నింగ్స్‌లోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు తీవ్రంగా ఒత్తిడిలోకి నెట్టారు. సోనల్ దినుష (103), పసిందు సూరియబండార (80)తో లంక తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్ ముగిసేసరికి టీమిండియాకు 213 పరుగుల భారీ ఆధిక్యం లభించడంతో కెప్టెన్ గిల్ ప్రత్యర్థి జట్టుకు ఫాలోఆన్ ఇచ్చి రెండోసారి బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓటమి ఖాయమనుకున్న స్థితి నుంచి శ్రీలంక బ్యాటర్లు ఊహించని రీతిలో కోలుకున్నారు. ఆ జట్టు యువ బ్యాటర్ సోనల్ దినుష (264 బంతుల్లో 133) నాటౌట్‌గా నిలిచి భారత బౌలర్లకు చెమటలు పట్టించాడు. లంక ఆఖరి రోజు ద్వితీయ ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 429 పరుగులు సాధించింది. లంక వద్ద 200 పైగా ఆధిక్యం ఉండటం, మ్యాచ్‌లో కేవలం 17 ఓవర్ల ఆట మాత్రమే మిగిలి ఉండటంతో విజయం సాధించే అవకాశం రెండు జట్లకూ లేకుండా పోయింది. దీంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించారు. మొదటి టెస్టులో భారత్ విజయం సాధించడంతో ఈ 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ 1-0తో టీమిండియా వశమైంది.

# దులీప్ ట్రోఫీ: దేశవాళీలో రచ్చరచ్చే
## ఈ నెల 30 నుండి సెమీఫైనల్స్‌కు 4 జట్లు

**న్యూఢిల్లీ:** దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ ముగిశాయి. తూర్పు, ఉత్తర జోన్ జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఈ నెల 30న బెంగళూరులో రెండు సెమీఫైనల్స్ జరగనున్నాయి. బెంగళూరులో జరుగుతున్న ఈ దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్




రౌండ్ లోని మొదటి మ్యాచ్‌లో నార్త్ ఈస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ జట్టు ఒక ఇన్నింగ్స్ 210 పరుగుల తేడాతో విజయం సాధించగా, రెండవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నార్త్ జోన్ జట్టు వెస్ట్ జోన్ జట్టును 52 పరుగుల తేడాతో ఓడించి సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. దీంతో ఈస్ట్ జోన్, నార్త్ జోన్ జట్లు రెండూ సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఇక మొదటి సెమీఫైనల్ ఈ నెల 30న జరగనుంది. ఈ మ్యాచ్ బెంగుళూరులో ప్రారంభం కానుండగా, ఇందులో సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్ జట్లు తలపడతాయి. సెంట్రల్ జోన్ జట్టుకు రజత్ పాటిదార్ నాయకత్వం వహించగా, ఈస్ట్ జోన్ జట్టుకు ఇషాన్ కిషన్ సారథ్యం వహించనున్నారు. అదేవిధంగా, రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ సౌత్ జోన్, నార్త్ జోన్ జట్ల మధ్య బెంగళూరులో ఈనెల 30నే జరగనుంది. సౌత్ జోన్ జట్టుకు తిలక్ వర్మ, నార్త్ జోన్ జట్టుకు కన్హయ్య వాధవన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. కాగా సెంట్రల్ జోన్ జట్టులో రజత్ పాటిదార్ (కెప్టెన్), రింకు సింగ్ (వైస్ కెప్టెన్), ఆర్యన్ జువల్ (వికెట్ కీపర్), శరాన్‌షా జైన్, అమన్ మొఖడే, కునాల్ చండేలా, జీషన్ అన్సారీ, ఆర్యన్ పాండే, అర్షద్ ఖాన్, ఆయుష్ పాండే, యశ్ సింగ్ రాథోడ్, యశ్ రాథోడ్, పర్వ్ రాథోడ్, పర్వ్ ఉన్నారు. ఈస్ట్ జోన్ జట్టులో అభిమన్యు ఈశ్వరన్, సుదీప్ ఘరామి, మహ్మద్ షమీ, ముఖేష్ కుమార్, షాబాజ్ అహ్మద్, సూరజ్ జైస్వాల్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ (వైస్ కెప్టెన్), విరాట్ సింగ్, కుమార్ కుషాగ్రా, శిఖర్ మోహన్, సుబ్రాన్షు సేనాపతి, అభిజిత్ ద రోకర్, అనీషుర్ ద రోకర్, సౌత్ జోన్ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), రికీ భుయ్, అభినవ్ తేజ్రానా, షేక్ రషీద్, కె. హిమతేజ, స్మరణ్ రవిచంద్రన్, ఎన్. జగదీషన్, కరుణ్ నాయర్, టి. త్యాగరాజన్, శ్రేయాస్ గోపాల్, సాయి తేజ, టి. విజయ్, విద్వాత్ కావేరప్ప, అమన్ ఖాన్, నార్త్ జోన్ జట్టులో కన్హయ్య వాధావన్ (కెప్టెన్), ఆయుష్ బదోని (వైస్ కెప్టెన్), సనత్ సాంగ్వాన్, క్రమాన్ ఇక్బాల్, యశ్ ధుల్, ఆయుష్ దోసెజా, అబ్దుల్ సమద్, నిషాంత్ సింధు, అర్జున్ శర్మ, అబిద్ ముస్తాక్, అర్ష్‌దీప్ సింగ్, సునీల్ కుమార్, అన్షుల్ కాంబోజ్, యుధ్‌వీర్ సింగ్, యుధ్‌వీర్ సింగ్‌ప్ ఉన్నారు.



# నేటి నుండి మహిళల ఆసియా కప్
## టైటిల్ లక్ష్యంగా బరిలోకి భారత్ జట్టు

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ఆసియా కప్ 2026 టోర్నమెంట్‌లో మరో టైటిల్‌ను కైవసం చేసుకునేందుకు భారత మహిళల జట్టు సిద్ధమవుతోంది. పొట్టి ఫార్మాట్‌లో పట్టు సాధించి, తమ ఆధిపత్యాన్ని చాటుకోవాలని భారత్ భావిస్తోంది. మహిళల క్రికెట్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఈసారి ఆసియా కప్‌పై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, శ్రీలంక వంటి బలమైన జట్లు బరిలో ఉండటంతో పోటీ మరింత రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దుబాయ్ వేదికగా ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 13 వరకు మహిళల టీ20 ఆసియా కప్ జరగనుంది. దీనికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆతిథ్యం ఇవ్వనుండగా ఈ ప్రతిష్ఠాత్మక టీ20 టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక సహా మొత్తం ఎనిమిది జట్లు ఆసియా అగ్రస్థానం కోసం పోటీపడనున్నాయి. ఈసారి మహిళల ఆసియా కప్‌ను టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. యూఏఈలోని దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఈ టోర్నీకి పూర్తి స్థాయి వేదికగా నిలవనుంది. ఈ టోర్నమెంట్‌లోని శ్రీలంక మహిళల జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. భారత్ ఏడు సార్లు టైటిల్ గెలవగా, మిగిలిన రెండు ఎడిషన్లలో బంగ్లాదేశ్, శ్రీలంక ఒక్కోసారి విజేతలుగా నిలిచాయి. దీంతో మహిళల ఆసియా కప్‌లో ఇప్పటివరకు ఆధిపత్యం చలాయించిన భారత్ మరోసారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. గతంలో ఒకసారి ఆసియా కప్‌ను గెలుచుకున్న బంగ్లాదేశ్ రెండోసారి కప్‌ను ముద్దాడాలనే పట్టుదలతో సిద్ధమవుతోంది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంక తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో రంగంలోకి దిగనుంది. ఇక ఇప్పటివరకు ఆసియా కప్‌ను గెలవని ఇతర జట్లు తొలిసారి ట్రోఫీని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో పోటీకి సిద్ధమవుతున్నాయి. దీంతో పోటీలు అత్యంత రసవత్తరంగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్ జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్‌కెప్టెన్), షఫాలీ వర్మ, భారతీ ఫుల్మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్, జి. కమలిని, అరుంధతి రెడ్డి, ప్రేమా రావత్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, నందిని శర్మ, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్ ఉన్నారు.

# ఐదు ఐపిఒలకు మార్కెట్లలో భారీ స్పందన




**ముంబయి, ఆగస్టు 27:** ఐపిఒల మార్కెట్‌లో పలు కంపెనీల ఇష్యూలకు గురువారం భారీ స్పందన లభించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాల ప్రకారం ఐదు ఐపిఒల సబ్‌స్క్రిప్షన్ భేషుగ్గా ఉంది. ల్యూమినో ఇండస్ట్రీస్ ఆఫర్‌లో ఉన్న 6,32,05,127 షేర్లకు గాను 7,98,37,212 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 1.26 రెట్లు కొనుగోలు అయింది. ఈనెల27న ప్రారంభమైన ఇష్యూ ఆగస్టు 31న ముగియనుంది. ధరల శ్రేణి రూ.78-82. కనీసం 182 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ చేయవచ్చు. అను ప్రాజెక్ట్స్ ఐపిఒలో 1,76,83,000 షేర్లకు గాను 1,52,28,501 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 0.86 రెట్లు బిడ్లు రాగాఇ ష్యూ శుక్రవారం ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.94-99. కనీస బిడ్ 151 షేర్లు.ఇక స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్‌కు సంబంధించి 2,95,83,600 షేర్లకు గాను ఏకంగా 2,09,85,50,200 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 70.94 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.131-138. కనీస బిడ్ 100 షేర్లు.సింబయోటెక్ ఫార్మాల్యాబ్ పరంగాచూస్తే 1,31,24,929 షేర్లకు గాను 93,36,33,525 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 71.13 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.938-988. కనీస బిడ్ 15 షేర్లు.హైటెక్ ఇంజినీర్స్ కంపెనీకి 1,81,45,406 షేర్లకు గాను 4,40,88,82,187 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 242.98 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.50-53. కనీస బిడ్ 283 షేర్లు.ఈ ఐదు ఇష్యూలలో హైటెక్ ఇంజినీర్స్ ఐపీఓకు అత్యధికంగా 242.98 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించగా, ఆ తర్వాత సింబయోటెక్ ఫార్మాల్యాబ్ 71.13 రెట్లు, స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్ 70.94 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌తో నిలిచాయి.

# రుణంకంటే ఎక్కువే వసూలుచేసారు
## సోషల్ మీడియా పోస్టులో విజయ్ మాల్యా



**లండన్, ఆగస్టు 27:** బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాలలో తలదాచుకుంటున్న ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా మరోసారి తనకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులకు తాను చెల్లించాల్సిన అసలు మొత్తం కంటే అధికంగానే రికవరీ చేశారని, అయినా న్యాయం జరగడం లేదని ఆయన వాపోయారు. సోషల్‌మీడియా పోస్టులో ఆయన స్పందిస్తూ మీడియా అధినేత సుభాష్ చంద్ర, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఐబిసి) కింద కేవలం రూ.6.5 కోట్లు చెల్లించి, రూ. 22,006 కోట్ల రుణ క్లెయిమ్‌లను సెటిల్ చేసుకోబోతున్నారంటూ వచ్చిన ఒక మీడియా కథనాన్ని విజయ్ మాల్యా ప్రస్తావించారు. ఇది నిజమైతే నా స్నేహితుడు సుభాష్‌కు అభినందనలు. నా నుంచి రూ. 6,203 కోట్ల అప్పునకు గాను రూ. 14,100 కోట్లు రికవరీ చేసినట్లు బ్యాంకులు, ప్రభుత్వం అంగీకరించాయి. గత యేడాది డిసెంబర్‌లోనూ విజయ్ మాల్యా ఇవే తరహా ఆరోపణలు చేశారు. తన నుంచి రికవరీ చేసిన మొత్తంపై ప్రభుత్వానికి, బ్యాంకులకు మధ్య లెక్కల్లో పొంతన లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పార్లమెంటులో రూ. 14,100 కోట్లు వసూలు చేసినట్లు పేర్కొనగా, బ్యాంకులు మాత్రం రూ. 10,000 కోట్లు అంటున్నాయని, ఈ వ్యత్యాసపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రికవరీ లెక్కలను నిర్ధారించేందుకు ఒక రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించాలని ఆయన కోరారు.

# ఒకటోతేదీ వచ్చేస్తోంది.. మార్పులివే

**ముంబయి, ఆగస్టు 27:** ఆగస్టు నెల ముగింపునకు వచ్చింది. మరో ఐదు రోజుల్లో సెప్టెంబర్ నెలలోకి వస్తున్నందున కీలక మార్పులు వస్తున్నాయి. సెప్టెంబర్ 1నఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలకు సంబంధించింది. చమురు విక్రయ సంస్థలు ప్రతి నెల ప్రారంభంలో కొత్త ధరలను ప్రకటిస్తాయి. ఆగస్టు 1న 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరపై రూ.202 తగ్గింపు లభించినప్పటికీ, 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పు లేకపోవడం గమనార్హం. ఇక మీరు ప్రస్తుతం పొందుతున్న సబ్సిడీ లేదా నిరంతర సిలిండర్ సరఫరాను ఎలాంటి అంతరాయం లేకుండా పొందాలంటే మీకో ముఖ్యమైన సూచన. గ్యాస్ ఏజెన్సీలు ఈకైవైసి చేసుకునేందుకు ఆగస్టు 31 వరకు పొడిగించాయి. ఈ ఐదు రోజుల్లోగా ఐఒసిఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ వినియోగదారులు తమ ఇకేవైసి పూర్తి చేయకపోతే, సెప్టెంబర్ 1 నుంచి గ్యాస్ సిలిండర్ పంపిణీలో ఇబ్బందులు ఎదురుకావచ్చు లేదా ఎక్కువ ధర చెల్లించాల్సి రావచ్చు. ఎల్పీజీ ధరలతో పాటు వైమానిక ఇంధనం, సిఎన్‌జీ, పిఎన్‌జీ ధరల్లో కూడా సెప్టెంబర్ 1న సవరణలు జరగనున్నాయి. ఎటిఎఫ్ ధరల్లో వచ్చే మార్పుల వల్ల విమాన ప్రయాణ ఛార్జీలు మారే అవకాశం ఉంది.కొత్తగా కారు కొనాలని భావిస్తున్న వారికి సెప్టెంబర్ నెల కాస్త షాక్ ఇవ్వనుంది. ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తమ అన్ని రకాల కార్లు, ఎస్‌యూవీల ధరలను గరిష్ఠంగా రూ.25వేలకు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు పెట్రోల్, డీజిల్ వాహనాలతో పాటు ఎలక్ట్రిక్ మోడళ్లకు కూడా వర్తిస్తుంది.




# స్టాక్ మార్కెట్లకు రెండో రోజూ నష్టాలు

**ముంబయి, ఆగస్టు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా రెండో సెషన్‌లోనూ నష్టాల్లోముగిశాయి. హెవీవెయిట్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో నిఫ్టీ కీలకమైన 24,100 స్థాయి దిగువన స్థిరపడింది. లాభాల స్వీకరణ, నెలవారీ సెన్సెక్స్ ఎక్స్‌పైరీ, అమెరికాలో అధిక ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి.స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ ప్రాంతంలో సరఫరా అంతరాయాలు తగ్గేఅవకాశం ఉందన్నచర్చలతో చమురు ధరలు కొంత తగ్గడం మార్కెట్లకు స్వల్ప ఊరట నిచ్చింది. విదేశీ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు నికర కొనుగోలుదారులుగా ఉన్నప్పటికీ, గురువారం అమ్మకాల ఒత్తిడికొనసాగింది.రంగాల వారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా షేర్లు లాభపడగా, మెటల్స్, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 539.35 పాయింట్లు నష్టపోయి 76,933.59 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 116.90 పాయింట్లు క్షీణించి 24,090.85 వద్ద స్థిరపడింది. రెండు సెషన్లలో సెన్సెక్స్ 0.93 శాతం, నిఫ్టీ 1 శాతం చొప్పున నష్టపోయాయి.నిఫ్టీ నష్టాలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రధానంగా దోహదపడింది. ఈ షేరు 2.23 శాతం పడిపోయింది. భారతి ఎయిర్‌టెల్ 1.25 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.22 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్‌ఇ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.38 శాతం, బిఎస్‌ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.04 శాతం నష్టపోయాయి. బిఎస్‌ఇలో 1,824 షేర్లు లాభపడగా, 2,491 షేర్లు నష్టపోయాయి. మరో 211 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. కమోడిటీ మార్కెట్లో అక్టోబర్ నాటి డెలివరీ బ్రెంట్ క్రూడ్ 27 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 87.21 డాలర్లకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా తగ్గింది. గత సెషన్‌లో 95.4400 వద్ద ముగిసిన రూపాయి, గురువారం 95.5500 వద్ద కొనసాగింది. భారత 10 యేళ్ల బెంచ్‌మార్క్ ప్రభుత్వ బాండ్ రిటర్నులు 6.851 శాతం నుంచి 6.884 శాతానికి పెరిగింది.

వాణిజ్యం

# రూ.20 లక్షల కోట్లకు ఇవి మార్కెట్ టర్నోవర్ : నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు ఇవి మార్కెట్ 2030 నాటికి రూ.20 లక్షల కోట్లకు చేరుకుంటుందని కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అదే సమయంలో ఈ రంగం ద్వారా ఐదు కోట్ల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని వెల్లడించారు. సుస్థిర అభివృద్ధికోసం అన్న థీమ్‌తో సెంటర్‌ఫర్ ఎక్సెలెన్స్ నిర్వహించిన సదస్సులో గడ్కరీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో 57 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్టర్ అయి ఉన్నాయని, మొత్తం వాహన మార్కెట్‌లో ఇవిల వాటా 7 శాతంగా ఉందని చెప్పారు. 2030 నాటికి భారీ వృద్ధి 2030 నాటికి భారత ఇవి మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లకు చేరుతుంది. ఈ రంగం ఐదు కోట్ల ఉద్యోగాలను కూడా సృష్టిస్తుందని గడ్కరీ తెలిపారు.



దేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థలు బజాజ్ ఆటో, హీరో మోటోకార్ప్ తమ ఉత్పత్తుల్లో 50 శాతానికి పైగా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.దేశంలో ఏటా లక్ష ఎలక్ట్రిక్ బస్సులకు డిమాండ్ ఉన్నప్పటికీ ప్రస్తుతం 50 వేల నుంచి 60 వేల బస్సులను మాత్రమే తయారు చేయగలుగుతున్నామని చెప్పారు.ప్రపంచంలో నంబర్ వన్‌గా ఆటో పరిశ్రమనున్న ఐదేళ్లలో భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని గడ్కరీ వెల్లడించారు. లక్ష్యం కష్టమైనదే అయినప్పటికీ అసాధ్యం కాదని అన్నారు. దేశంలో శిక్షణ పొందిన మానవ వనరులు అందుబాటులో ఉండటం పరిశ్రమకు పెద్ద బలమని చెప్పారు. భారత్‌లో తయారవుతున్న వాహనాల నాణ్యత మెరుగ్గా ఉండటంతో పాటు వాటి తయారీ వ్యయం తక్కువగా ఉందని, అందుకే ప్రపంచంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలన్నీ భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని గడ్కరీ వివరించారు.తాను రోడ్డు రవాణా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం రూ.14 లక్షల కోట్లుగా ఉండేదని, ప్రస్తుతం అది సుమారు రూ.22 -23 లక్షల కోట్లకు చేరిందని తెలిపారు. అమెరికా ఆటో పరిశ్రమ పరిమాణం సుమారు రూ.78 లక్షల కోట్లు, చైనా పరిశ్రమ రూ.47 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయాన్ని 8 శాతానికి తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని గడ్కరీ తెలిపారు. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, ఎకనామిక్ కారిడార్ల నిర్మాణం కారణంగా లాజిస్టిక్స్ వ్యయం గతంలో ఉన్న 16 శాతం నుంచి ప్రస్తుతం 10 శాతానికి తగ్గిందని తెలిపారు.లాజిస్టిక్స్ వ్యయాన్ని 8 శాతానికి తీసుకురాగలిగితే అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ మరింత పోటీతత్వాన్ని సాధించగలదని గడ్కరీ పేర్కొన్నారు.

# రూ.22వేల కోట్లకు సంబంధించి
# 6.5 కోట్లకే రీపేమెంట్ ప్లాన్

**ముంబయి, ఆగస్టు 27:** మీడియా రంగ ప్రముఖులు, జీ గ్రూప్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర రుణాల చెల్లింపు విషయానికి సంబంధించి నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ సంచలన నిర్ణయం ప్రకటించింది. ఆయన వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. సుమారు రూ. 22,006.57 కోట్ల మేర ఆమోదించిన రుణ దాతల క్లెయిమ్స్‌కు సంబంధించి కేవలం రూ. 6.5 కోట్ల రీపేమెంట్ ప్లాన్‌కు ఎన్సీఎల్టీ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బ్యాంకులు దాదాపు 99.97 శాతం మేర తమ డబ్బుల్ని కోల్పోనున్నాయి. దీనిని బ్యాంకింగ్ పరిభాషలో హెయిర్ కట్ అంటారు. అంటే వారు క్లెయిమ్ చేసిన మొత్తంతో పోలిస్తే చాలా తక్కువ మొత్తం మాత్రమే తిరిగి పొందనున్నారు. సుభాష్ చంద్ర ప్రతిపాదించిన రీపేమెంట్ ప్లాన్ ప్రకారం రుణ దాతలకు రూ. 6.25 కోట్లు చెల్లించనున్నారు. మరో రూ. 25 లక్షలు దివాలా పరిష్కార ప్రక్రియలకు సంబంధించిన ఖర్చుల కోసం కేటాయించారు. అయితే మెజార్టీ బ్యాంకులు/రుణ దాతలు ఈప్రతిపాదనకు అంగీకరించినప్పటికీ, మరి కొందరు మాత్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ నేతృత్వంలోని రుణ దాతలు, ఇంత తక్కువ మొత్తంలో రికవరీని ఆమోదించడం సరైనది కాదని వాదించారు. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌కు అంగీకరించిన క్లెయిమ్ మొత్తం రూ. 1322.39 కోట్లుగా ఉంది. ప్రతిపాదిత ప్లాన్ ప్రకారం సంస్థకు కేవలం రూ. 38.09 లక్షలు మాత్రమే అందనుంది. ఇది మొత్తం క్లెయిమ్‌లో దాదాపు 0.028 శాతం మాత్రమే. ఈ కేసులో మొదట




ఎన్సీఎల్టీడివిజన్ బెంచ్‌లోని ఇద్దరు సభ్యులు భిన్నమైన తీర్పులు ఇచ్చారు. దీంతో అభిప్రాయ భేదం కారణంగా మూడో సభ్యుడిని నియమించారు. ఎన్సీఎల్టీ జుడీషియల్ సభ్యుడు నీలేశ్ శర్మ, మూడో సభ్యుడిగా మెజార్టీ అభిప్రాయానికి అనుగుణంగా రీపేమెంట్ ప్లాన్‌ను ఆమోదించారు. దీనికి 80.81 శాతం ఓటింగ్ వాటా సభ్యుల మద్దతు లభించిందని, వ్యతిరేకించిన రుణ దాతల ఓటింగ్ వాటా 20 శాతానికి తక్కువగా ఉందని స్పష్టం చేశారు. సుభాష్ చంద్ర వ్యక్తిగత ఆస్తుల విలువ, రీపేమెంట్ ప్లాన్‌లోప్రతిపాదించిన మొత్తంతో పోలిస్తే తక్కువగానే ఉందని, అందుకే ప్లాన్‌ను తిరస్కరిస్తే సుభాష్ చంద్ర పూర్తి స్థాయి దివాలా ప్రక్రియలోకి వెళ్లే అవకాశం ఉందని ట్రైబ్యునల్ అభిప్రాయపడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., Renigunta Road, 3rd Mile Stone, Tirupati-517507 Ph. No. 2238770, Fax:: 08772238790, RNI No.64860/9 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.

# తెల్ల మచ్చల నివారణ కోసం..



చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు** ... పెంకా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్ వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్యలు కలుగుతాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిలుకి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

**నిమ్మ, చక్కెర స్క్రబ్..** పెంకా చక్కెరకొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయిల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వాటర్ మాస్క్ :** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి. □

## ద్రాక్ష కొత్తిమీర పచ్చడి



కొత్తిమీర: రెండు కట్టలు
ఎండుద్రాక్షలు: అరకప్పు
పచ్చిమిర్చి: రెండు లేదా మూడు
ఉప్పు: తగినంత
పుట్నాల పప్పు: ఒక టేబుల్ స్పూన్
నిమ్మకాయ: ఒకటి

**తయారు చేసే విధానం..** ముందుగా అరకప్పు ఎండుద్రాక్షలు తీసుకొని వాటిని అరగంటసేపు నీటిలో నానబెట్టుకోవాలి. మరోవైపు రెండు కొత్తిమీర కట్టలను తీసుకొని వాటిని శుభ్రంగా కడిగి కాడలతో సహా వాటిని కట్ చేసుకోవాలి. ఆ తరువాత నానబెట్టిన ఎండుద్రాక్షలు, తరిగిన కొత్తిమీర, పచ్చిమిర్చి, నిమ్మరసం, తగినంత ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. ఆ తరువాత చిక్కదనం కోసం ఒక టేబుల్ స్పూన్ పుట్నాల పప్పును వేసుకొని కలపాలి. ఈ మిశ్రమాన్ని మిక్సీలో వేసి మెత్తగా చేసుకుంటే నోరూరుంచే ద్రాక్ష కొత్తిమీర పచ్చడి సిద్ధమైనట్టే! □

# అన్నా చెల్లెళ్ల అనుబంధం రక్షా బంధన్



రక్షాబంధన్ లేక రాఖీ పౌర్ణిమ. పూర్ణిమ పౌర్ణమి రెండూ వ్యవహారికమే. శ్రావణ పూర్ణిమ అన్నాచెల్లెల అనుబంధాన్ని చిహ్నంగా అప్యాయతతో సోదరుల కుడిచేతి మణికట్టుకి, సోదరీమణులు కట్టు అందమైన దారాలతో చేయబడిన తోరమును రక్షగా ఉండమని కోరుతూ బంధించే రోజు.

శ్రావణమాసం మధ్యలో ఈ పూర్ణిమ రోజు రక్షాబంధనం పండుగను శ్రీమహావిష్ణువు హాయగ్రీవా వతారంలో విజయగాధా పరంపరలో కూడా ఉందని చెబుతారు. రక్షగా కట్ట బడే సాధనాన్ని అంటే బంధింపబడేదానిని సులువుగా రాఖీ అని పిలుస్తున్నాం. హిందూ సంప్రదాయ కాలమాన పట్టిక ప్రకారం శ్రావణ పౌర్ణిమ రోజు ఈ రక్షను సోదరులకు కట్టి, 'రక్షణ, బాధ్యత లేదా బంధం 'నీ నుండి జీవిత కాలం కోరుకుంటున్నాను అని అక్క, చెల్లెళ్ళు అన్నదమ్ములకు కుడిచేతి మణికట్టుకు బంధిస్తారు. ఈ పండుగను రాఖీ, సలునో, సిలోనో, రాక్రి అని ప్రాంతాలను బట్టి పేర్లతో చేసుకుంటారు. ఏ నామంతో పిలిచినా జరుపుకునే విధానం ఒకే రకంగా ఉంటుంది. పురాణ కథనం ప్రకారం శ్రీమహావిష్ణువు బలిచక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండి పోయాడు. శ్రీమహాలక్ష్మి ృ వెళ్ళి బలిచక్రవర్తికి రక్షాబంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకుని వెళ్ళింది. ఆ కారణంగా రక్షాబంధానికి ప్రాధాన్యత ఏర్పడింది. మహాబలవంతుడైన రాక్షస రాజును సోదరబంధంతో బలిచక్రవర్తిని బంధించిన శ్రీమహాలక్ష్మి ృని స్ఫూర్తిగా తీసుకుని సోదరీమణులందరూ సోదరులకు రాఖీ కట్టే పండుగ ఘనంగా చేసుకోవడం వేడుకగా జరుగుతోంది. ఇతిహాసాల ప్రకారం కూడా ద్రౌపది, శ్రీకృష్ణుల అన్న చెల్లెల అనుబంధం అత్యంత గొప్పబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడిని శిక్షి ంచే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడువేలుకు రక్తం ధారగా కారుతున్న సమయంలో ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి కృష్ణుని వ్రేలుకి కట్టుకట్టింది. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని ద్రౌపదికి హామీ ఇచ్చాడు శ్రీకృష్ణుడు. దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు ఇచ్చిన మాటకు కట్టబడిన కృష్ణుడు. దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతలరాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారంతో సహా అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచించి, రాక్షస రాజు



అమరావతిని దిగ్బంధనం చేస్తున్న సమయంలో భర్త దేవేంద్రుడికి ప్రోత్సాహం చేస్తుంది. సరిగ్గా ఆరోజు శ్రావణ పౌర్ణిమ కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీ ృనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకునివచ్చి ఇంద్రుడికి కట్టి సమరానికి పంపిస్తారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం నాడు రాఖీ పండుగగా భూలోకంలో అనేక చోట్ల ఆచారమైందని తెలుస్తోంది. ఈ రక్షా బంధనం ప్రాముఖ్యత గురించి భవిష్య పురాణంలో ఉత్తర పర్వంలో కూడా చెప్పబడింది. ఇందులో కృష్ణుడు మరియూ యుధిష్టరునికి వారి రాజ పురోహితుడు తన కుడిమణికట్టుకు రక్షకట్టే ఆచారాన్ని వివరించటం జరిగింది. రక్షణగా ఉండుట కొరకు హిందువుల శ్రావణ పౌర్ణిమ నాటి విశిష్టతను ముఖ్య ప్రకరణంలో కృష్ణుడు వివరించాడు. శ్రావణంలో, తడి నేలలో కొత్తగా నాటిన పంటలు వేళ్ళూనుకోవడంతో పచ్చిదనం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆనందం, ఉల్లాసం కలిగించే నేల, ఎత్తైన చెట్లకు వేలాడుతూ ఉంటుంది. మహిళలు, బాలికలు తమ ఆనందాన్ని అంబరాన్నంటే విధంగా ఆడుతూ పాడుతూ గడుపు తారు. వారు వివాహిత మహిళలైతే ఈ మాసంలో పుట్టినింటివారితో సంతోషంగా గడపడానికి సోదరుల నుంచి కానుకలు పొందడానికి ఏడాదంతా ఎదురు చూసి శ్రావణ పౌర్ణిమకి జన్మ స్థలాలకు వెళ్ళి పండుగ జరుపుకుంటారు. రాఖీ పౌర్ణిమ రోజు సోదరుల ఇంటికి వెళ్ళి, నూతన వస్త్రములు ధరించి, అన్న లేక తమ్ముడికి, అక్క చెల్లెళ్ళు ముందుగా నుదుట సింధూరం దిద్ది, అత్తరు వంటి సుగంధ ద్రవ్యములు పూసి, కుడిచేతి మణికట్టుకి సోదరి రంగు రంగుల నూలు లేక సిల్క్ దారములతో చేసిన తోరములను బంధించి, సోదరునికి తీపి మిఠాయిలు తినిపిస్తారు. తన కంటే వయసులో పెద్దవాడైతే అన్న పాదాలకి చెల్లెలు నమస్క రించి, అక్షి ంతలతో ఆశీర్వాదం తీసుకుంటుంది. సోదరుడు చిన్న వాడైతే అక్కకి మిఠాయి తినిపించి , ఆశీస్సులు పొందుతాడు. సోదరికి రక్షణగా ఉంటూ నీ శ్రేయస్సు కోరుకుంటూ ఉంటాను అని తెలియజేసే సందేశం మన్నం కూడా

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

# పండ్లు కడిగేద్దాం..



ఆరోగ్యానికి పండ్లు ఎంతో మంచిది. పుచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుం టాం. కానీ వాటిపై ఉండే రసాయ నాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం. పండ్లు శుభ్రం చేస్తున్నారా.. ఒక గిన్నెలో నీళ్ల తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగి పోతాయి. మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి. స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోతుంది. ఇవన్నీ చేయలేమను కుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే. □

# మనసొప్పటం లేదు !



పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు. పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేహాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు?

ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది. పిల్లలు లేవకముందే గడపదాటి,వాళ్ల నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయ నడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రాయాలూ.. అడిగి తెలుసుకోండి. వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడినప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భద్రంగానూ ఉండచ్చు. □

# దిగి వచ్చాం పండగ చేసుకోండి..



కామెడీ హీరో అల్లరి నరేష్ దాదాపు దశాబ్దం తర్వాత తనకి బాగా కలిసివచ్చిన కామెడీ జానర్‌లోకి రీఎంట్రీ ఇస్తూ నటి స్తున్న చిత్రం రంభ ఊర్వశి మేనక. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ పతాకాలపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 4న సినిమాను థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, గ్లింప్స్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుని సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఈ ప్రచార జోరును మరింత పెంచుతూ తాజాగా చిత్రబృందం ఈ సినిమా టైటిల్ సాంగ్‌ను విడుదల చేసింది.

"మా ఊరు ఎక్కడో స్వర్గం అండీ.. అది ఆకాశం అంచున ఉంటదండీ.. అరే దిగి వచ్చాం పండగ చేసుకోండ్డీ అంటూ సాగే ఈ మాస్ డ్యాన్స్ నంబర్‌కు సురేష్ బానిశెట్టి సాహిత్యం అందించారు. చేతన్ భరద్వాజ్ స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ ట్రాక్‌ను సాహితి చాగంటి, ధనుంజయ్ సీపాన కలిసి ఆలపించారు. విజయ్ పోలంకి కంపోజ్ చేసిన స్టెప్పులతో హీరో అల్లరి నరేష్, కథానాయికలు రాశి సింగ్, ప్రిసా సింగ్, విష్ణు ప్రియ కలిసి అలరించారు. ఆకట్టుకునే సాహిత్యం, హీరో హీరోయిన్ల మాస్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అలరిస్తున్న ఈ పాట విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ట్రెండింగ్‌లో నిలిచింది.

## తెర



### చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయం..

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగాటిస్తున్న తాజా పీరియాడిక్ యాక్షన్ డ్రామా రణబాలి విడుదల తేదీలో మార్పు చోటుచేసుకుంది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే కాస్త ఆలస్యంగా, దసరా కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మొదట ఈ సినిమాను 2026 సెప్టెంబర్ 11న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు ఇతర కారణాల వల్ల విడుదల వాయిదా పడింది. పండగ సీజన్ కలెక్షన్లకు బాగా కలసివస్తుందనే ఆలోచనతో దసరా బరిలో దింపేందుకు చిత్రబృందం నిర్ణయించింది."మన చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయం ఈ అక్టోబర్‌లో మొదలవుతుంద్ది అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో నిర్మాతలు కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) పవర్ ఫుల్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త విడుదల తేదీ ప్రకటనతో విజయ్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది.

# దెబ్బపడినా వెనక్కి తగ్గేదే లేదు..



ఒక సినిమా విజయం తర్వాత తదుపరి చిత్రాన్ని ఎంచుకోవడం అంత సులభం కాదని, ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా కథను ఎంచుకోవడానికే తాను ప్రాధాన్యమిస్తానని విలక్షణ నటుడు వరుణ్ తేజ్ తెలిపారు. కొరియన్ కనకరాజు సక్సెస్ ఇచ్చిన జోష్‌తో ఆయన ప్రస్తుతం తన తదుపరి చిత్రం బరి పై పూర్తి దృష్టి సారించారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్‌గా కనిపించనున్నారు. కమిటీ కుర్రోళ్లు చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న యదు వంశీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కాగా, వరుణ్ తన సోదరి నిహారిక కొణిదెలతో కలిసి పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ చేస్తుండటం విశేషం. సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ గతంలో తాను నటించిన గని చిత్రంలో చాలా అంశాలను ఒకేసారి కలపడం వల్ల అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయిందని, అయితే బరి షయంలో తమ టీమ్‌కు కథపై, చెప్పాలనుకున్న అంశంపై పూర్తి స్పష్టత ఉందని స్పష్టం చేశారు. నేటివిటీకి దగ్గరగా ఉండే కథలు, స్పోర్ట్స్ నేపథ్యం తనకు ఎంతగానో ఇష్టమని, అందుకే ఈ ప్రాజెక్ట్‌కు వెంటనే కనెక్ట్ అయ్యానని చెప్పారు. ఇటీవల రిహార్సల్స్ సమయంలో మోకాలి గాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకున్న వరుణ్ తేజ్, కోలుకున్న వెంటనే తిరిగి షూటింగ్‌లో పాల్గొననున్నారు. కొత్త ఆలోచనలు, ప్యాషన్ ఉన్న యువ ప్రతిభావంతులతో పనిచేయడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన పేర్కొన్నారు.



# సినిమా నచ్చకపోతే ..

హీరోయిన్ శ్వేతా లక్ష్మణ్

## అమీర్‌పేట్‌లో గుండు గీయించుకుంటా

శివకుమార్ కాసారం, శ్వేతా లక్ష్మణ్ హీరో హీరోయిన్లుగా నిశాంత్ దోటి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్ అండ్ ఎమోషనల్ డ్రామా సహా. ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో, గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ బన్నీ వాసుతో పాటు చిత్ర యూనిట్ పాల్గొంది. ఈ ఈవెంట్‌లో హీరోయిన్ శ్వేతా లక్ష్మణ్ మాట్లాడగా, సినిమా విజయంపై ఆమె చూపించిన ధీమా అందరినీ ఆశ్చర్యపరిచింది. "మా సినిమా చూసిన ప్రేక్షకు లను డిసప్పాయింట్ చేస్తే.. నేను అమీర్‌పేట్ సెంటర్‌లో నిలబడి గుండు గీయించుకుంటా్ణ అని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోవైపు హీరో శివకుమార్ కూడా అదే స్థాయిలో స్పందిస్తూ.. "ఒక తోపు సినిమాను చూడబోతున్నామని అంచనాలు పెట్టుకోవద్దు. కానీ మీ అంచనాలకు ఒక్క పర్సెంట్ తగ్గినా నాకు కాల్ చేసి బూతులు తిట్టండ్డి అంటూ వేదికపైనే తన ఫోన్ నెంబర్‌ను వెల్లడించారు. సినిమాపై ఎంత నమ్మకం ఉన్నప్పటికీ, పబ్లిసిటీ కోసం ఇలాంటి వివాదాస్పద శపథాలు చేయడం, స్టేజీపైనే ఫోన్ నెంబర్లు ఇవ్వడం అవసరమా అని సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జీవీ నారాయణరావు ఇకలేరు




తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు జీవీ నారాయణరావు (73) ఇకలేరు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. తెలుగు వెండితెరపై నటుడిగా తనదైన పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జీవీ నారాయణరావు 1976లో ప్రముఖ దర్శకుడు కె. బాలచందర్ తెరకెక్కించిన అంతులేని కథ చిత్రంతో సినీ రంగానికి పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్న ఆయన, ఆ తర్వాత వందకు పైగా చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకులను అలరించారు. సినిమాలతో పాటు పలు టీవీ సీరియళ్లలోనూ నటించి బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆయన నటించిన చివరి చిత్రం ఆలోచన త్వరలో విడుదల కానుంది. ప్రస్తుతం ఆయన పార్థివదేహాన్ని ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానం మార్చురీలో ఉంచారు. అమెరికాలో ఉంటున్న ఆయన కుమారుడు అవినాష్, యూకేలో ఉంటున్న కుమార్తె లలిత యామిని నగరానికి చేరుకున్న అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్ర సంతాపం తెలిపారు.

# ఈ పరిశ్రమ అందరిదీ..



రవితేజ ఇరుముడి సినిమా విజయంపై మెగాస్టార్ చిరంజీవి చేసిన ప్రశంసల పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమైంది. మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటించిన లేటెస్ట్ సెన్సేషన్ ఇరుముడి మూవీని తాజాగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీక్షి ంచి సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. దర్శకుడు శివ నిర్వాణ భావోద్వేగాల మేళవింపును, రవితేజ నటనను, బేబీ నక్షత్ర ప్రతిభను, మైత్రీ మూవీ మేకర్స్‌ను మనస్ఫూర్తిగా కొనియాడిన చిరు, పోస్ట్ చివర్లో రాసిన పదునైన వాక్యాలు సంచలనం సృష్టిస్తున్నాయి. "ఒక సినిమా విజయం పరిశ్రమలోని అందరికీ పండుగే. ఈ పరిశ్రమ అందరిదీ.. ఏ కొందరిదో కాదు. మనం బత కాలి.. ఇతరులనూ బతికించాల్డి అంటూ ఆయన వ్యాఖ్యానించారు. చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలు సాధారణ అభినందనల పరిధిని దాటి, ఇండస్ట్రీలోని ఏకఛత్రాధిపత్య ధోరణులకు, థియేటర్ల గుత్తాధిపత్యానికి గట్టి చెంపపెట్టులా ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. కంటెంట్ ఉన్న చిన్న, మధ్య తరహా హిట్ సినిమాలను బలవంతంగా థియేటర్ల నుంచి తప్పించాలని చూసే స్వార్థ శక్తులకు పరిశ్రమ పెద్దగా చిరు ఇచ్చిన స్ట్రాంగ్ వార్నింగ్ ఇదని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఏ సినిమానైనా ఆదరిస్తారని నిరూపించిన ఇరుముడికి టీమ్‌కి మెగాస్టార్ ఇచ్చిన ఈ మద్దతుపై సినీ ప్రియుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# 100 గ్లింప్స్‌తో.. సెలబ్రేట్ చేసుకుందాం



కింగ్ నాగార్జున 100వ చిత్రంపై తాజాగా నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ అధికారిక అప్‌డేట్‌ను ప్రకటించింది. ఆగస్టు 29న నాగార్జున పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టైటిల్, స్పెషల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "లక్షలాది మంది హృదయాలలో చెరగని ముద్ర వేసిన ఈ ప్రత్యేక రోజున 100 గ్లింప్స్‌తో ఘనంగా సెలబ్రేట్ చేసుకుందాం్ణ అంటూ మేకర్స్ తెలిపిన సందేశం ఫ్యాన్స్‌లో అంచనాలను మరింత పెంచేసింది.

ఈ చిత్రానికి నిథమ్ ఒరు వానమ్ ఫేమ్ రా కార్తీక్ దర్శకత్వం వహిస్తుండగా, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మైలురాయి సినిమాలో నాగార్జున సరసన సీనియర్ నటి టబు ముఖ్య పాత్రలో నటిస్తుండడం విశేషం. సాయి కుమార్, రవీంద్ర విజయ్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఆగస్టు 29న గ్లింప్స్‌తో పాటు టైటిల్, విడుదల తేదీపై కూడా స్పష్టత రానుండటంతో అక్కినేని అభిమానులు పండుగ వాతావరణంలో ఉన్నారు.

# అరుదైన గౌరవం




నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం చేరింది. ప్రతిష్టాత్మక ఫోర్బ్స్ ఇండియా మ్యాగజైన్ ముఖచిత్రంపై ఆయన స్థానం సంపాదించారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన 100 మంది అత్యం త ప్రభావవంతమైన ప్రముఖులతో రూపొందించిన ఫోర్బ్స్ ఇండియా షో స్టాపర్స్ 2026 ప్రత్యేక ఎడిషన్ కవర్ పేజీపై బన్నీ తనదైన రాయల్ స్టైల్‌లో మెరిశారు. ఈ ప్రత్యేక కవర్ పేజీ ద్వారా భారతీయ సెలబ్రిటీల రేంజ్, బాక్సాఫీస్ స్టామినా క్రేజ్ విభాగాల్లో అల్లు అర్జున్ అగ్రస్థానంలో నిలిచారని స్పష్టమవుతోంది.

# గుంపులో ఉండకండి



"ఆడవాళ్లు మగవాళ్లతో సమానం అని చెప్పే ఫెమినిస్టులు.. అవకాశాలు ఇస్తాం అంటే పడుకున్నాం, మమ్మల్ని వాడుకున్నారు అని చెప్పే మాటల్ని ఎలా సమర్థిస్తారు? నీ లైవ్ హుడ్ కోసం నువ్వే వాడిని వాడుకున్నావ్ అనే యాంగిల్‌లో ఎందుకు ఆలోచించరు్ణ అని దర్శకుడు బండి సరోజ్ కుమార్ ప్రశ్నించారు. ఫెమినిజం అంశాలపై ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ . ఎలాంటి సొంత ప్రతిభ లేనివారే ఇలాంటి ఎఫైర్లు, కమిట్‌మెంట్లు పెట్టుకుంటారని, వీరు తీసే సినిమాలు ఎవరికీ తెలియవని పేర్కొన్నారు. నిజమైన ప్రొఫెషనల్ ఫిలిం మేకర్స్ అలా ఉండరని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రతీకారం, ఇమేజ్ డ్యామేజ్ కోసం కొందరు తప్పుడు కేసులు పెట్టి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని ఆరోపించారు. తక్కువ సమయంలో ఫేమస్ కావాలనుకునే ప్రతిభ లేని మనుషులు.. సక్సెస్‌లో ఉన్నవారిని అల్లరి చేయడానికి రాబందుల్లా కాచుకుని కూర్చుంటారని, అందుకే గుంపులో ఉండకండి, చిల్లర గొడవలకు దూరంగా ఉండండి అంటూ ఆయన హితవు పలికారు.



పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

## సోదరీసోదరుల అనురాగానికి ప్రతీక రాఖీ పర్వదినం

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అన్నా తమ్ముడు, అక్కా చెల్లె అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ అని, ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత బస్సులో ప్రయాణించి వారి సోదరులకు రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకోవాలని, సంతోషంగా తోబుట్టువులతో గడపాలని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు రాఖీ పౌర్ణమి సందర్భంగా బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపారు. మహేశ్‌కుమార్‌గౌడ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి ఒక చిహ్నమని అన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన అనుబంధానికి ఆధారం అని అన్నారు. అక్కాచెల్లెళ్ల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం, సోదరభావం నింపాలని, అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## రాజకీయ ప్రయోజనాలకే మహేశ్వర్‌రెడ్డి విమర్శలు

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్,ఆగస్టు 27,ప్రభాతవార్త:** రాజకీయ ప్రయోజనం కోసం బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి ఒక వైపు 22 ఏ పైన ప్రభుత్వం స్పష్టత ఇస్తున్నప్పటికీ తప్పుడు విమర్శలు చేస్తున్నాడని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. కాంగ్రెస్ శాసనసభ పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ . 22 ఏ లో ఉన్న ప్రైవేట్ ఆస్తుల రిజిస్ట్రేషన్లు కూడా పూర్తి అవుతున్నాయని, నిషేధ జాబితాలో ఉన్న వాటిని ప్రభుత్వమే తొలగిస్తోందని అన్నారు. మీడియాలో ఉండటం కోసం మహేశ్వర్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ కి నెలకు 200 కోట్లు ముడుపులు పంపుతున్నారని మహేశ్వర్ రెడ్డి నైతిక విలువలు లేకుండా విమర్శలు చేయడం తగదని అన్నారు. మహేశ్వర్ రెడ్డి బతుకంతా ముడుపులపై ఆధారపడ్డాడు అని అన్నారు. అర్థం పర్థం లేకుండా మాట్లాడి పరువు తీసుకుంటున్నాడు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి ప్రతి నెలా మోదీ, అమిత్ షా కు ఎన్ని ముడుపులు వెళ్తున్నాయి..? మోదీకి వెళ్తున్న ముడుపులపైనా మహేశ్వర్ రెడ్డి వివరించాలని డిమాండ్ చేశారు. హరీశ్ రావు,మహేశ్వర్ రెడ్డి ఇద్దరు నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని రెండు పార్టీలు ఒక్కటే అని ఆయన తెలిపారు.



కే ంద్ర మాజీమంత్రి మిలింద్‌దేవరను ఘనంగా సత్కరిస్తున్న శివాజీ, సుధాకర్ తదితరులు

## రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా శివసేన పార్టీని బలోపేతం చేస్తాం : కేంద్ర మాజీమంత్రి మిలింద్ దేవర

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా శివసేన పార్టీని కిందస్థాయి నుంచి బలోపేతం చేస్తామని, శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో పార్టీ ముందుకు కొనసాగుతుందని రాజ్యసభ సభ్యుడు, కే ంద్ర మాజీమంత్రి మిలింద్ దేవర ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్ర మోడల్‌ను తెలంగాణలో అమలు చేస్తామని, రాబోయే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన శివసేన తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఇక నుంచి తెలంగాణ రాష్ట్రంలో శివసేన నాయకులు రాష్ట్రంలో ఎక్కువగా పర్యటించి ప్రజా సమస్యలపై పోరాటాలను కొనసాగిస్తూనే, పార్టీని బలోపేతం చేస్తారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గోమాతను రాజ్యమాతగా ప్రకటించాలని, ఏక్‌నాథ్‌షిండే మహారాష్ట్ర సిఎంగా ఉన్నప్పుడు గోమాతను రాజ్యమాతగా ప్రకటించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశం, ధర్మం కోసం పనిచేసేవారికి శివసేన పార్టీ సరైన వేదికని, పార్టీలోకి యువతను, మహిళలను ఆహ్వానిస్తున్నామన్నారు. ముంబాయిలోని పలు ప్రాంతాలలో నివసిస్తున్న తెలుగు ప్రజలకు ఉచితంగా ఇళ్లు నిర్మించి పూర్తిగా హక్కులు కల్పిస్తున్నామని, అలాగే వారికి అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. నీటి విషయాలపై చర్చించేందుకు మహారాష్ట్ర సిఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, తాను స్వయంగా అపాయింట్‌మెంట్ ఇప్పిస్తానని చెపా ్పరు. ఈ సమావేశంలో శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింకారు శివాజీ, సుధకార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ పేరు మార్పుతో కేంద్రం రాజకీయాలు చేయడం తగదు : విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభావార్త:** ఖేల్‌రత్న కురాజీవ్ గాంధి పేరు మార్చడం మంచిది కాదనీ రాజీవ్ పేరు తొలగించి కేంద్రం రాజకీయాలు చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ఆవేదన చెందారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖేలో ఇండియా యూత్ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడం గొప్ప విషయం అని కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశంలో క్రీడలను ప్రోత్సా హకాలు ఇవ్వడానికి ఆసియన్ గేమ్స్ ఏర్పాటు చేశారనీ గుర్తుచేశారు. యువతను ప్రోత్సహించడం చాలా ముఖ్యమనీ, క్రీడలకు ప్రభుత్వం కృషి చేయడం చాలా సంతోషం అని అన్నారు.ఖేలో.ఇండియా కార్యక్రమంలో సహకారాన్ని ఇస్తూ రూ. 22 కోట్లు మంజూరు చేశారు ఇది సంతోషమనీ, ఇలాగే అన్ని విషయాల్లో కేంద్రం సహకారాన్ని అందించాలనీ ఆయన కోరారు. క్రీడలలో రాజకీయాలు ఉండొద్దు క్రీడా స్ఫూర్తి మాత్రమే ఉండాలనీ హితవు చెప్పారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ పెట్టడం హర్షణీయం అని అన్నారు.నేను రాజీవ్‌గాంధీ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నాననీ తెలిపారు.ఈ ఖేలో ఇండోయా కార్యక్రమంలో నా వంతు సహకారాన్ని అందిస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతం చేయడానికి అందరూ సహకరిం చాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అడ్డుకోవడం మంచిది కాదన్నారు. తెలంగాణకు పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినా అదీ దేశానికి వచ్చినట్టే కదా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా అందరం అభివృద్ధికి పరస్పరం సహకారం అందించుకోవాలని హితవు చెప్పారు.

# ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు

### రైతులను ఆదుకునేందుకు సర్కార్ కీలక చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఎల్‌నినో ప్రభావం వల్ల తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వర్షపు నీటిని ఒడిసిపట్టి పంటలకు జీవం పోసేందుకు జలనిధి పథకం ద్వారా ఫారం పాండ్స్ (నీటి కుంటలు) నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందుకు గాను భారీ ఎత్తున ప్రోత్సహిస్తోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల ఫారం పాండ్స్ నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అధికారవర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, మెదక్, మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లో ఈ నీటి కుంటలను ఏర్పాటు చేసే పనిలో అధికారులు ఉన్నారు. ముఖ్యంగా నీటి కుంటలు అంటే వ్యవసాయ భూముల్లో వర్షపు నీటిని నిల్వ చేయడానికి తవ్విన చిన్నపాటి కుంటలు లేదా చెరువులు. వర్షాకాలంలో కురిసే అదనపు నీరు వృథాగా పోకుండా, ఈ కుంటల్లోకి మళ్లించి నిల్వ చేయనున్నారు.

వానలు పడని సమయాల్లో లేదా కరవు పరిస్థితుల్లో పంటలు ఎండిపోకుండా కాపాడుకోవడానికి ఈ నీరు ప్రాణాధారంగా మారుతుందని చెబుతున్నారు. ఇది కేవలం ఒక జిల్లాకో, ప్రాంతానికో పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ అందుబాటులో ఉండే అద్భుతమైన జల సంరక్షణ విధానం. రైతులకు కలిగే లాభాలు బహుముఖంగా ఉంటాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో మినుము, పెసర లాంటి మెట్ట పంటలతో పాటు మిర్చి, పత్తి, పసుపు లాంటి వాణిజ్య పంటలకు అవసరమైనప్పుడు తడులు అందించడం ద్వారా పంట నష్టాన్ని పూర్తిగా నివారించే అవకాశం ఉంటుంది.

అంతేకాకుండా, ఈ కుంటల వల్ల చుట్టుపక్కల ఉన్న బోరు బావుల్లో భూగర్భ జల మట్టం గణనీయంగా పెరుగుతాయని భావిస్తున్నారు. నీటి నిల్వ పెరగడం వల్ల రైతులు రెండు పంటలు పండించడానికి ఆస్కారం ఉంటుందనీ, అంతేకాకుండా పంటలకు తోడు, చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చని క్షేత్రస్థాయి నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాకుండా మనీ వరంగా, సబ్సిడీల రూపంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఫారం పాండ్స్ నిర్మాణాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేశారు. తద్వారా కుంట తవ్వకానికి అయ్యే కూలీ ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. ముఖ్యంగా తెలంగాణలోని సన్న, చిన్నకారు రైతులందరూ ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. సాధారణంగా 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న రైతులు సుమారు 10 నుంచి 15 గుంటల విస్తీర్ణంలో ఈ ఫారం పాండ్స్ నిర్మించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.

# పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనలకు బిజెపి మద్దతు

### పార్టీ నాయకుల అక్రమ అరెస్టులకు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఖండన

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో జిఓ నెంబరు 97 చెలగాటమాడుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రామంతపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో సహా పార్టీ నేతల హౌస్ అరెస్టులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. వివాదాస్పద జిఓ 97ను తక్షణమే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నడుపుతున్నది ప్రజా పాలన కాదు, పోలీసుల నిర్బంధ పాలన అని స్పష్టమవుతుందన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే వివాదాస్పద జిఓ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్, మాసాబ్‌ట్యాంక్, రామంతపూర్ నుంచి మొదలుకొని వనపర్తి, పరకాల దాకా విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా రోడ్డెక్కితే.. వారిపై లాఠీఛార్జీలు చేయించడం, అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల న్యాయమైన ఆందోళనకు మద్దతు తెలపడానికి వెళ్తున్న తమ పార్టీ నేతల, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో పాటు పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయించడం కాంగ్రెస్ పిరికితనానికి నిదర్శనం అన్నారు. చేతిలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యార్థుల హక్కులను కాలరాస్తుంటే ఎందుకు కనిపించడం లేదు? అంటూ ప్రశ్నించారు. పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యార్థులకు ఉన్నత విద్య (ఈసెట్) అవకాశాలను దూరం చేసే కుట్రలను రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కంటితుడుపు కమిటీలతో కాలయాపన చేయకుండా వివాదాస్పద జిఓ97ను వెంటనే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం భారతీయ జనతా పార్టీ అండగా నిలబడి చివరిదాకా రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.

# ఖైదీలు సానుకూల ఆలోచనలతో మార్పును పొందాలి

### రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానందజీ

**హైదరాబాద్ (కుషాయిగూడ), ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఖైదీలు తమ మనసును ప్రశాంతంగా ఉంచుకొని సానుకూలంగా ఆలోచిస్తూ తమలో మంచి మార్పును తీసుకురావడానికి ప్రయత్నిం చాలని రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి బోధమయానందస్వామీజీ పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్రకారాగారంలో జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద వనాన్ని, కాలనీని ఆయన జైళ్ల శాఖ డిజి కరెక్షనల్ సర్వీసెస్ డాక్టర్ సౌమ్యమిశ్రాతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన స్వామి వివేకానందకాలనీ ఒనం ఎంతో ఆహ్లాద కరంగా ప్రశాంతంగా ఉందన్నారు. ఖైదీల మార్పు కోసం మానసిక పరివర్తన కోసం సద్బుద్ధిని కలిగించేలా ఎంతో ఆహ్లాదంగా నిర్మించిన ఈ వనం ఖైదీలకు ఎంతో ఉపయోగముందన్నారు. స్వామి వివేకా నంద బోధనలు ధైర్యం, ఆత్మవిశ్వాసం విశ్వసోదర భావం వంటి విలువలను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. మంచి పనుల ద్వారా ప్రతి ఒక్కరు మెరుగైన జీవితాన్ని నిర్మించుకోవచ్చని తెలిపారు. ఖైదీల్లో విద్య, వృత్తిశిక్షణ, పునరావాసం ఆధ్యాత్మిక వికాసం వ్యక్తిత్వ నిర్మాణం కోసం జైళ్ల శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని స్వామీజీ పేర్కొన్నారు. జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యమిశ్రా మాట్లాడుతూ స్వామి వివేకానందుని వనం ద్వారా ఖైదీల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించి వారి జీవితాల్లో పెను మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ మనసును ప్రశాంతంగా ఉంచుకొని ఇతరుల పట్ల ప్రేమ, అనురాగాలు సోదర భావాన్ని పెంపొందించుకోవడానికి స్వామి వివేకానంద వనం ఖైదీలకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. వనంలో యోగా, ధ్యానం ఇతర సాత్విక కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. తద్వారా ఖైదీల్లో మానసిక ఒత్తిడిని రూపుమాపి, వారి జీవితాలను మంచి ఆలోచన మార్పు దిశగా ముందుకు తీసుకెళ్లగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి జైలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



చర్లపల్లి కేంద్ర కారాగారంలో స్వామి వివేకానంద వనాన్ని ప్రారం భిస్తున్న బోధమయానందస్వామి, జైళ్ల శాఖ డిజి సౌమ్యమిశ్రా

# 'బానిస ప్రభుత్వం' అంటూ కాంగ్రెస్‌ను విమర్శించడం తగదు

### బిఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి హితవు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** 'బానిస ప్రభుత్వం' అని బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలనను విమర్శించడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అని మంత్రి వాకిటి శ్రీహరి ఒక ప్రకటనలో ఆవేదన చెందారు.రైతుల సంక్షేమంపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందనీ ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ రైతు రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలను అమలు చేసి రైతులకు అండగా నిలిచామనీ వాకిటి శ్రీహరి వివరించారు. రైతులకు ఎరువులు, విద్యుత్, సాగునీటి విషయంలో ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందనీ పేర్కొన్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. రైతులను రాజకీయాలకు ఉపయోగించుకోవడం బిఆర్ఎస్ మానుకోవాలనీ హితవు చెప్పారు .యువతను రెచ్చగొట్టడం కాదు.. ఉద్యోగాలు కల్పించడం మా లక్ష్యం అన్నారు. తెలంగాణ ప్రయోజనాలపై బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదని చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంది. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఒక్క అడుగు కూడా వేయం అని తెలిపారు. ఆంధ్రా ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు వెయ్యి రోజుల పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారనీ, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు 'ఛార్జ్‌షీట్' పేరుతో రాజకీయ డ్రామా చేయడం ప్రజలకు తెలుసు అని విమర్శించారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి, అల్పపీడనం

### వచ్చే 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతంగానికి వాతావరణం కేంద్ర చల్లని కబురు చెప్పింది. బంగాళాఖాతంలో ఉపరితల ద్రోని, అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు పాటు వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు తెలిపింది. హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకారం ప్రస్తుతం సగటు సముద్ర మట్టం వద్ద ఉన్న రుతుపవన ద్రోణి అమృత్‌సర్, అంబాలా, ముజఫర్‌నగర్, ఆగ్నేయ ఉత్తరప్రదేశ్‌లోని అల్పపీడన ప్రాంతం, రాంచీ, దిఘా మీదుగా ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని వెల్లడించింది. అలాగే గురువారం తెల్లవారుజామున 05:30 గంటల సమయంలో తెలంగాణ, రాయలసీమ సరిహద్దుల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం దక్షి ణ తెలంగాణ, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. ఇది సముద్ర మట్టానికి సుమారు 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. పశ్చిమ మధ్య–వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్–దక్షిణ ఒడిశా తీరాల్లో గతంలో కొనసాగిన మరో ఉపరితల ఆవర్త నం క్రమంగా కదిలి వాయువ్య బంగాళాఖాతం, బంగ్లాదేశ్ పరిసర ప్రాం తాలకు చేరింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే 24 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందిని తెలిపింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు, గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యం ఉత్తర, తూర్పు తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే పశ్చిమ తెలంగాణలోని కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు హైదరాబాద్, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్

# విద్యుత్ పంపిణీ సంస్థల స్మార్ట్ దోపిడీ

### సింగిల్ ఫేజ్‌కు రూ.9 వేలు, 3 ఫేజ్‌కు రూ.17 వేలు

### పక్కనున్న ఆంధ్రలో ప్రభుత్వమే భరింపు

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** విద్యుత్ సంస్కరణల్లో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ విద్యుత్ మీటర్లను ప్రవేశపెట్టి వినియోగదారుల దోపిడీకి సిద్ధమవుతున్నాయి. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్ఎస్) పథకం కింద త్వరలో స్మార్ట్ మీటర్లను బిగించనుంది. దీనికోసం రూ.25,096 కోట్ల వ్యయంతో విద్యుత్ శాఖ రూపొందించిన ప్రతిపాదనలను కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో స్మార్ట్ మీటర్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని దక్షిణ, ఉత్తర తెలంగాణ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. వ్యవసాయ కనెక్షన్లకు మాత్రం ఈ విధానం నుండి మినహాయింపునిచ్చాయి. వ్యవసాయ రంగాన్ని మినహాయించి మిగిలిన గృహ (డొమెస్టిక్), వాణిజ్య (కమర్షియల్), పారిశ్రామిక (ఇండస్ట్రియల్) కేటగిరీలన్నింటికీ దశలవారీగా ఈ సరికొత్త మీటర్లను అమర్చనున్నారు. తొలి దశలో భాగంగా నెలకు 200 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగించే ఇళ్లకు, అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లకు ఈ మీటర్లు తప్పనిసరిగా బిగిస్తారు. సింగిల్ ఫేజ్ మీటర్‌కు సుమారు రూ.9 వేలు, త్రీ ఫేజ్ మీటర్‌కు రూ.17 వేలు వరకు ఖర్చు అవుతుందని అంచనా.

ఈ మొత్తాన్ని సర్వీసుదారులపైనే వేయాలని భావిస్తున్నాయి. మొదట కొత్త విద్యుత్ కనెక్షన్లతో ప్రారంభించి, దశలవారీగా ఇప్పటికే ఉన్న వినియోగదారులకు ఈ వ్యవస్థను విస్తరించనుంది. ఇప్పటికే హైదరా బాద్ జీడిమెట్ల పారిశ్రామిక వాడ ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా సుమారు 12 వేల స్మార్ట్ మీటర్లను విద్యుత్ అధికారులు అమర్చారు. ఈ అనుభవం ఆధారంగా ఇదే విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా కొత్తగా విద్యుత్ కనెక్షన్ తీసుకునే వినియోగదారులకు ఇకపై స్మార్ట్ మీటర్లే ఇవ్వనున్నారు. ఆ తర్వాత దశలవారీగా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, అధిక వినియోగం ఉన్న గృహాలకు అమర్చనున్నట్లు తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ల తయారీ, ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చును వినియోగదారుల నుంచే వసూలు చేయాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. వాయిదాల పద్ధతిలో బిల్లులోనే ఈ మీటర్‌కు సంబంధించిన చార్జీలను వసూలు చేయనున్నాయి. దీంతో స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారులపై భారీగా భారం పడనుంది.

అయితే పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వం ఇప్పటికే పాత సర్వీసులతో సహా అన్నింటికి స్మార్ట్ మీటర్లను అమర్చింది. కాని ఆ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లకయ్యే వ్యయాన్ని అక్కడి ప్రభుత్వమే భరించింది. కాని అందుకు విరుద్ధంగా రాష్ట్రంలో మాత్రం వినియోగదారుల నుండి వసూలు చేయాలని నిర్ణయించడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.




భరతనాట్య కళాకారిణి డా. రాజేశ్వరి సాయినాథ్‌కు

## డిజిపి సి.వి.ఆనంద్ అభినందనలు

### కేంద్ర సంగీత నాటక అకాడమీ ప్రతిష్ఠాత్మక పురస్కారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు27:** ప్రముఖ భరతనాట్య కళాకారిణి డా. రాజేశ్వరి సాయినాథ్‌ను డిజిపి సి.వి. ఆనంద్ అభినం దించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ఆగస్టు 13న అందుకున్న రాజేశ్వరి సాయినాథ్ గురువారం డిజిపి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు సి.వి. ఆనంద్ అభినందనలు తెలిపారు. భరతనాట్యాన్ని దేశ, విదేశాల్లో విస్తృతంగా ప్రదర్శించిన రాజేశ్వరి సాయినాథ్.. అమెరికా, బ్రిటన్ తదితర దేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చారు. భరతనాట్య అకాడమీని నిర్వహిస్తూ వేలాది మందికి శిక్షణ అందిస్తున్నారు. నృత్యం ద్వారా వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. మ్యాథ మెటిక్స్, డ్యాన్స్‌లో పిహెచ్‌డీలు చేసిన ఆమె.. గత 55 సంవత్స రాలుగా భరతనాట్య ప్రదర్శనలిస్తూ కళ పట్ల అంకితభావాన్ని చాటుతున్నారు.

## ప్రభుత్వం తక్షణమే కొత్త పిఆర్‌సిని అమలుచేయాలి

### లేదా ఉద్యమం తప్పదు: జెఎసి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తక్షణమే కొత్త పిఆర్‌సిని ప్రకటించాలని, అలాగే కరువుభత్యంతోపాటు ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కారించాలని తెలంగాణ ప్రభుత్వ గజిటెడ్, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల జెఎసి డిమాండ్ చేసింది. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, ఉద్యమానికి అందరూ సిద్ధం కావాలని జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. జెఎసి ఆధ్వర్యంలో బుధవారం ధర్నాచౌక్‌లో జరిగిన మహాధర్నాలో వేలాది మంది గజిటెడ్, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్ష నర్లు నల్ల బ్యాడ్జిలు, నల్ల వస్త్రాలు ధరించి పాల్గొని నినదించారు. జెఎసి రాష్ట్ర ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి, హైద రాబాద్ జిల్లాలకు చెందిన వేలాది మంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనవాసరావు మాట్లాడుతూ తమది ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కారించకుండా జాప్యం చేస్తున్నదని ఆరో పించారు. ప్రభుత్వ పనితీరుతో ఉద్యోగులు తీవ్రంగా ఆవేదన చెందు తున్నా రని, సిఎం రేవంత్‌రెడ్డి మీద తమకు ఎంతో గౌరవం ఉందని, ఆ ఉద్దేశంతోనే ఇంతకాలం ఓపిక పట్టామన్నారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, క్యాబినేట్ సబ్ కమిటీ సభ్యులు ఐఎఎస్ అధికారుల కమిటీని పలుమార్లు కలిసి సమస్యలను పరిష్కారించాలని కోరినప్పటికి ఏలాంటి ఫలితం లభించలేదని, దీంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల మహా ధర్నాలు తప్పలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ మహాధర్నాలో నాయకులు చావ రవి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి నోటీసులు పంపిన ఎథిక్స్ కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు27:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై ఈనెల 29న అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉ. 11 గం.కు ఎథిక్స్ కమిటీ భేటీ విచారణ జరపనుంది. ఈ మేరకు నోటీసులు పంపింది.




మహాధర్నాలో అభివాదం చేస్తున్న బండారు దత్తాత్రేయ, మధుసూదనాచారి, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, నాగుల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి : బిసి నేతలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 27, ప్రభాతవార్త:** ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 12 లక్షల మంది విద్యా ర్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే నిధులు విడుదల చేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర శాసన మం డలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీమంత్రి వి.శ్రీని వాస్‌గౌడ్, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్య నారాయణ డిమాండ్ చేశారు. లేదా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం కొనసాగుతుందని, విద్యార్థుల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నాచౌక్‌లో జరిగిన విద్యా ర్థుల మహా ధర్నాలో వారు ప్రసంగించారు. పెండింగ్‌లో ఉన్న బిసిల 42 శాతం రిజర్వేషన్‌ల బిల్లులను తక్షణమే అమోదించాలని, మహిళా రిజర్వే షన్ బిల్లులో బిసి కోటా తేల్చాలని వారు డిమాండ్ చేశారు. ఫీజుల బకా యిలతోపాటు గతంలో కొనసాగిన మాదిరిగా పూర్తి ఫీజులు చెల్లింపులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాధర్నాలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, పాండుయాదవ్, కోల జనార్ధన్, నాగుల శ్రీనివాస్‌యాదవ్, మీనగా గోపి, ఉదయ్‌నేత తది తరులు పాల్గొని ప్రసంగించారు.